# శుభోదయం
ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!
WWW.SUBHODAYAMDAILY.COM

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, సంపుటి : 02, సంచిక : 154, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) శనివారం - 23 - ఆగష్టు - 2025


## చైనాలో చరిత్రలోనే అతిపెద్ద సదస్సు!

మోదీ సహా హాజరుకానున్న 20 మంది ప్రపంచ నేతలు




చైనాలోని టియాంజిన్‌లో జరగనున్న ఎస్సీఓ శిఖరాగ్ర సదస్సు

చరిత్రలోనే అతిపెద్ద సమావేశంగా చైనా ప్రకటన

ఈ నెల 31 నుంచి సెప్టెంబర్ 1 వరకు రెండు రోజుల భేటీ

## గాజాపై ఇజ్రాయెల్ గురి.. హమాస్ ముందు కీలక ప్రతిపాదనలు




తమ షరతులు ఒప్పుకోకపోతే గాజాను నాశనం చేస్తామన్న ఇజ్రాయెల్

బందీలందరినీ విడిచిపెట్టి, ఆయుధాలు వీడాలని హమాస్‌కు అల్టిమేటం

## శునక ప్రేమికుల విజయం.. తీర్పును సవరించిన సుప్రీంకోర్టు




వీధి కుక్కల విషయంలో సుప్రీంకోర్టు ఉత్తర్వుల సవరణ

8న ఇచ్చిన ఆదేశాల్లో కీలక మార్పులు

టీకాలు వేసి, పట్టుకున్న చోటే వదిలేయాలని ఆదేశం


## కేసీఆర్, హరీష్‌కు హైకోర్టులో చుక్కెదురు

కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై మధ్యంతర ఉత్తర్వులకు హైకోర్టు నిరాకరణ

విచారణను నాలుగు వారాలకు వాయిదా

పూర్తి కౌంటర్ దాఖలు చేయాలని ఏజీని హైకోర్టు ఆదేశం

హైకోర్టులో ప్రభుత్వం నిర్ణయాన్ని తెలిపిన ఏజీ..



హైదరాబాద్: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావుకు తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై మధ్యంతర ఉత్తర్వులకు హైకోర్టు నిరాకరించింది. ఈ సమయంలో స్టే అవసరం లేదని పేర్కొంది. అనంతరం విచారణను మిగతా..2లో

# 'ఇకపై జైలు నుంచి పరిపాలన అసాధ్యం'..

## అవినీతిపై సరికొత్త అస్త్రం..

- జైలు నుంచి ఫైళ్లపై సంతకాలు చేసే రోజులు పోయాయి: ప్రధాని మోదీ
- అవినీతిపై కొత్తగా తెచ్చిన మూడు బిల్లులను సమర్థించిన ప్రధాని మోదీ
- తీవ్ర ఆరోపణలతో అరెస్టయితే 30 రోజుల్లో బెయిల్ తప్పనిసరి అని వెల్లడి
- బెయిల్ రాకపోతే 31వ రోజు పీఎం, సీఎం పదవికి రాజీనామా చేయాలి
- జైలు నుంచి ఫైళ్లపై సంతకాలు చేసే రోజులు పోయాయంటూ పరోక్ష విమర్శలు
- కొత్త చట్టాలంటే ప్రతిపక్షాలకు భయం పట్టుకుందని ఎద్దేవా
- కాంగ్రెస్, ఆర్జేడీల అవినీతిపై బీహార్ సభలో తీవ్ర స్థాయిలో ధ్వజం



రాజ్యాంగంలో 130వ అధికరణకు సవరణ బిల్లుపై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. నేరారోపణలు ఎదుర్కొన్న నేతలు ఎంజాయ్ చేస్తూ జైలు నుంచి ఆర్డర్లు పాస్ చేసే రోజులు పోయాయి. ఇకపై ఎంతటి నేతైనా 30 రోజులు జైలు శిక్షను అనుభవిస్తే సదరు నేత పదవి కోల్పోనున్నారని స్పష్టం చేశారు. త్వరలో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా కేంద్రం పావులు కుదపుతోంది. ఇందులో భాగంగా బీహార్‌లోని గయలో శుక్రవారం ప్రధాని మోదీ రూ.13వేల కోట్ల విలువైన ప్రాజెక్ట్‌లకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు.

ఢిల్లీ: అవినీతిపై తమ ప్రభుత్వం మరింత కఠినంగా వ్యవహరించ బోతోందని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. తీవ్రమైన అవినీతి ఆరోపణలతో అరెస్టయిన ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, మంత్రులు 30 రోజుల్లోగా బెయిల్ పొందలేకపోతే, 31వ రోజున తమ పదవులకు రాజీనామా చేయాల్సిందేనని ఆయన అన్నారు. ఇందుకు సంబంధించిన మూడు కొత్త బిల్లులను ఆయన గట్టిగా సమర్థించారు. శుక్రవారం బీహార్‌లోని గయలో జరిగిన ఓ బహిరంగ సభలో ప్రధాని మోదీ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కొత్త చట్టాలను చూసి ప్రతిపక్షాలు ఎందుకు భయపడుతున్నాయో ప్రజలందరికీ మిగతా..2లో




## కేసీఆర్ పాలనను, ఇప్పటి పాలనను పోల్చుతూ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

- యూరియా కొరతపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించిన కేటీఆర్
- కేసీఆర్ హయాంలో రైతులు ఏనాడూ రోడ్డెక్కలేదన్న కేటీఆర్
- యూరియా కోసం కేసీఆర్ ప్రత్యేక ప్రణాళికలు వేసేవారని వెల్లడి



## తెలంగాణ సర్కార్ గుడ్‌న్యూస్.. ఆ శాఖలో పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

- వైద్య విధాన పరిషత్ పరిధిలోని హాస్పిటల్స్‌లో 1616, ఆర్టీసీ హాస్పిటల్‌లో 7 పోస్టులు భర్తీ
- దరఖాస్తులకు సెప్టెంబర్ 8వ తేదీ నుంచి 22వ తేదీ వరకూ ప్రభుత్వం గడువు

## 10 రోజుల్లో బకాయిలు చెల్లించాలి.. ప్యాకేజీలు పునఃసమీక్షించాలి




31 అర్ధరాత్రి నుంచి 'ఆరోగ్యశ్రీ' బంద్

ప్రభుత్వానికి నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ అల్టిమేటం

ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సీఈఓకు తన్వా నోటీసు

# ఏపీకి రూ.5,000 కోట్లు కావాలని విజ్ఞప్తి

## నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు భేటీ..

- ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సీఎం చంద్రబాబు భేటీ
- ఏపీకి అదనంగా రూ.5,000 కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి
- పెండింగ్‌లో ఉన్న మూలధన ప్రాజెక్టుల కోసం ఈ నిధులు కోరిన సీఎం
- రాష్ట్రాల ప్రత్యేక సహాయ పథకం కింద సాయం అందించాలని అభ్యర్థన
- గతంలో ఇదే పథకం ద్వారా రాష్ట్రానికి రూ.2,010 కోట్లు వచ్చాయని వెల్లడి



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. రాష్ట్రంలో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థికసాయం అందించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. సాస్కి, పూర్వోదయ పథకం తరహాలో రాష్ట్రానికి నిధులు కేటాయించాలని చంద్రబాబు కోరినట్లు సమాచారం. ఆర్థిక సంఘం ఛైర్మన్ అరవింద్ పనగడియాతోనూ సీఎం సమావేశమయ్యారు. సీఎం చంద్రబాబుతో పాటు కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు ఉన్నారు. ఎకనమిక్ టైమ్స్ నిర్వహించే వరల్డ్ లీడర్స్ ఫోరం సదస్సులో సీఎం పాల్గొననున్నారు.

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తన ఢిల్లీ పర్యటనలో భాగంగా నేడు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశమయ్యారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న కీలక ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు అదనంగా రూ.5,000 కోట్ల ఆర్థిక సహాయం అందించాలని ఆయన కేంద్ర మంత్రిని కోరారు. ఈ మేరకు ఆయన ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. రాష్ట్రాల మూలధన పెట్టుబడుల కోసం కేంద్రం అందిస్తున్న ప్రత్యేక సహాయ పథకం కింద ఈ నిధులను కేటాయించాలని చంద్రబాబు తన వినతిపత్రంలో పేర్కొన్నారు. గతంలో ఇదే పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు రూ.2,010 కోట్లు మంజూరైన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో నిలిచిపోయిన ప్రాజెక్టులను తిరిగి ప్రారంభించి, అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికి మిగతా..2లో

## తొక్కిసలాట ఘటనలపై ఎవరూ రాజీనామా చేయలేదు: ముఖ్యమంత్రి సిద్ధరామయ్య

ఐపీఎల్ విజయోత్సవాల్లో తొక్కిసలాట ఘటనపై అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన




దేశంలో ఇలాంటి ఘటనలకు ఏ నాయకుడూ రాజీనామా చేయలేదన్న సిద్ధరామయ్య




## తిరుమలలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై తితిదే ఈవో సమీక్ష

- యాత్రికుల వసతి సముదాయాల్లో కూడా సెంట్రలైజ్డ్ బుకింగ్ సిస్టమ్ అప్లికేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి
- రాష్ట్ర ఆహార భద్రత అధికారులతో తిరుమలలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, హోటళ్లలో ఆహార నాణ్యతను పరిశీలించాలి

## జైల్లో ఉన్న పీఎం, సీఎంలను తొలగించే బిల్లు..

### కేజ్రీవాల్ అంశాన్ని ప్రస్తావించిన అమిత్ షా

జైల్లో ఉన్న మంత్రులను తొలగించేందుకు కేంద్రం కొత్త బిల్లులు

ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ వల్లే ఈ చట్టాలు తేవాల్సి వచ్చిందన్న అమిత్ షా

కేజ్రీవాల్ రాజీనామా చేసి ఉంటే ఈ బిల్లులు అవసరం అయ్యేవి కాదని స్పష్టం


జైలు నుంచి ప్రభుత్వాన్ని నడపడాన్ని దేశ ప్రజలు కోరుకుంటారా అని ప్రశ్న

రాజ్యాంగ నిర్మాతలు ఇలాంటి పరిస్థితిని ఊహించలేదని వ్యాఖ్య

ప్రజాస్వామ్యంలో నైతికతను కాపాడటం అందరి బాధ్యత అని సూచన

ఢిల్లీ: తీవ్రమైన క్రిమినల్ ఆరోపణలతో జైలు పాలైన ప్రధాని, కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు లేదా రాష్ట్ర మంత్రులను పదవుల నుంచి తొలగించేందుకు ఉద్దేశించిన నూతన బిల్లుల వెనుక ఉన్న అసలు కారణాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడించారు. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ జైలు నుంచే ప్రభుత్వాన్ని నడిపిన ఉదంతం కారణంగానే ఈ బిల్లులను తీసుకురావాల్సి వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. ఒకవేళ కేజ్రీవాల్ అరెస్ట్ అయిన వెంటనే తన పదవికి రాజీనామా చేసి ఉంటే, ఈ రోజు ఈ మార్పులు అవసరం అయ్యేవి కావని ఆయన అభిప్రాయపడ్డారు. కేరళలో జరిగిన మనోరమ న్యూస్ కాన్‌క్లేవ్‌లో అమిత్ షా మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం మిగతా..2లో






## ఏపీలో ఈ నెల 25 నుంచి కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ... మొదట ఈ జిల్లాలకే పరిమితం

- ఏపీలో కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి రంగం సిద్ధం
- ఈ నెల 25వ తేదీన కార్యక్రమం ప్రారంభం
- తొలి దశలో 9 జిల్లాలకే పరిమితం
- విజయనగరం, విశాఖ, ఎన్టీఆర్, తిరుపతి జిల్లాల్లో పంపిణీ

## ఏపీలో ఈ నెల 25 నుంచి కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ... మొదట ఈ జిల్లాలకే పరిమితం

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ నెల 25వ తేదీన తొలి విడతగా తొమ్మిది జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ వివరాలను తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న ఈ కార్యక్రమాన్ని మొదటి దశలో కొన్ని ఎంపిక చేసిన జిల్లాల్లో ప్రారంభించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ జాబితాలో ఉత్తరాంధ్రకు చెందిన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలు ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే ఉభయ గోదావరి జిల్లాలతో పాటు ఎన్టీఆర్, కృష్ణా, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో కూడా స్మార్ట్ కార్డుల పంపిణీని చేపట్టనున్నట్లు మంత్రి వివరించారు. రాబోయే రోజుల్లో మిగిలిన జిల్లాల్లో కూడా ఈ కార్యక్రమాన్ని విస్తరించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కొత్త స్మార్ట్ కార్డుల ద్వారా లబ్ధిదారులకు మరింత మెరుగైన, పారదర్శకమైన సేవలు అందించడమే లక్ష్యమని స్పష్టం చేశారు.

## తొక్కిసలాట ఘటనలపై ఎవరూ రాజీనామా చేయలేదు: ముఖ్యమంత్రి సిద్ధరామయ్య

కర్ణాటక : ఐపీఎల్ విజయోత్సవాల సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 11 మంది మృతి చెందిన ఘటనపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అసెంబ్లీలో కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో ఇలాంటి విషాదకర ఘటనలు జరిగినప్పుడు ఏ నాయకుడూ బాధ్యత వహించి రాజీనామా చేయలేదని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి వైఖరిని తీవ్రంగా నిరసిస్తూ ప్రతిపక్ష నేత ఆర్. అశోక నేతృత్వంలో బీజేపీ, జేడీ(ఎస్) సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. శుక్రవారం నాడు అసెంబ్లీలో ఈ ఘటనపై ప్రకటన చేసిన సిద్ధరామయ్య, ప్రతిపక్షాల విమర్శలను గట్టిగా తిప్పికొట్టారు. "గత పదేళ్లలో దేశవ్యాప్తంగా 20 తొక్కిసలాట ఘటనలు జరిగాయి. హిమాచల్ ప్రదేశ్‌లోని నైనాదేవి ఆలయంలో 162 మంది, రాజస్థాన్‌లోని చాముండాదేవి ఆలయంలో 250 మంది, ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్‌లో 121 మంది ప్రాణాలు కోల్పోయారు. ఆయా సమయాల్లో బీజేపీ ప్రభుత్వాలే అధికారంలో ఉన్నాయి. అప్పుడు ఎవరైనా బాధ్యత తీసుకున్నారా? రాజీనామా చేశారా?" అని ఆయన ప్రశ్నించారు. విదేశాల్లో జరిగిన ఘటనలను కూడా ఆయన ఉదహరించారు. ఘటన జరిగిన రోజు తాను ఏం చేశారో వివరిస్తూ, "నా 42 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇంతటి విషాదం చూడలేదు. ఈ ఘటన నన్ను ఇప్పటికీ కలచివేస్తోంది. ఆ రోజు సాయంత్రం 5:30 గంటల వరకు మరణాల గురించి నాకు తెలియదు. లండన్ నుంచి వచ్చిన మనవడిని తీసుకుని విధానసౌధ వద్ద ఆర్సీబీ ఆటగాళ్ల సన్మాన కార్యక్రమానికి వెళ్లాను. విషయం తెలిసిన వెంటనే ఆసుపత్రులకు వెళ్లి మృతదేహాలను చూసి తీవ్రంగా చలించిపోయాను" అని సిద్ధరామయ్య తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న చర్యల గురించి మాట్లాడుతూ, "ఈ ఘటనపై వెంటనే మేజిస్టీరియల్ విచారణకు, ఆ తర్వాత జ్యుడీషియల్ కమిషన్ విచారణకు ఆదేశించాం. ఐదుగురు సీనియర్ పోలీసు అధికారులను సస్పెండ్ చేశాం. అనుమతి లేకుండా కార్యక్రమం నిర్వహించిన ఆర్సీబీ, కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ (కేఎస్‌సీఏ)లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, కేసును సీఐడీకి అప్పగించాం. కేవలం క్షమాపణ చెబితే న్యాయం జరగదు, చర్యలు తీసుకుంటేనే జరుగుతుంది. మా బాధ్యతలను మేము నిర్వర్తించాం" అని స్పష్టం చేశారు. అయితే ముఖ్యమంత్రి సమాధానంతో ప్రతిపక్షాలు సంతృప్తి చెందలేదు. "అసలు అనుమతి లేని కార్యక్రమానికి ప్రభుత్వం ఎలా ఒప్పుకుంది? ఉపముఖ్యమంత్రి శివకుమార్ అక్కడకు ఎందుకు వెళ్లారు?" అని ప్రతిపక్ష నేత అశోక ప్రభుత్వాన్ని నిలదీశారు. దీనికి ముఖ్యమంత్రి తనకు ఆ విషయం తెలియదని బదులిచ్చారు. కార్యక్రమాన్ని 10 నిమిషాల్లో ముగించాలన్న పోలీసుల అభ్యర్థన మేరకే తాను అక్కడికి వెళ్లానని డీకే శివకుమార్ వివరణ ఇచ్చారు. ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పడానికి నిరాకరించి, కేవలం విచారం మాత్రమే వ్యక్తం చేయడాన్ని ఖండిస్తున్నామని, ప్రభుత్వ వైఖరికి నిరసనగా వాకౌట్ చేస్తున్నామని అశోక ప్రకటించారు. దీంతో బీజేపీ, జేడీ(ఎస్) ఎమ్మెల్యేలు సభ నుంచి బయటకు వెళ్లిపోయారు.

## 'ఇకపై జైలు నుంచి పరిపాలన అసాధ్యం'..

ఈ కొత్త చట్టాలను చూసి ప్రతిపక్షాలు ఎందుకు భయపడుతున్నాయో ప్రజలందరికీ తెలుసని మోదీ చురకలంటించారు. ఎన్డీయే ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ అవినీతి నిరోధక బిల్లుల పరిధిలోకి దేశ ప్రధాని కూడా వస్తారని ఆయన గుర్తుచేశారు. "ఈ చట్టం అమల్లోకి వస్తే, ఏ ముఖ్యమంత్రి, మంత్రి లేదా ప్రధానమంత్రి అయినా అరెస్ట్ అయిన 30 రోజుల్లోగా బెయిల్ తెచ్చుకోవాలి. లేదంటే వారు తమ పదవిని వదులుకోవాల్సి ఉంటుంది" అని ప్రధాని వివరించారు. ప్రస్తుత చట్టాల ప్రకారం, ఒక చిన్న ప్రభుత్వ ఉద్యోగి 50 గంటల పాటు అదుపులో ఉంటే సస్పెండ్ అవుతాడని, కానీ ముఖ్యమంత్రులు, మంత్రులు మాత్రం జైల్లో ఉంటూ కూడా అధికార ప్రయోజనాలను అనుభవిస్తున్నారని మోదీ అన్నారు. ఇటీవల కాలంలో జైలు నుంచే ఫైళ్లపై సంతకాలు చేయడం, ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయడం చూశామని, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను ఉద్దేశించి పరోక్షంగా వ్యాఖ్యానించారు. నాయకుల తీరు ఇలా ఉంటే అవినీతిపై పోరాటం ఎలా సాధ్యమవుతుందని ఆయన ప్రశ్నించారు. స్వాతంత్ర్యం తర్వాత 60-65 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో అవినీతి కేసులు లెక్కలేనన్ని ఉన్నాయని, కానీ తమ ప్రభుత్వానికి ఒక్క అవినీతి మరక కూడా అంటలేదని మోదీ అన్నారు. బీహార్‌లోని ఆర్జేడీ అవినీతి గురించి ప్రతి చిన్న పిల్లాడికి కూడా తెలుసని ఎద్దేవా చేశారు. అవినీతిపై పోరాటాన్ని చివరి వరకు తీసుకెళ్లాలంటే ఎవరినీ వదిలిపెట్టకూడదనేది తన గట్టి నమ్మకమని చెప్పారు. కాంగ్రెస్, ఆర్జేడీ ప్రభుత్వాలు ప్రజాధనం విలువను ఎన్నడూ గుర్తించలేదని, తమ ఖజానాలు నింపుకోవడానికే దాన్ని ఉపయోగించాయని ఆరోపించారు. అందుకే వారి హయాంలో ప్రాజెక్టులు ఏళ్ల తరబడి అసంపూర్తిగా ఉండేవని, ప్రాజెక్టు ఆలస్యమయ్యే కొద్దీ దాని నుంచి డబ్బులు దండుకునేవారని ప్రధాని మోదీ తీవ్రంగా విమర్శించారు.

## కేసీఆర్, హరీష్‌కు హైకోర్టులో చుక్కెదురు

మొదటి పేజి తరువాయి

ఈ సమయంలో స్టే అవసరం లేదని పేర్కొంది. అనంతరం విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. ఈ సందర్భంగా పూర్తి కౌంటర్ దాఖలు చేయాలని ఏజీని హైకోర్టు ఆదేశించింది. మరోవైపు.. ఘోష్ కమిషన్ రిపోర్టు అసెంబ్లీలో చర్చించిన తర్వాతే తదుపరి చర్యలు ఉంటాయని కోర్టుకు ప్రభుత్వం తెలిపింది. కేసీఆర్, హరీష్ ఇద్దరూ ఎమ్మెల్యేలు కాబట్టి అసెంబ్లీలో చర్చించాకే చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం తరపున ఏజీ చెప్పుకొచ్చారు.

హైకోర్టులో ప్రభుత్వం నిర్ణయాన్ని తెలిపిన ఏజీ..

కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై హైకోర్టులో వాదనలు ముగిశాయి. శుక్రవారం వాదనల్లో భాగంగా.. ప్రభుత్వ నిర్ణయాన్ని హైకోర్టుకు ఏజీ వివరించారు. ప్రభుత్వం నిర్ణయాన్ని కాపీ రూపకంగా అందజేశారు. అసెంబ్లీలో చర్చించిన తర్వాతే నివేదికపై ముందుకు వెళ్తామన్నారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టడానికి ఆరు నెలలు సమయం ఉంటుందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇదే సమయంలో కమిషన్ నివేదికను వెబ్‌సైట్లలో పెట్టడాన్ని హైకోర్టు తప్పుపట్టింది. ఈ క్రమంలో వెబ్‌సైట్‌లలో నివేదిక ఉంటే వెంటనే తొలగించాలని ఆదేశించింది.

గురువారం జరిగింది ఇదే..

ఇదిలా ఉండగా.. కాళేశ్వరం కమిషన్ నివేదికను సవాల్ చేస్తూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు వేసిన పిటిషన్లపై నేడు మరోసారి తెలంగాణ హైకోర్టులో విచారణ చేపట్టింది. కాళేశ్వరం కమిషన్ నివేదికపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా, అమలు చేయకుండా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ మొహియుద్దీన్ విచారణ చేపట్టారు. ఇక, వీరిద్దరి పిటిషన్లపై గురువారం విచారణ చేపట్టిన ధర్మాసనం కీలక ప్రశ్నలు సంధించింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ జరిపిన జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టి చర్చించాలని నిర్ణయించినప్పుడు మీడియా భేటీలో ఎందుకు బహిర్గతం చేశారని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. అధికారికంగా నివేదికను మీడియాకు అందజేశారా?. మీరు విడుదల చేయకుంటే మీడియాకు కాపీ ఎలా వచ్చింది? అసెంబ్లీలో చర్చించారా?.. నివేదిక ఆధారంగా చర్యలు తీసుకునే ఉద్దేశం ఉందా?.. అని అడిగింది. కమిషన్ నివేదికను అధికారికంగా విడుదల చేయలేదని, అసెంబ్లీలో ఇంకా చర్చించలేదని అడ్వొకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి బదులిచ్చారు. ప్రధాన న్యాయమూర్తి అడిగిన వివరాలతో పూర్తి స్థాయి కౌంటర్ దాఖలు చేసేందుకు సమయం కావాలని కోరారు. దీంతో ధర్మాసనం తదుపరి విచారణ శుక్రవారానికి వాయిదా వేసింది.

## 10 రోజుల్లో బకాయిలు చెల్లించాలి.. ప్యాకేజీలు పునఃసమీక్షించాలి

హైదరాబాద్: పది రోజుల్లో బకాయిలు చెల్లించడంతో పాటు వైద్య సేవలకు నిర్ణయించిన ధరలను ప్రభుత్వం పునఃసమీక్షించని పక్షంలో ఈ నెల 31 అర్ధరాత్రి నుంచి ఆరోగ్యశ్రీ సేవలను నిలిపివేయాలని నిర్ణయించినట్లు తెలంగాణ ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ (తన్హా) తెలిపింది. గత జనవరిలో ఇచ్చిన హామీల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. తమ నిర్ణయాన్ని తెలియజేస్తూ ఆరోగ్యశ్రీ సీఈవో ఉదయ్‌కుమార్‌కు గురువారం నోటీసు పంపించినట్లు తన్హా అధ్యక్షుడు డాక్టర్ వద్దిరాజు రాకేష్ తెలిపారు. ఆరోగ్యశ్రీతో పాటు ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈహెచ్ఎస్), జర్నలిస్టుల ఆరోగ్య పథకం (జేహెచ్ఎస్) కింద అందిస్తున్న సేవలకు గాను ప్రభుత్వం నుంచి చెల్లింపులు జరగడం లేదని, ఈ పరిస్థితుల్లో ఆసుపత్రుల నిర్వహణ కష్టంగా మారిందని పేర్కొన్నారు.

### రూ.1,000 కోట్లకు పైగా బకాయిలు

ఆరోగ్యశ్రీ పథకం కింద రాష్ట్రంలో 471 ప్రైవేటు ఆసుపత్రులు ఉన్నాయి. వీటన్నిటికీ కలిపి ప్రభుత్వం సుమారు రూ.1,000 కోట్లకు పైగా బకాయిలు ఉన్నట్లు సమాచారం. 2023 డిసెంబర్ 8వ తేదీ వరకు రూ.723.97 కోట్ల మేర బకాయిలు ఉండగా, కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతినెల సగటున రూ.100 కోట్లకు తగ్గకుండా చెల్లింపులు చేస్తూ వస్తున్నట్లు ఆరోగ్యశాఖ చెపుతోంది. ఈ నేపథ్యంలో గత జూన్ 9 నాటికి బకాయిలు రూ.981 కోట్లకు చేరాయి. తాజాగా ఈ బకాయిలు రూ.1,000 కోట్లకు పైగానే పేరుకుపోయినట్లు తెలుస్తోంది. ఇంత భారీ మొత్తంలో బకాయిలు ఉన్నా ప్రభుత్వం నుంచి తగిన స్పందన లేకపోవడంతో ఈ నెల 31వ తేదీ అర్ధరాత్రి నుంచి ఆరోగ్యశ్రీ సేవలను నిరవధికంగా నిలిపివేయాలని నిర్ణయించినట్లు రాకేష్ వివరించారు.

### గత జనవరిలో సేవలు నిలిపివేత

ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించాలనే డిమాండ్‌తో గత జనవరిలో వైద్య సేవలను నిలిపివేస్తూ అసోసియేషన్ నిర్ణయం తీసుకుంది. దీంతో ప్రభుత్వం స్పందించి రూ.117 కోట్లు విడుదల చేసింది. అయితే అప్పట్లో ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో ముఖ్యమైన ప్యాకేజీల సవరణ, క్రమం తప్పకుండా బకాయిల చెల్లింపు, ఒప్పందాల పునరుద్ధరణ వంటి అంశాలను ప్రభుత్వం పట్టించుకోలేదని ఆక్షేపిస్తూ తాజాగా మరోసారి ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేయాలని అసోసియేషన్ నిర్ణయించింది.

## జైల్లో ఉన్న పీఎం, సీఎంలను తొలగించే బిల్లు..

మొదటి పేజి తరువాయి

అమిత్ షా మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్లలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి ఎదురుకాలేదని గుర్తుచేశారు. "ఒక ముఖ్యమంత్రి జైల్లో ఉండి ప్రభుత్వాన్ని నడపాలని దేశ ప్రజలు కోరుకుంటున్నారా? ఇది ఎలాంటి చర్చో నాకు అర్థం కావడం లేదు. ఇది పూర్తిగా నైతికతకు సంబంధించిన ప్రశ్న" అని ఆయన వ్యాఖ్యానించారు. రాజ్యాంగాన్ని రూపొందించిన సమయంలో, జైలుకు వెళ్లిన వారు కూడా పదవుల్లో కొనసాగుతారని ఎవరూ ఊహించి ఉండరని ఆయన అభిప్రాయపడ్డారు. తీవ్రమైన క్రిమినల్ ఆరోపణలపై వరుసగా 30 రోజుల పాటు అరెస్ట్ లేదా నిర్బంధంలో ఉన్న ప్రజాప్రతినిధులను పదవుల నుంచి తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం బుధవారం పార్లమెంటులో మూడు బిల్లులను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్ అయ్యాక, రాజీనామా చేసేందుకు నిరాకరించిన విషయాన్ని అమిత్ షా ఈ సందర్భంగా ప్రస్తావించారు. "ఒక ముఖ్యమంత్రి జైలు నుంచి పాలన సాగించిన ఘటన జరిగింది. మరి రాజ్యాంగాన్ని సవరించాలా, వద్దా? గతంలో బీజేపీ ప్రభుత్వాలు కూడా అధికారంలో ఉన్నాయి, కానీ మాకు ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి ఎదురుకాలేదు" అని అమిత్ షా పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగ నైతికతను కాపాడాల్సిన బాధ్యత అధికార, ప్రతిపక్ష పార్టీలు రెండింటిపైనా ఉంటుందని ఆయన అన్నారు.

## ఏపీకి రూ.5,000 కోట్లు కావాలని విజ్ఞప్తి

మొదటి పేజి తరువాయి

అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికి ఈ అదనపు నిధులు అత్యవసరమని ఆయన వివరించినట్లు తెలిసింది. ఈ ప్రత్యేక నిధులతో పాటు, రాష్ట్రంలో చేపట్టబోయే పలు ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు కూడా కేంద్ర ప్రభుత్వం ఆర్థికంగా అండగా నిలవాలని ముఖ్యమంత్రి అభ్యర్థించారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కేంద్ర సహకారం ఎంతో కీలకమని ఆయన ఈ సందర్భంగా నొక్కిచెప్పారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. ఈ సమావేశంలో చంద్రబాబుతో పాటు కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు మాగుంట శ్రీనివాసులురెడ్డి, లావు శ్రీకృష్ణదేవరాయలు కూడా పాల్గొన్నారు.

## జగన్ 2.0 అంటే ఏంటో కూటమికి చూపిస్తాం: రోజా

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఈవీఎంల అవకతవకల వల్లే అధికారంలోకి వచ్చిందని మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు రోజా అన్నారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజలను దొంగ దెబ్బ తీసిందని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని, అప్పుడు 'జగన్ 2.0' అంటే ఏంటో కూటమి నేతలకు రుచి చూపిస్తామని ఆమె హెచ్చరించారు. అనకాపల్లిలో జరిగిన ఒక కార్యక్రమంలో రోజా మాట్లాడుతూ, వైసీపీ అధినేత జగన్ ఎక్కడికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. జగన్ అందించిన సంక్షేమం, అభివృద్ధిని కూటమి ప్రభుత్వం అందించలేకపోతోందని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడం పక్కన పెట్టి, వైసీపీ నాయకులు, కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆమె మండిపడ్డారు. "ఈసారి ఎన్నికల్లో ఈవీఎంల ట్యాంపరింగ్ జరగడం వల్లే కూటమి గెలిచింది. కానీ, వచ్చే ఎన్నికల్లో ప్రజలు మాకు కచ్చితంగా అవకాశం ఇస్తారు. మళ్లీ వైసీపీ ప్రభుత్వమే ఏర్పడుతుంది. ఇప్పుడు మాపై అక్రమ కేసులు బనాయిస్తున్న వారందరూ భవిష్యత్తులో తప్పకుండా తగిన మూల్యం చెల్లించుకుంటారు" అని రోజా హెచ్చరించారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి అరెస్టు... తీవ్రంగా స్పందించిన బండి సంజయ్

హైదరాబాద్: బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అరెస్టును కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రంగా ఖండించారు. చేవెళ్లలో పార్టీ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళుతుండగా అరెస్టు చేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీఆర్ఎస్ బాటలోనే పయనిస్తోందని విమర్శించారు. అరెస్టులతో తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవాలని ప్రభుత్వం చూస్తోందని మండిపడ్డారు. రాంచందర్ రావును, పార్టీ కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ నాయకులను అక్రమంగా అరెస్టు చేశారని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. ఈ ప్రభుత్వం చేయాల్సింది అరెస్టులు కాదని, సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. నిరంకుశ విధానాలు మానకపోతే ప్రజాక్షేత్రంలో మట్టి కరవడం ఖాయమని జోస్యం చెప్పారు. కాగా, జీహెచ్ఎంసీలో సమస్యల పరిష్కారం కోరుతూ బీజేపీ నేడు సచివాలయ ముట్టడికి పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో పలువురు నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. మొయినాబాద్ వద్ద పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## మీ నాన్న కేసీఆర్ కూడా థర్డ్ క్లాసే కదా?

హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీరుపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీని విమర్శించిన కేటీఆర్‌కు క్యారెక్టర్ లేదంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఇచ్చిన పార్టీపై ఇలా మాట్లాడటం ఆయన రాజకీయ అపరిపక్వతకు నిదర్శనమని మండిపడ్డారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన జగ్గారెడ్డి, కేటీఆర్‌పై ప్రశ్నల వర్షం కురిపించారు. "వందేళ్ల చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీ మీకు థర్డ్ క్లాస్ పార్టీగా, చిల్లర పార్టీగా కనిపిస్తోందా? ఆ పార్టీ నుంచే రాజకీయాలు నేర్చుకున్న మీ నాన్న కేసీఆర్ కూడా థర్డ్ క్లాసే కదా?" అని నిలదీశారు. సోనియా గాంధీ వల్లే తెలంగాణ సాధ్యమైందని స్వయంగా కేసీఆర్ అసెంబ్లీలో చెప్పిన మాటలను కేటీఆర్ మరిచిపోయారా అని ధ్వజమెత్తారు. తెలంగాణ రాకపోయి ఉంటే కేటీఆర్ కుటుంబం పరిస్థితి ఏంటో ఆలోచించుకోవాలని జగ్గారెడ్డి హితవు పలికారు. "సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వకపోతే మీరు అమెరికాలో జీతం మీద బతికేవారు. మీ కుటుంబం వేల కోట్లు సంపాదించే అవకాశం ఉండేది కాదు" అని ఘాటుగా విమర్శించారు. తెలంగాణ ఇచ్చిన తర్వాత సోనియా గాంధీ ఇంటికి వెళ్ళి కలిసినప్పుడు లేనిది, ఇప్పుడు కాంగ్రెస్ చిల్లర పార్టీగా ఎందుకు కనిపిస్తోందని ఆయన ప్రశ్నించారు. పదేళ్లు మంత్రిగా పనిచేసినా కేటీఆర్‌కు రాజకీయ పరిణతి రాలేదని, బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారని జగ్గారెడ్డి అన్నారు. ఆయన తాత, నానమ్మ బతికి ఉంటే ఇలాంటి మాటలకు చెంప మీద కొట్టేవారని వ్యాఖ్యానించారు. కేసీఆర్ చేసిన దీక్ష కూడా నాటకంలో భాగమేనని ఆయన ఆరోపించారు. తాను సచివాలయంలో సమీక్షలు నిర్వహిస్తే బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారని, ప్రజల సమస్యల పరిష్కారం కోసమే తాను సమీక్షలు చేస్తానని, వాటిని ఆపేది లేదని స్పష్టం చేశారు.

## వైసీపీ ముసుగు మళ్లీ తొలగింది.. లోనున్న కాషాయ కండువా మరోసారి బయటపడింది: షర్మిల

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో అధికార వైసీపీ మరోసారి తన బీజేపీ అనుకూల వైఖరిని బయటపెట్టుకుందని, ఆ పార్టీ బీజేపీకి బీ-టీమ్‌గా పనిచేస్తోందన్నది మళ్ళీ రుజువైందని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల విమర్శించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థికి మద్దతు ప్రకటించడం ద్వారా వైసీపీ అసలు రంగు బయటపడిందని ఆమె ఆరోపించారు. ఈ విషయంపై ఆమె ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. "వైసీపీ ముసుగు మళ్ళీ తొలగింది. లోనున్న కాషాయ కండువా మరోసారి బయటపడింది. మోదీకి దత్తపుత్రుడే అని రాష్ట్ర ప్రజలకు కుండబద్దలు కొట్టినట్లు అర్థమైంది" అంటూ ఆమె పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షం ముసుగులో ఉన్నది కూడా మోడీ పక్షమేనని స్పష్టమైందని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాన పార్టీలన్నీ బీజేపీకి అనుకూలంగానే వ్యవహరిస్తున్నాయని షర్మిల ఆరోపించారు. "బీజేపీ అంటే... బాబు, జగన్, పవన్.. ముగ్గురు మోదీ గారి తొత్తులే. బీజేపీకి ఊడిగం చేసే బానిసలే" అని ఆమె తీవ్రస్థాయిలో విమర్శించారు. టీడీపీ, జనసేన పార్టీలు తెర మీద పొత్తు పెట్టుకుంటే, వైసీపీ మాత్రం బీజేపీతో తెర వెనుక అక్రమ పొత్తు కొనసాగిస్తోందని అన్నారు. వైసీపీ తీరు రాష్ట్రంలో కూటమి పక్షాలతో కుస్తీ, ఢిల్లీలో మతపిచ్చి బీజేపీతో దోస్తీ అన్నట్లుగా ఉందని ఆమె ఎద్దేవా చేశారు. ఎన్డీయే అభ్యర్థికి మద్దతు ఇవ్వడానికి వైసీపీకి సిగ్గుండాలని ఆమె వ్యాఖ్యానించారు.

## చైనాలో చరిత్రలోనే అతిపెద్ద సదస్సు!

చైనా: చైనాలోని టియాంజిన్ నగరం ఒక భారీ అంతర్జాతీయ సదస్సుకు వేదిక కానుంది. షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ) శిఖరాగ్ర సమావేశం ఈ నెల 31, సెప్టెంబర్ 1 తేదీల్లో జరగనుందని, ఇది సంస్థ చరిత్రలోనే అతిపెద్దదిగా నిలవనుందని చైనా శుక్రవారం ప్రకటించింది. ఈ కీలక సమావేశానికి భారత ప్రధాని నరేంద్ర మోదీ సహా సుమారు 20 మంది ప్రపంచ దేశాల అధినేతలు హాజరుకానున్నారు. ఈ వివరాలను చైనా విదేశాంగ శాఖ సహాయ మంత్రి లియు బిన్ మీడియా సమావేశంలో వెల్లడించారు. ఎస్సీఓ కూటమికి ఈ ఏడాది చైనా అధ్యక్షత వహిస్తోందని, ఆతిథ్య దేశంగా నిర్వహిస్తున్న ఐదో సదస్సు ఇదేనని ఆయన తెలిపారు. ఈ సదస్సులో చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, భారత ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొంటారని ధృవీకరించారు. వీరితో పాటు టర్కీ అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్, ఇండోనేషియా అధ్యక్షుడు ప్రభోవో సుబియాంటో, మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం, వియత్నాం ప్రధాని ఫామ్ మిన్ చిన్ వంటి ప్రముఖ నేతలు కూడా ఈ భేటీలో పాల్గొంటారని లియు బిన్ వివరించారు. దక్షిణాసియా నుంచి పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలీ, మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు కూడా హాజరవుతున్నట్లు తెలిపారు. అంతేకాకుండా, ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్‌తో పాటు 10 అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు కూడా ఈ సదస్సుకు రానున్నారు. ప్రస్తుతం ఎస్సీఓ కూటమిలో రష్యా, భారత్, ఇరాన్, కజకిస్థాన్, కిర్గిజ్‌స్థాన్, పాకిస్థాన్, తజికిస్థాన్, ఉజ్బెకిస్థాన్, బెలారస్, చైనా సభ్యదేశాలుగా ఉన్నాయి.

## గాజాపై ఇజ్రాయెల్ గురి.. హమాస్ ముందు కీలక ప్రతిపాదనలు

ఇజ్రాయెల్ : హమాస్ తమ షరతులకు అంగీకరించకపోతే గాజా నగరాన్ని పూర్తిగా ధ్వంసం చేస్తామని ఇజ్రాయెల్ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. బందీలందరినీ విడిచిపెట్టి, ఆయుధాలను వదిలేయాలనే తమ డిమాండ్లను ఒప్పుకోని పక్షంలో గాజా నగరాన్ని గతంలో నాశనం చేసిన రఫా, బీట్ హనూన్ నగరాల మాదిరిగా మారుస్తామని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ హెచ్చరించారు. గాజాలో భారీ సైనిక చర్యకు ఇజ్రాయెల్ సిద్ధమవుతున్న నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. "త్వరలోనే గాజాలోని హమాస్ హంతకులు, రేపిస్టుల తలలపై నరక ద్వారాలు తెరుచుకుంటాయి. బందీలందరినీ విడిచిపెట్టి, నిరాయుధులుగా మారే మా షరతులకు వారు అంగీకరించే వరకు ఇది కొనసాగుతుంది" అని రక్షణ మంత్రి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఒకవేళ హమాస్ ఒప్పుకోకపోతే, వారి రాజధాని అయిన గాజాను గతంలో జరిగిన ఆపరేషన్లలో నేలమట్టమైన రఫా, బీట్ హనూన్ నగరాల వలే మారుస్తామని ఆయన వార్నింగ్ ఇచ్చారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సైతం గాజా నగరాన్ని స్వాధీనం చేసుకునేందుకు సైన్యానికి అధికారం ఇస్తానని ప్రకటించిన మరుసటి రోజే రక్షణ మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. గాజాలో మిగిలిన బందీలందరినీ విడిపించేందుకు తక్షణమే చర్చలు ప్రారంభించాలని నెతన్యాహు ఆదేశించారు. గాజా నగరాన్ని స్వాధీనం చేసుకోవడం, హమాస్ స్థావరాలను నాశనం చేయడంతో పాటే బందీల విడుదల ప్రక్రియ కూడా కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఈ వారం ప్రారంభంలో గాజా నగరాన్ని స్వాధీనం చేసుకునే ఆపరేషన్ కోసం సుమారు 60,000 మంది రిజర్విస్టులను సైన్యంలోకి తీసుకునేందుకు ఇజ్రాయెల్ రక్షణ మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. "హమాస్‌ను ఓడించడం, మన బందీలను విడిపించడం అనే రెండు అంశాలు కలిసే జరుగుతాయి" అని నెతన్యాహు ఒక వీడియో ప్రకటనలో తెలిపారు. మరోవైపు, మధ్యవర్తులు ప్రతిపాదించిన తాజా కాల్పుల విరమణ ఒప్పందానికి హమాస్ ఈ వారం మొదట్లోనే అంగీకారం తెలిపింది. అయితే, దీనిపై ఇజ్రాయెల్ నుంచి అధికారికంగా ఎలాంటి స్పందన రాలేదు. బందీలను దశలవారీగా విడుదల చేయాలనేది తాజా ప్రతిపాదన కాగా, ఇజ్రాయెల్ మాత్రం అందరినీ ఒకేసారి విడిచిపెట్టాలని పట్టుబడుతున్నట్లు ఏఎఫ్‌పీ నివేదిక పేర్కొంది. గాజాలో యుద్ధాన్ని విస్తరించాలన్న ఇజ్రాయెల్ ప్రణాళికపై అంతర్జాతీయంగా, దేశీయంగా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. 2023 అక్టోబర్‌లో ఇజ్రాయెల్‌పై హమాస్ జరిపిన దాడిలో ఎక్కువ మంది సాధారణ పౌరులతో సహా 1,219 మంది మరణించారు. అప్పటి నుంచి గాజాపై ఇజ్రాయెల్ చేస్తున్న దాడుల్లో 62,000 మందికి పైగా పాలస్తీనియన్లు మరణించినట్లు గణాంకాలు చెబుతున్నాయి.

## శునక ప్రేమికుల విజయం.. తీర్పును సవరించిన సుప్రీంకోర్టు

ఢిల్లీ: మొత్తానికి జంతు ప్రేమికులు విజయం సాధించారు. వీధి కుక్కల నియంత్రణ విషయంలో దేశవ్యాప్తంగా నెలకొన్న సందిగ్ధతకు తెరదించుతూ సుప్రీంకోర్టు తాజాగా కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. గతంలో తాను ఇచ్చిన వివాదాస్పద ఆదేశాలను సవరించిన సర్వోన్నత న్యాయస్థానం, వీధి కుక్కల నిర్వహణపై స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. వీధి కుక్కలను పట్టుకున్న తర్వాత వాటికి అవసరమైన టీకాలు, డీవార్మింగ్ చికిత్స అందించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ ప్రక్రియ పూర్తయిన అనంతరం, వాటిని ఎక్కడి నుంచి పట్టుకున్నారో అదే ప్రాంతంలో తిరిగి విడిచిపెట్టాలని ఆదేశించింది. తద్వారా వాటి ఆవాసాలకు భంగం కలగకుండా చూడాలని సూచించింది. అయితే, ఈ నిబంధన అన్ని కుక్కలకు వర్తించదని ధర్మాసనం స్పష్టం చేసింది. రేబిస్ వ్యాధితో బాధపడుతున్న కుక్కలను, ప్రజలపై తీవ్ర దూకుడుగా ప్రవర్తించే కుక్కలను గుర్తించి వాటిని వేరు చేయాలని పేర్కొంది. ఇలాంటి ప్రమాదకరమైన కుక్కలకు కూడా రోగనిరోధక టీకాలు వేయాలని, కానీ వాటిని జనావాసాల్లోకి తిరిగి వదలకుండా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన షెల్టర్లలోనే ఉంచి సంరక్షించాలని ఆదేశాల్లో స్పష్టంగా పేర్కొంది. గత ఆగస్టు 8న సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు కొంత గందరగోళానికి దారితీయడంతో, తాజా సవరణలతో స్పష్టత నిచ్చింది. ఈ కొత్త మార్గదర్శకాలు ప్రజా భద్రతతో పాటు మూగజీవాల సంరక్షణను కూడా సమతుల్యం చేసేలా ఉన్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## కేసీఆర్ పాలనను, ఇప్పటి పాలనను పోల్చుతూ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్: తెలంగాణలో నెలకొన్న ఎరువుల కొరతపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధికార కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తమ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఎంతో ముందుచూపుతో వ్యవహరించి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూశారని, కానీ ప్రస్తుత పాలనలో అన్నదాతలు రోడ్డెక్కే దుస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో యూరియా బస్తాల కోసం రైతులు వ్యవసాయ సహకార సంఘాల వద్ద బారులు తీరుతున్నారని, ధర్నాలు చేయాల్సిన పరిస్థితులు దాపురించాయని కేటీఆర్ అన్నారు. కేసీఆర్ పాలనలో ఒక్కసారి కూడా రైతులు ఎరువుల కోసం రోడ్డెక్కలేదని ఆయన గుర్తుచేశారు. ఇది కదా నాయకత్వం అంటే, ఇది కదా ముందుచూపు అంటే అంటూ కేసీఆర్ పాలనలో తీసుకున్న చర్యలను ఆయన వివరించారు. కేసీఆర్ నాయకత్వ పటిమను, ఆయన ముందుచూపును కేటీఆర్ ఈ సందర్భంగా వివరించారు. "సీజన్‌కు ముందే వ్యవసాయ అధికారులతో వరుస సమీక్షలు నిర్వహించి, కేంద్రానికి కచ్చితమైన లెక్కలతో వినతులు పంపేవారు. ఏపీలోని నౌకాశ్రయాలకు మన అధికారులను పంపి, దక్షిణ మధ్య రైల్వే అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి 25 ప్రత్యేక గూడ్స్ రైళ్లను ఏర్పాటు చేయించేవారు. అంతేకాకుండా, పొరుగు రాష్ట్ర రవాణా మంత్రులతో నేరుగా సంప్రదించి సుమారు 4 వేల లారీలను సిద్ధం చేసి, పోర్టుల నుంచి నేరుగా మండలాలకు యూరియా చేరేలా పక్కా ప్రణాళికలు రచించేవారు" అని కేటీఆర్ తెలిపారు. "పరిపాలన చేతకాని అసమర్థులు రాష్ట్రాన్ని ఏలడం వల్లే రైతులకు ఈ కన్నీళ్లు మిగిలాయని" కేటీఆర్ ఘాటుగా వ్యాఖ్యానించారు. "ఒకవైపు కేసీఆర్ వందేళ్ల విజన్‌తో పనిచేస్తే, మరోవైపు కొందరికి విమర్శలు చేయడం తప్ప పనులు చేయడం రాదని ప్రజలు గ్రహించారని" అన్నారు. రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న వారి పతనం ప్రారంభమైందని ఆయన హెచ్చరించారు. "జై కిసాన్.. జై కేసీఆర్" నినాదంతో తన వ్యాఖ్యలను ముగించారు.


## తెలంగాణ సర్కార్ గుడ్‌న్యూస్.. ఆ శాఖలో పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

హైదరాబాద్: తెలంగాణ ఆరోగ్య శాఖలో 1623 స్పెషలిస్ట్ డాక్టర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని హాస్పిటల్స్‌లో 1616, ఆర్టీసీ హాస్పిటల్‌లో 7 పోస్టులు భర్తీర చేయనున్నారు. దరఖాస్తులకు సెప్టెంబర్ 8వ తేదీ నుంచి 22వ తేదీ వరకూ ప్రభుత్వం గడువు నిర్ణయించింది. పోస్టుల భర్తీతో తెలంగాణ వైద్య విధాన పరిషత్‌లోని హాస్పిటళ్లలో స్పెషలిస్ట్ డాక్టర్ల సంఖ్య పెరగనుంది. జిల్లా, ఏరియా హాస్పిటళ్లు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో వైద్య సేవలు మరింత మెరుగుపడనున్నాయి. స్పెషాలిటీ వైద్య సేవలు.. పల్లెలకు చేరువ అవనున్నాయి. ఆరోగ్యశాఖలో ఇప్పటికే సుమారు 8 వేల పోస్టులను భర్తీ చేసిన ప్రభుత్వం.. మరో 7 వేల పోస్టులకు భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది.

## తిరుమలలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై తితిదే ఈవో సమీక్ష

తిరుమల: తిరుమలలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై అన్నమయ్య భవన్‌లో తితిదే ఈవో జె.శ్యామలరావు అధికారులతో సమీక్ష నిర్వహించారు. భక్తులకు వసతి, ఇతర సౌకర్యాలకు సంబంధించి ఇబ్బందులు తలెత్తకుండా తిరుమలలోని అన్ని గదులలో విద్యుత్ పనులు, ఇతర రిపేర్లు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. యాత్రికుల వసతి సముదాయాల్లో కూడా సెంట్రలైజ్డ్ బుకింగ్ సిస్టమ్ అప్లికేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో భక్తులు వేచి ఉండే సమయం ఎక్కువగా ఉన్నందున మరో ప్రాంతంలో కూడా అన్న ప్రసాద కేంద్రం ఏర్పాటు చేసేందుకు పరిశీలించాలని సూచించారు. రాష్ట్ర ఆహార భద్రత అధికారులతో తిరుమలలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, హోటళ్లలో ఆహార నాణ్యతను పరిశీలించాలన్నారు. తిరుమలలోని హోటళ్లలో భక్తులకు సంప్రదాయ భోజనం అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. భక్తులు లడ్డూ ప్రసాదం తీసుకోవడంలో ఇబ్బంది తలెత్తకుండా ప్రసాద విక్రయ కేంద్రంలోని అన్ని కౌంటర్లు పని చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## ఎరువులు బ్లాక్ మార్కెట్ కు తరలిస్తే కఠిన చర్యలు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా






నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్ ): రైతులకు యూరియా కొరత రాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. శుక్రవారం అమరావతి సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో రైతులకు యూరియా సరఫరాపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నంద్యాల కలెక్టరేట్లోని విసి హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జాయింట్ కలెక్టర్ సి. .విష్ణు చరణ్, మార్ఫెడ్, వ్యవసాయ శాఖ అధికారులు తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ...రైతులు యూరియా సరఫరా విషయంలో ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అవసరానికి మించి ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. గత ఖరీఫ్ సీజన్ కంటే ప్రస్తుత ఖరీఫ్ సీజన్లోనే ఎరువులను ఎక్కువగా సరఫరా చేశామని రైతులు అవసరం మేరకు యూరియా వాడాలన్నారు.

## యువతరాన్ని డ్రగ్స్ నుంచి కాపాడండి

### బాబు జగజ్జీవన్ రావు విగ్రహానికి వినతి పత్రం అందిస్తున్న డివైఎఫ్ఐ బృందం




ఏలూరు జిల్లా ప్రతినిధి –ప్రసాద్ (శుభోదయం న్యూస్ ): ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం, జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చాలని, యువతరాన్ని కాపాడాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జి సూర్యకిరణ్ డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు జంగారెడ్డిగూడెం బాబు జగజీవన్ రావ్ విగ్రహానికి డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి జి సూర్యకిరణ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న డ్రగ్స్ మాఫియాను అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. యువతరం డ్రగ్స్ కు బానిసలు అవుతున్నారని తెలిపారు. ప్రభుత్వ యంత్రాంగం డ్రగ్స్ నియంత్రణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే డ్రగ్స్ కు ఎడిట్ అయ్యి యువతరం వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని దీనిపై ప్రభుత్వం అధికార యంత్రాంగం చర్యలు చేపట్టడంతో పాటు అవగాహన కల్పించాలని కోరారు. నేడు డ్రగ్స్ కారణం వల్ల యువకులు అనేక సమస్యలు తెచ్చుకుంటున్నారని అలాగే కుటుంబ కలహాలు గొడవలకు లోనయ్యి తమ జీవితాలను రోడ్డుపాలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఏజెన్సీ ప్రాంతాలలో డ్రగ్స్ పెరగడంతో కుటుంబ గొడవలు అనేక గ పెరగడం, అవి హత్యలకు దారి తీసే విధంగా ఉండడం చాలా బాధాకరమన్నారు. నేడు పత్రికా ప్రకటనలో చూస్తున్నామని తెలిపారు. యువత ఉధృతంగా డ్రగ్స్ లోనవుతున్న యువకులని సక్రమంగా సరిదిద్దె విదంగా డివై ఎఫ్ ఐ కృషి చేస్తుంది అన్నారు. డ్రగ్స్అరికట్టేందుకు అధికార యంత్రాంగంతో పాటు తల్లిదండ్రులు వారి పిల్లల నడవడిక వాళ్ల లోన్ అవుతున్న దురలవాటులను అరికట్టే విధంగా చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో, జిల్లా కమిటీ సభ్యులు ఉదయ్, పి పోతురాజు, డి నాగరాజు, వీర్రాజు, వెంకట సుబ్బారావు, సీతారాములు బి నాని ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

## జిడికె 11వ ఇంక్లైన్ ను సందర్శించిన డైరెక్టర్ ఇ అండ్ ఎం సత్యనారాయణ


### ఏఐటియుసి ఫిట్ కమిటీ ఆధ్వర్యంలో డైరెక్టర్ కు సన్మానం




గోదావరిఖని టౌన్, రిపోర్టర్– (శుభోదయం న్యూస్): సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కు డైరెక్టర్ ఇ అండ్ ఎం గా ఉన్న సత్యనారాయణ సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె 11వ ఇంక్లైన్ ను సందర్శించిన సంధర్బంగా ఏఐటియుసి ఫిట్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆర్జీ వన్ జి.ఎం.కమిటి మెంబర్ సిద్దమల్ల రాజు, ఫిట్ సెక్రటరీ నాయిని శంకర్, సహాయ కార్యదర్శి గొడిశల నరేశ్ లు డైరెక్టర్ కు శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ జిడికె 11వ ఇంక్లైన్ సింగరేణి లో పెద్ద మిషన్ మైనింగ్ అని ఎక్కువ సంఖ్యలో కార్మికులు క్రమ శిక్షణ తో విధులు నిర్వహిస్తున్నారని వారందరికి అభినందనలు తెలుపుతున్నానని, నన్ను సన్మానించిన ఏఐటియుసి ఫిట్ కమిటీ నాయకులకు కృతజ్ఞతలు అని, ఈ మైన్ లో ఫిట్ ఇంజనీర్ గా విధులు నిర్వహించానని తన జ్ఞాపకాలను గుర్తు చేశారు. కార్మికులందరు కష్టపడి ప్రమాదాలు లేని బొగ్గు ఉత్పత్తి ని సాధించి సంస్థ ను పది కాలాల పాటు రక్షించుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ నెల చివర్లో పదవి విరమణ చేస్తున్న సందర్భంగా డైరెక్టర్ కు సన్మానం చేయడం జరిగిందని ఏఐటియుసి నాయకులు పేర్కొన్నారు. డైరెక్టర్ గారు తన శేష జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని వారు ఆకాంక్షించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు శంకరయ్య, వెంకటేశ్వర్లు, పొన్నం రంజిత్, కండె కీర్తి శేఖర్, గోస్కుల శ్రీనివాస్, తిరుపతి, సురేష్, రాజెందర్, శ్రీ కాంత్, రమేశ్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## 25న జరుగు చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### ఎస్.ఎఫ్.ఐ. జిల్లా ప్రధాన కార్యదర్శి వీరపోగు రవి



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్): విద్యారంగ సమస్యల పరిష్కారానికై జరుగు చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం కడప నగరంలోని స్థానిక బాలుర ఎస్సి హాస్టల్ నందు ఎస్ఎఫ్ఐ ఛలో కలెక్టరేట్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి వీరపోగు రవి మాట్లాడుతూ.. ఆగస్టు 25న విద్యారంగ సమస్యల పరిష్కారానికై జరుగు చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ముఖంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇప్పటికే 14 నెలలు గడుస్తున్న కనీసం విద్యార్థులకు ఇచ్చినటువంటి హామీలు కానీ విద్యారంగ సమస్యలు పరిష్కారం చట్టం కానీ ఏది కూడా పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం సిగ్గుచేటని విద్యారంగంపై కూటమి ప్రభుత్వం చూపిస్తున్న నిమ్మకు నీరెత్తినట్టు వంటి తీరును ఎస్ఎఫ్ఐ ఖండిస్తుందన్నారు. అలాగే అధికారంలోకి రాకముందు ఇచ్చినటువంటి హామీలు ఏమి కూడా అమలు చేయలేదు ఇందులో భాగంగా జీ.వో నెంబర్ 77 ను వెంటనే రద్దు చేయాలని మరియు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు 6400 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు 3000 రూపాయలకు పెంచి మెరుగైనటువంటి వసతులు అందించాల్సిందిగా కోరుతున్నామన్నారు. అలాగే ఆగస్టు 25 జరగనున్న ఎస్ఎఫ్ఐ ఛలో కలెక్టరేట్ కార్యక్రమంలో భాగంగా కడప కలెక్టర్ ఆఫీస్ వరకు జరగనున్న భారీ ర్యాలీలో జిల్లా వ్యాప్తంగా విద్యార్థులంతా అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరుతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తమ మొండి వైఖరిని వీడి విద్యారంగ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి వెంటనే విద్యారంగంలో నెలకొని ఉన్న సమస్యలన్నిటినీ పరిష్కరించే దిశగా పనిచేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించని యెడల ఎస్ఎఫ్ఐగా కడప జిల్లా వ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని పోరాటాన్ని కొనసాగిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఎస్ఎఫ్ఎఫ్ జిల్లా కమిటి సభ్యులు చారీ, నగర ఉపాధ్యక్షులు శ్రీను, అఖిలేష్, నగర నాయకులు, నవీన్, మనోహర్, నారాయణ, రంగ స్వామి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నమాచార్య కాలేజీ విద్యార్థి మృతి

### నివాళులర్పించిన మాజీ ప్రభుత్వ సలహాదారుడు పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్): నిన్నటి రోజు రాజంపేట అన్నమాచార్య పిజి కళాశాల లోని ఎంబీఏ చదువుతున్న ముగ్గురు విద్యార్థులు సరదాగా ఈతకు పోయి మరణించడం చాలా దురదృష్టకరం . అందులో పోరుమామిళ్ల గ్రామానికి చెందిన రౌతు చెన్నయ్య కుమారుడు కేశవ చనిపోవడం జరిగింది వారి భౌతిక ఖాయానికి వైసిపి సీనియర్ నాయకులు మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు అల్లారుముద్దుగాపెంచి పెద్ద చేసి మంచి ప్రయోజకుడు అవుతాడు కుటుంబాన్ని పోషిస్తాడు అని కన్న తల్లిదండ్రులు భావిస్తారు కానీ ఇప్పుడు ఆ తల్లిదండ్రులకు తీరని గర్భశోకాన్ని మిగిల్చి వెళ్లిపోవడం జరిగింది. ఈ మధ్యకాలంలో సరదాగా చిన్న పిల్లలు యువకులు చెరువుల్లో గుంతల్లో నదుల్లో సముద్రాల్లో దిగి. ఈత సరిగా రాకపోయినా చే చేతులారా ప్రాణాలను పోగొట్టుకోవడం ఈ మధ్యకాలంలో ఎక్కువైంది కావున యువకులకు తెలియజేయడమేమనగా మీ తల్లిదండ్రులు మీరు పెద్ద ప్రయోజకులై వృద్ధాప్యంలో పోషిస్తారని మంచి ప్రయోజకులైతారని ఎంత అల్లారు ముద్దుగా పెంచి స్తోమత లేకపోయినా అప్పులైన చేసి చదివిస్తున్నారు కానీ ఈ విధంగా హఠాత్తుగా ప్రమాదవశాత్తు చనిపోవడం తో వారి కడుపుకోతను వర్ణించడం వర్ణనాతీతం. చిన్నపిల్లల విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలి సరదాగా పోయి ప్రాణాలకు తెచ్చుకొని చనిపోవడం ప్రతిరోజు న్యూస్ పేపర్లలో టీవీలలో చూస్తున్నాం కావున ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా యువకులు వారి చిన్నపిల్లల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని . నాగార్జున రెడ్డి తెలిపారు.

## బ్రహ్మంసాగర్ రిజర్వాయర్ ను పరిశీలించిన మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్ ): బ్రహ్మం సాగర్ పరిధిలోని ఆయాకట్టు ప్రాంతాలకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించాలనే ఉద్దేశ్యంతో.. రిజర్వాయర్ లో నీటిమట్టం, స్టోరేజీ కెపాసిటీ, కుడి ఎడమ కాలువల స్థితిగతులపై ఇరిగేషన్ అధికారులతో మాట్లాడిన జిల్లా కలెక్టర్. అనంతరం కుడి, ఎడమ కాలువల్లో నీటి ప్రవాహం, కాలువల మరమ్మతులు, ఆయకట్టుకు అవసరమైన నీటి లభ్యత.. మొదలైన వివరాలను చర్చించిన జిల్లా కలెక్టర్. రిజర్వాయర్ లో నీటి ప్రస్తుత మట్టం, ఇన్ ఫ్లో వివరాలను, రిజర్వాయర్, పిల్ల కాలువల మ్యాప్ ను పరిశీలించి.. స్టోరేజీ సామర్థ్యం పెంపొందించేందుకు చేపట్టాల్సిన చర్యలపై ఇరిగేషన్ అధికారులతో మాట్లాడిన జిల్లా కలెక్టర్. పోరుమామిళ్ళ, బద్వేలు ప్రాంతాల్లోని ప్రధాన ఎం.ఐ. ట్యాంకులను పూర్తిగా నింపి ఆయకట్టు భూములకు సాగునీరు అందిస్తున్నామని, డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ నిర్మాణాలు చేపట్టాల్సిన అవసరం ఉందని, కాలువల మరమ్మతులు కూడా చేపట్టాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ కు వివరించిన ఇరిగేషన్ అధికారులు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట పాల్గొన్న.. బద్వేలు ఆర్డీవో చంద్రమోహన్, ఇరిగేషన్ ఎస్.ఈ. వెంకటరామయ్య, బద్వేలు డివిజన్ ఈఈ మధుసూదన్ రెడ్డి, డీఈలు, ఏఈ లు, బి.మఠం మండల తహసీల్దార్ కార్తీక్, సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సృజన పాఠశాలకు సంబంధం లేని విద్యార్థులను రెచ్చగొడుతున్న మహిళ అరుణ




బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్ ): కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గంలో సృజన్ పాఠశాలకు సంబంధం లేని విద్యార్థులను అరుణ అనే మహిళ రెచ్చగొట్టి పాఠశాలల్లోకి పంపుతు వీడియోలు తీసి అధికారులను, ప్రజలను తప్పు త్రోవ పట్టిస్తుంది. పాఠశాలను కత్తిరిపల్లె భాస్కర్ రెడ్డి అనే వ్యక్తికి లీజ్ రద్దు చేయడంతో బలవంతంగా సృజన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలను తను స్వాధీనం చేసినందుకు అరుణ అనే మహిళను అడ్డుపెట్టుకొని జరిపిస్తున్న దుర్మార్గమైన చర్యకు పాల్పడుతున్నాడు నాపై దాడి చేసి రౌడీల చేత కొట్టించాడు. జమ్మలమడుగు నుండి రౌడీలను తెప్పించి పాఠశాలలో నన్ను చంపుతామని బెదిరించి పాఠశాలను స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నం నాపై సోసియల్ మీడియాలోనూ,కొన్ని పత్రికల లోనూ అసభ్య ప్రచారాలు చేస్తూ నా క్యారెక్టర్ దిగజార్చే ప్రయత్నం చేస్తున్నారు సృజన్ పాఠశాలకు సంబంధంలేని కేవలం సిద్ధవటం కు చెందిన ఏడు మంది విద్యార్థుల తో మాకు హాస్టల్ వసతి లేదు అని చెపినా వినకుండా ఈ దుశ్చర్యకు పాల్పడుతున్న అరుణ అనే మహిళ ఆ ఏడు మంది విద్యార్థులకు సంబంధించి సృజన్ పాఠశాలలో ఇటువంటి టీసీలు గాని ఆన్లైన్ హాజరు గాని లేవు 5మందివి సిద్ధవటం లోను ఒకరు కమలాపురం లోను,మరొక్కరు తిరుపతి లోను పేరులు నమోదు చేసుకొని వారిద్వారా స్కూల్ ను ఆక్రమించుకొనే ప్రయత్నం చేస్తున్నారు. దయచేసి ప్రజలు గమనించగలరు పోలిసుల, ల,సచివాలయం ,ప్రజా సంఘాల నిజ నిర్ధారణ కమిటీ ఎంక్వయిరీ లోను నిజం నిర్ధారణ అయింది. సృజన్ స్కూల్ కరస్పాండెంట్ పాలేటి శ్రీనివాసులు రెడ్డి.

## సెంటినరీ క్రీస్తు లూథరన్ దేవాలయం ఆలయ ప్రతిష్ట మహోత్సవం



పిడుగురాళ్ల, టౌన్ రిపోర్టర్ – శ్రీనివాసరావు, (శుభోదయం న్యూస్): ఈరోజు పిడుగురాళ్ల పట్టణంలోని సెంటినరీ క్రీస్తు లూథరన్ దేవాలయం ఆలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని దేవుడైన ఆ ఏసు ప్రభుయొక్క దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని ప్రార్థించిన గురజాల మాజీ శాసనసభ్యులు శ్రీ కాసు మహేష్ రెడ్డి.

## పద్మ విభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదిన వేడుకలు....



పిడుగురాళ్ల, టౌన్ రిపోర్టర్ – శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): గురజాల శాసనసభ్యులు శ్రీ యరపతినేని శ్రీనివాసరావు గారి ఆశీస్సులతో ఈరోజు పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణంలో గురజాల నియోజకవర్గ,పిడుగురాళ్ల అఖిలభారత చిరంజీవి యువత కామిశెట్టి రమేష్ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద గల సూర్య కిరణ్ మానసిక వికలాంగుల పాఠశాలలో కేక్ కటింగ్ చేసి వేడుకలు నిర్వహించడం జరిగింది,విద్యార్థులకు పలు రకాల,పలకలు,బుక్స్,అందజేయడం జరిగింది,అనంతరం వారికి భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిడుగురాళ్ల మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట చిన్న సుబ్బారావు,పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట్రావు,యస్.ఐ శివ నాగరాజు,గురజాల నియోజవర్గ సమన్వయకర్త కటకం అంకారావు,పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాండురంగ శ్రీను,పిడుగురాళ్ల పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వల్లెపు రామకృష్ణ,కుమ్మర శాలివాహన నాయకులు నడికుడి వెంకటేశ్వరావు,12వ వార్డు ఇంచార్జి మొగిలి ఏడుకొండలు,16వ వార్డు ఇంచార్జి జమ్మిశెట్టి రామకృష్ణ,23వ వార్డు ఇంచార్జి బత్తుల చిన్న వెంకటేశ్వర్లు,జనసేన మండల ఉపాధ్యక్షులు బయ్యవరపు రమేష్,గుర్రం కోటేశ్వరరావు,మల్లెల రామాంజి,కంభంపాటి ముక్కంటి,నగరికంటి నరసింహారావు,కామిశెట్టి అశోక్,కాపు నాయకులు దేశినేని మోహన్ రావు,కొమ్మ మహేష్,గుంటూరు శ్రీను,తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు నకరికంటి శివ,పులగుర నరసింహారావు,వేపూరి గిరి,తెలుగుదేశం,జనసేన,బిజెపి,కూటమి నాయకులు కార్యకర్తలు,చిరంజీవి గారి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గన్నవరం నారాయణ స్కూల్ నందు విద్యార్థుల ఎక్స్చేంజ్ రీ సైక్లింగ్ కార్యక్రమం




గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ – సురేష్ (శుభోదయం న్యూస్) : కృష్ణాజిల్లా గన్నవరం మండలం, గన్నవరం నారాయణ పాఠశాలలో ఐటీసీ కంపెనీ వారు విచ్చేసి "వెల్ బీయింగ్ అవుట్ ఆఫ్ వేస్ట్" అనే చక్కటి ప్రోగ్రాం గురించి విద్యార్థులలో అవగాహన కల్పించే లక్ష్యంగా పెట్టుకొని దీనికిగాను విద్యార్థులు తమ ఇళ్ళ వద్ద నుండి పనికిరాని బుక్స్ మరియు ప్లాస్టిక్ వస్తువులను పెద్ద మొత్తంలో తీసుకొచ్చి వారికి అందించి వారి నుండి కొత్త నోట్ పుస్తకాలను, పెన్ను స్కేల్స్ మరియు తదితర స్టేషనరీని అందుకున్నారు. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యొక్క సౌజన్యంతో ఇటువంటి మంచి కార్యక్రమాలను ప్రతి పాఠశాలలో నిర్వహించాలని ఐటీసీ కంపెనీ వారితో ఇటువంటి కార్యక్రమాలను ప్రోత్సహించే దిశగా అన్ని పాఠశాలలో నిర్వహించడం జరుగుతోంది. ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం వలన పర్యావరణ కాలుష్యాన్ని నియంత్రించవచ్చు, చెట్లను నరకకుండా పేపర్లను రీసైకిలింగ్ పద్ధతి ద్వారా పుస్తకాలను పేపర్లను తయారు చేయవచ్చునని, ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ షేక్ భాషా పిల్లలను ఉద్దేశించి ఇటువంటి కార్యక్రమంలో అందరూ ఉత్సాహంగా పాల్గొనాలని వేస్ట్ మెటీరియల్ రీసైకిలింగ్ చేసే పద్ధతి ద్వారా కొత్త వస్తువులను తయారు చేయవచ్చునని ఇటువంటి అద్భుతమైన కార్యక్రమంలో మన నారాయణ పాఠశాల విద్యార్థులు ఎప్పుడు ముందంజలో ఉంటారని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి విద్యార్థిని విద్యార్థులకు ఐటిసి కంపెనీ వారి తరఫున సర్టిఫికెట్ల బహుకరణ కూడా జరిగినది. ఎక్కువ మొత్తంలో తీసుకొచ్చిన 80 కేజీల వేస్ట్ మెటీరియల్ ను తీసుకొచ్చి ప్రథమ బహుమతి తీసుకున్నది. మరియు మరి ఈ ఎక్స్చేంజ్ కాకుండా పాల్గొన్న ప్రతి విద్యార్థికి కూడా సర్టిఫికెట్లు కూడా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం సత్తిరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ నవీన, శిరీష మరియు అనూష, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## పేదల పెన్నిధి షేక్ షేక్షావలి



దోర్నాల మండలం రిపోర్టర్ ఆవులయ్య ( శుభోదయం న్యూస్) ప్రకాశం జిల్లా దోర్నాల మండలం ఎవరైనా కష్టాలలో ఉంటే బాధపడతాడు మీకు నేనున్న అంటాడు ధైర్యాన్ని ఇస్తాడు వారికి కావలసిన సహాయం చేస్తాడు ఏదైనా సమస్య వస్తే ఎదుర్కొంటాడు ఆయన ఏ కులం ఏ మతం అని చూడడు అందరికీ సహాయం చేస్తాడు సేఫ్టీ డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ షేక్షావలి దేనికి నిదర్శనం హిందువులు వినాయకుని పండుగ చేసుకునేవారికి ఆర్థిక సహాయంగా వినాయక విగ్రహానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేశాడు మండల కేంద్రంలోని పీర్ల చావడి బజార్ చెందిన కే వెంకటేశ్వర్లు అలియాస్ పెద్దపండు అల్లం పూరి కిట్టు 5000 రూపాయలు సేఫ్టీ డ్రైవర్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ షేక్షావలి శుక్రవారం అసోసియేషన్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన షేక్షావలి సమాజంలో కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సోదర భావంతో ముందుకు రావాలి. ఇలాంటి శుభకార్యాలకు సహాయం చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. ఈ సందర్భంలో కే వెంకటేశ్వర్లు పెద్దపండు మాట్లాడుతూ ప్రత్యేకంగా అభినందిస్తూ కుల మతాలకు అతీతంగా సోదర భావంతో ఆర్థిక సహాయం అందించిన షేక్ షేక్షావలి నిజమైన ప్రజాసేవకుడు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గద్దల అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## నార్కోటిక్ డ్రగ్స్ మరియు యాంటీబయోటిక్స్ వినియోగం పై అవగాహన సదస్సు..




నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్): నంద్యాల పట్టణ కేంద్రంలోని తేజస్విని హొటల్ కాన్ఫరెన్స్ హాల్ నందు నంద్యాల డ్రగ్ ఇన్స్పెక్టర్ శ్రీ హనుమన్న ఆధ్వర్యంలో నార్కోటిక్ డ్రగ్స్ మరియు యాంటీబయోటిక్స్ వినియోగం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల అడిషనల్ ఎస్పీ %చీ%.యుగంధర్ బాబు పాల్గొన్నారు. ఈ అవగాహన సదస్సు నందు నంద్యాల జిల్లాలోని అన్నీ మెడికల్ ఏజెన్సీ యజమానులు,కెమిస్ట్ మరియు డ్రగ్గిస్ట్ లు మరియు మెడికల్ షాప్ యజమానులు హాజరుఅయ్యారు.ఈ అవగాహన సదస్సు నందు నంద్యాల జిల్లా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ మెడికల్ షాప్ యజమానులు డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా పేషెంట్లకు ఎలాంటి %చీ=శ% మందులు ఇవ్వరాదని తెలిపినారు.యువతకు మత్తును ఇచ్చే మందులు ఇవ్వరాదని అలా అడిగిన వారి వివరములు పోలీసులకు సమాచారం ఇవ్వాలని వీటిపై ఈగల్ టీమ్ మరియు పోలీసు వారు ఎప్పటికప్పుడు నిఘా వుంచి గమనిస్తూ ఉంటారని హెచ్చరించారు.ఈగల్ %×ూ% శ్రీ ఆకే.రవి కృష్ణ , ఆధ్వర్యంలో ఈగల్ టీం మొదలు పెట్టిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 100 టీమ్ లతో "ఆపరేషన్ గరుడ" అనే పేరుతో మెడికల్ షాప్ ల పైన రైడ్ చేసినారు. మెడికల్ షాప్ యజమానులు అందరూ కూడా వ్యాపార దృష్ట్యా కాకుండా సమాజం పైన భాధ్యత గా ఉండి గరుడ 2.0 రైడ్ లో నంద్యాల జిల్లాలో ఒక్క కేసు కూడా నందు కాకుండా చేసి నంద్యాల జిల్లాకు మంచి పేరు తేవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ %చీ%. యుగంధర్ బాబు తో పాటు నంద్యాల డి ఎం హెచ్ ఓ %ణతీ%. వెంకట రమణ , నంద్యాల డ్రగ్ ఇన్స్పెక్టర్ శ్రీ హనుమన్న , కర్నూలు డ్రగ్స్ %ూణ% శ్రీమతి రమాదేవి, కర్నూల్ డ్రగ్ ఇన్స్పెక్టర్ జయరాముడు , నంద్యాల జిల్లా కెమిస్ట్ మరియు డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దామోదర్ రెడ్డి , ఈగల్ టీమ్ మరియు నంద్యాల జిల్లాలోని అన్నీ మెడికల్ ఏజెన్సీ యజమానులు,కెమిస్ట్ మరియు డ్రగ్గిస్ట్ లు మరియు మెడికల్ షాప్ యజమానులు పాల్గొన్నారు.

## బద్వేల్ బలిజ కుటుంబీకుల ఆధ్వర్యంలో పద్మ విభూషణ్ అవార్డు గ్రహీత మెగాస్టార్ చిరంజీవి గారి జన్మదిన వేడుకలు...



బద్వేల్ నియోజకవర్గంలో రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్): కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గంలో బలిజ కుటుంబీకుల ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవి గారి 70వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మెగాస్టార్ చిరంజీవి గారి అభిమానులు మరియు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకలు ఘనంగా నిర్వహించారు... ఈ కార్యక్రమంలో బలిజ సంఘం అధ్యక్షుడు సింగంశెట్టి వెంకటసుబ్బయ్య బిజెపి పట్టణ అధ్యక్షులు ధర్మిశెట్టి వెంకటసుబ్బయ్య రాయల్ లాయర్ ముప్వా నరసింహులు కొంకుల వెంకటరమణ పిఆర్పి వెంకట్ సుబ్బయ్య పండుగల రమణ సింగంశెట్టి వెంకటరమణ ఆవుల శ్రీనివాసరావు ఆవుల సుబ్బారావు ముఖం శ్రీనివాసులు హనుమంతు బాల నరసింహులు జనసేన నాయకులు నందకిషోర్ మొదలైన వారు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## దీర్ఘకాలిక భూ సమస్యను పరిష్కరించిన ఎమ్మార్వో సుభద్ర



నెల్లూరు జిల్లా ప్రతినిధి (శ్రీనివాసులు శుభోదయం న్యూస్ (సైదాపురం),: సైదాపురం మండలంలోని గుళించెర్ల రెవెన్యూలోని సర్వే నం 1-1లో 6ఎకరాలు మరియు సర్వే నం 4లో 55 సెంట్లు భూమి. స్వర్ణ కృష్ణ వేణి పేరు మీద ఉండగా రెవెన్యూ వారిని హద్దులు చూపించ మని దశాబ్దాల కాలంగా తిరిగిన ఫలితం లేదు. ఈ సమస్యను అల్ ఇండియా కౌన్సిల్ అఫ్ హ్యూమన్ రైట్స్ సౌత్ ఇండియన్ ప్రేసిడెంట్ ఎం.ఆర్ సాల్మాన్ రాజు మరియు జనరల్ సెక్రటరీ చంద్ర శేఖర్ సమస్యను యం ఆర్ ఓ సుభద్ర దృష్టికి తేగా . పై భూమిని సర్వే చేయించి ఎంజామెంట్ స్కీచ్ ఇచ్చారు. ఐతే సబ్ డివిజన్ చేసి. బౌండ్రీ స్కెచ్ ఇవ్వమని ఎం ఆర్ ఓ ని కోరినారు

## బోగోలులో వైసీపీ నాయకులు అరెస్టు

### శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలుతప్పవు : ఎస్.ఐ



(శుభోదయం న్యూస్) బిట్రగుంట: కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డిపై హత్యాయత్నానికిసంబంధించి వైసిపినాయకులపైనమోదైన కేసుకు వ్యతిరేకంగా బుధవారంరాత్రి బోగోలులో వైసీపీనాయకులుజరిపిన క్యాండిల్ ర్యాలీ, అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రంసంర్పించడంపై బిట్రగుంటపోలీస్ స్టేషన్ లోకేసు నమోదయింది. అందుకు సంబంధించిగురువారం13 మందిపై కేసునమోదు చేసిఅరెస్టుచేయడంజరిగిందని,వారిలో కొందరుమహిళ నాయకులు కూడాఉన్నారని బిట్రగుంటఎస్సై నక్కప్రభాకర్ తెలిపారు. ర్యాలీలపేరుతో వాహనాలరాకపోకలకు అంతరాయం కలిగించడం, విద్వేషాలురెచ్చగొట్టేలా నినాదాలుచేయడం, అనుమతులులేకుండా సభలుసమావేశాలు నిర్వహించడం చట్టవ్యతిరేకమని, అలాంటికార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైనచర్యలు తప్పవన్నారు. నమోదైనకేసుపై తదుపరిచర్యలు ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు చట్టపరిదిలో ఉంటాయన్నారు.

## హైమావతి మినీ ఫంక్షన్ హాల్ ని ప్రారంభించిన వెంకటగిరి శాసనసభ్యులు




వెంకటగిరి నియోజకవర్గం ఇంచార్జ్ విసీ.సుబ్బరాయుడు శుభోదయం న్యూస్ తిరుపతి జిల్లా డక్కిలి మండలం మెయిన్ రోడ్ నందు శ్రీ హైమవతి మినీ ఫంక్షన్ హాలు ను కమ్మపల్లి గ్రామం సద్దికూటి కోటేశ్వరరావు కోత్తగా నిర్మించారు దీనిని వెంకటగిరి నియోజకవర్గం శాసనసభ్యులు కురుగోండ్ల రామకృష్ణ నాయుడు చేతుల మీదుగా ప్రారంభించారు సద్దికూటి కోటేశ్వరరావు మాట్లాడుతూ ఈ పంక్షన్ హాలు అతి తక్కువ రెంటుకు ఇవ్వబడును అందరికీ అందుబాటులో ఉంట్టుంది అని చెప్పారు.ఈ కార్యక్రమానికి %బూ=% నాయుడు గారు వెంకటగిరి నియోజకవర్గం బిజెపి కన్వీనర్ మరియు కార్యవర్గ సభ్యులు గంగోటి నాగేశ్వరరావు గారు %ణజమీ% చైర్మన్ ఏలేశ్వరం రామచంద్ర నాయుడు %రూజూ% సోసైటి చైర్మన్ పోలంరెడ్డి కోటేశ్వర రెడ్డీ మండలం అధ్యక్షులు విశ్వనాథ గారు %రావీజ% చైర్మన్ పోకూరు రమేష్ నాయుడు గారు యూనిట్ ఇంచార్జీ పిపీ.చౌదరి, రంగినేని రాజా సోసైటి చైర్మన్ నర్రవుల గోపాల్ నాయుడు, రాంమూర్తి నాయుడు,నేలపనేని గుండాలు %రూజూ% మెంబర్ జనార్ధన్ నాయుడు,రవి నాయుడు, వెంకటరమణ, సుధీర్ రెడ్డి, హరి, రాజా, కోటి, పెంచలయ్య, మునెయ్య, చలపతి, సునీల్ రెడ్డి, శశి రెడ్డి, మాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## జాతీయ ఆర్ ఏంపీ పిఎంపి సంఘాల సమైక్య

### ఆత్మీయ సమావేశం : కొండి శెట్టి సురేష్ బాబు




విజయవాడ, నియోజకవర్గం (శుభోదయం న్యూస్) : శనివారం 23/8/.25 విశాఖపట్నం డాబా గార్డెన్ ప్రెస్ క్లబ్ నందు, 4 గం కు ఏపీ అన్ని ప్రాంతాలనుండి ముక్య నాయకులతో గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారం కొరకు ప్రణాళిక సిద్ధం చేయటం జరిగింది రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది అని తెలియ చేశారు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బి ఆర్ ఆంజనేయులు అన్ని సంఘాలు నాయకులను ఆహ్వానించటం జరిగింది అలాగే వివిధ ఏరియా ల నుండి తెలుగు రాష్ట్రాల్లో ఒరిస్సా రాష్ట్ర నుండి నాయకులు, పాల్గొంటారు తెలియజేస్తూ ప్రభుత్వం జీవో 429 జీవో., 465 ల జివో లను అమలు చేస్తే చాలు అని ప్రభుత్వం కు మరొక సారి గుర్తు చేశారు. గ్రామీణ వైద్యులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు జిల్లా కమిటీ నాయకులు ఆర్ ఎస్ నాయుడు వివిధ ప్రాంతాల నుండి ముఖ్య నాయకులు పాల్గొన్నారు




గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు బి ఆర్ ఆంజనేయులు ప్రధమ చికిత్స చేస్తూ జీవనం సాగిస్తున్నారని అందరితో స్నేహపూర్వకంగా ఉంటూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామీణ వైద్యుల కు సహాయ సహకారాలు అందించిన వ్యక్తి నేడు జాతీయ ఆర్ఎంపీ పి.ఎం.పి సంఘాల సమైక్య అధ్యక్షులు కొండి శెట్టి సురేష్ బాబు ముందుకు రావడం హర్షణీయం అని కొనియాడారు గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారం కొరకురాష్ట్రం లో అన్ని సంఘాలుతో కలిసి అన్ని విధాలుగా కృషి చేయుచున్నామని కేంద్రం కార్య లయం విజయవాడలో ఒక ప్రకటనలో తెలియజేశారు.

## 100 సంవత్సరాల చరిత్రగల పార్టీ సీపీఐ

### సీపీఐ 28వ రాష్ట్ర మహాసభలకు తరలిరండి




యర్రగొండపాలెం, నియోజకవర్గ ఇంచార్జి - కాకర్ల కోటయ్య (శుభోదయం న్యూస్): 100 సంవత్సరాల చరిత్రగల పార్టీ భారత కమ్యూనిస్ట్ పార్టీ అని సీపీఐ మండల కార్యదర్శి జి వి గురునాధం. శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒంగోలు నగరంలో జరుగు సీపీఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ప్రతి గ్రామం నుండి ప్రతి కుటుంబం నుండి అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. కమ్యూనిస్ట్ పార్టీ ఆవిర్భవించిన అప్పటి నుండి నేటి వరకు అనేక ఉద్యమాలలో పాల్గొనడం జరిగిందన్నారు. తెలంగాణా సాయుద పోరాటంలో అనేకమంది కమ్యూనిస్టులు ప్రాణాలు వదిలారన్నారు. అనేకమంది పేద ప్రజలకు భూములు పంపిణీ చేయడంలో కమ్యూనిస్టుల పాత్ర కీలకం అన్నారు. దున్నేవాడిదే భూమి అనే నినాదంతో పేదలకు భూమి హక్కు కలిపించేలా ఉద్యమించిన పార్టీకి కమ్యూనిస్ట్ పార్టీకి అన్నారు. పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు సాధనలో సీపీఐ పార్టీ ఎనలేని కృషి చేసిందన్నారు. పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు సాధనకు పాదయాత్రలు, పోస్ట్ కార్డు ఉద్యమాలు, సంతకాల సేకరణ వంటి ఉద్యమాలు చేయడం జరిగిందన్నారు. కార్మికులు పక్షాన అనేక ఉద్యమాలు చేయడం జరిగిందనారు. సీపీఐ 28 వ రాష్ట్ర మహాసభలలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునిచ్చారు. బహిరంగ సభలకు సంబందించిన కార్యాచరణ, సమీకరణ ఇప్పటికే పూర్తి అయిందని వివరించారు. కేవలం యర్రగొండపాలెం నియోజకవర్గం నుండి సుమారు 1000 మందిని తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సీ పీ ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి మండపానికి పోలీసుల అనుమతి తప్పనిసరి

### కావలి రూరల్ సి.ఐ రాజేశ్వరరావు



(శుభోదయంన్యూస్) కావలి మీ భద్రత మాబాధ్యతఅంటూ గురువారం కావలిరూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు కావలిరూరల్ మండలంలోనిప్రజలకుముందుగా వినాయక చవితిశుభాకాంక్షలుతెలియజేశాడు. అనంతరం శాంతి-భద్రత-సామరస్యంతోగణేశుని ఉత్సవాలుజరుపుకోవాలని, గణేష్ విగ్రహప్రతిష్టాపన మరియు ఉత్సవాలసమయంలో అనుసరించవలసినముఖ్యమైన మార్గదర్శకాలనువిడుదలచేశాడు. వినాయకచవితి, ఉత్సవాలు పోలీస్ ,మున్సిపల్ ,విధ్యుత్ శాఖల అధికారుల అనుమతితో నిర్వహించాలి. అనుమతి తప్పనిసరి: ఏవైనా గణేష్ మండపాన్ని బహిరంగ ప్రదేశాల్లో ఏర్పాటు చేయాలంటే పోలీస్ నుండి అనుమతి తప్పనిసరి. ఆన్లైన్లో గణేశ్ ఉత్సవ్.నెట్ ద్వారా అప్లై చేయాలి. మండపం స్థాపన రహదారి పైన, ట్రాఫిక్కు ఆటంకం కలిగించేలా ఉండరాదు, ఒక వైపు మాత్రమే ఏర్పాటు చేయాలి.గణేష్ విగ్రహాలను పర్యావరణ హితం దృష్టిలో ఉంచుకొని మాత్రమే పెట్టాలి. పాప్ (ప్లాస్టర్ ఆఫ్ పారిస్), రసాయన రంగులు వాడటం మానుకోవాలి. గట్టి మట్టి విగ్రహాలు మాత్రమే వినియోగించాలి. మైక్ మరియు స్పీకర్లు ఉపయోగించడానికి ముందు సంబంధిత పోలీస్ శాఖ అనుమతి తీసుకోవాలి. ఉత్సవ ప్రాంగణంలో,ఉత్సవ కమిటీవారు మహిళలకు, చిన్నపిల్లలకు, వృద్ధులకు, ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ఉత్సవ కమిటీవారు మండపం నందు త్రాగునీరు,అత్యవసర వైద్య సదుపాయాలు ఏర్పాటుచేసుకోవాలిఉత్సవ కమిటీవారు మండపంలో విధ్యుత్ అలంకరణను జాగ్రతగా ఏర్పాటు చేసుకొనవలెను. ప్రతి రోజు రాత్రి 10:00 గంటల నుండి ఉదయం 6:00 గంటల వరకు లౌడ్స్పీకర్లు వినియోగించరాదు. అశాంతి కలిగించే నినాదాలు, పాటలు మరియు మద్యం సేవించడం వంటి అనుమతి లేని కార్యక్రమాలకు పాల్పడరాదు.సి.సి.టివి మరియు సురక్షిత ఏర్పాట్లు: సి.సిటివిలు 24 7 రికార్డింగ్ ఉండాలి. మండపాలు/ఉత్సవ ప్రాంతాల్లో ఫైర్ సేఫ్టీ (నీరూ, ఇసుక) ఉండాలి. మంటలు పెట్టే పదార్థాలు దాచరాదు. ప్రతి మండపంలో కనీసం ముగ్గురు వాలంటీర్లుఉండాలి, వారి కాంటాక్ట్ డిటైల్స్ స్థానిక పోలీసులకు ఇవ్వాలి. అత్యవసర సమయంలో 112 కు కాల్ చేయాలి. విగ్రహ నిమర్జన: అధికారులు సూచించిన ప్రత్యేక ప్రదేశాల్లో మాత్రమే నిమర్జన. ఊరేగింపులు నిర్ణిత మార్గాల్లో, నిదానంగా సాగాలి పటాకులు నిషేధం మరియు నిమజ్జనానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేయాలి. ఉత్సవ కమిటీవారు నిబంధనలు ఉల్లంఘించినపుడు అధికారులు తగిన చర్యలు తీసుకుంటారు. ఈ మార్గదర్శకాలను పాటించడం ద్వారా గణేష్ పండుగను సురక్షితంగా, పర్యావరణ హితంగా, శాంతియుతంగా జరుపుకుందామనిఅవసరమైన సహాయసహకారాలకు పోలీసులనుసంప్రదించాలనికోరారు.

## ఆకుపాటి నిర్వహించిన మెగాస్టార్ 70 వ జన్మదిన వేడుకలో పాల్గొన్న కర్ణాటక (ఆర్ పి ఫ్) మంజునాథ్ రాయల్




పామూరు, మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): బెంగుళూరు బి నారాయణ పురలోని జి.యం.ఆర్ పీజీ నందు ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ అధ్వర్యంలో పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి గారి 70 వ జన్మదిన వేడుకలలో ముఖ్య అధితిగా పాల్గొన్న కర్ణాటక (రాయల్ పీపుల్స్ ఫ్రంట్ ) అధ్యక్షులు మంజునాథ్ రాయల్ మరియు ప్రకాశం జిల్లా హ్యూమన్ రైట్స్ అద్యక్షులు మహేంద్ర, పాలపర్తి రాంబాబు తదితరులు ఆకుపాటి మిత్రులు పాల్గొన్నారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర 28వ మహాసభలు



ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్ ): ఏలూరు జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర 28వ మహాసభల సందర్భంగా ఈనెల 23 శనివారం నాడు ఒంగోలులో జరుగుతున్న మహా ప్రదర్శన మరియు బహిరంగ సభకు ఏలూరు జిల్లా నుండి సిపిఐ మరియు బికేఎంయు శ్రేణులు తరలి వెళ్తున్నట్లు సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, బి కే ఎం యు జిల్లా కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు తెలిపారు. సిపిఐ శత వార్షికోత్సవాలు జరుపుకుంటున్న నేపథ్యంలో పార్టీ రాష్ట్ర మహాసభలు ఒంగోలు నగరంలో ఆగస్టు 23 నుండి 25 వరకు జరుగుతున్నాయని వారు తెలిపారు. మహాసభల ప్రారంభ సందర్భంగా 23వ తేదీ శనివారం మధ్యాహ్నం 3 గంటలకు ఒంగోలు నగరంలో నెల్లూరు బస్ స్టాప్ నుండి మహా ప్రదర్శన జరుగుతుందని అనంతరం అద్దంకి బస్టాప్ వద్ద బహిరంగ సభ జరుగుతుందని వారు తెలిపారు. ఆగస్టు 24, 25 తేదీలలో ప్రతినిధుల సభ జరుగుతుందన్నారు. మహాసభలలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి పలు తీర్మానాలు చేయడం జరుగుతుందని, అలాగే ప్రజా సమస్యల పైన, భూ సమస్యల మీద తీర్మానాలు చేసి పోరాట కార్యక్రమాన్ని రూపొందించడం జరుగుతుందని కృష్ణ చైతన్య, వెంకటేశ్వరరావు తెలిపారు. ఏలూరు జిల్లా నుండి ప్రతినిధుల సభకు పార్టీ సభ్యత్వం ప్రాతిపదిక మీద మరియు రాష్ట్రస్థాయి ప్రజాసంఘాలకు జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న వారితో కలిపి 25 మంది ప్రతినిధులు పాల్గొంటున్నారని కృష్ణ చైతన్య, వెంకటేశ్వరరావు తెలిపారు.

## 25న ఉమ్మడి కృష్ణాజిల్లా జూనియర్ ఫెన్సింగ్ జట్ల ఎంపికలు



కృష్ణా జిల్లాస్పోర్ట్స్, ఆగస్ట్22 (శుభోదయం న్యూస్) : వీర్లపాడు మండలం పొన్నవరంలోని ఏకత్వ పాఠశాలలో అండర్ 17 బాల, బాలికల జిల్లా ఫెన్సింగ్ జట్ల ఎంపికలను నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి కృష్ణాజిల్లా ఫెన్సింగ్ సంఘ కార్యదర్శి నాగం సతీష్ బాబు శుక్రవారం తెలిపారు. ఈ పోటీలకు 31 డిసెంబర్ 2025 నాటికీ 17 సంవత్సరాల వయస్సు ఉన్న క్రీడాకారులు (ఫెన్సర్స్) మాత్రమే అర్హులని అన్నారు. ఈ ఎంపికలకు ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఆసక్తి గల క్రీడాకారులు ఎవరైనా జనవరి 1, 2009 న లేదా ఆ తర్వాత గాని 31డిసెంబర్ 2012 గాని ఆ తర్వాత జన్మించిన విద్యార్థులు, ఫెన్సింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వారి గుర్తింపు కార్డును కలిగి, వ్యక్తిగత ఫెన్సింగ్ క్రీడా పరికరాలతో ఎంపికలకు హాజరుకావాలని సతీష్ బాబు కోరారు. ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు ఆగస్టు 30వ తేదీన పశ్చిమగోదావరి జిల్లాలోని భీమవరం వెస్ట్ బెర్రీ పాఠశాల నందు జరగబోయే 11వ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఇంటర్ డిస్ట్రిక్ట్ అండర్ 17 బాల బాలికల ఫెన్సింగ్ పోటీలలో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఓబీసీ కార్యవర్గం విస్తృతస్థాయి స్థాయి సమావేశం



ఏలూరు జిల్లా ప్రతినిధి - ప్రసాద్ (శుభోదయం న్యూస్ ): ఏలూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా ఓబీసీ కార్యవర్గం విస్తృతస్థాయి సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఓబీసీ సెల్ చైర్మన్ సొంటి నాగరాజు పాల్గొన్నారు జిల్లా కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు రాజనాల రామ్మోహన్ రావు మరియు జిల్లా బీసీ సెల్ చైర్మన్ కట్ట నాగరాజ్ గౌడ్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది ఈ సందర్భంగా శొంఠి నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే దిశగా రాష్ట్ర పర్యటన లో భాగంగా ఏలూరు వచ్చానని ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి గ్రాఫ్ పెరిగిందని ఈ సమయంలోనే పార్టీలో వెనుకబడి వర్గాల నాయకులు కార్యకర్తలు కష్టపడి పనిచేసి పార్టీని విజయపథంలో నడిపించి రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో కేంద్రంలో అధికారం తీసుకొచ్చే విధంగా ఓబిసి లు గణనీయంగా పాత్ర పోషించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజనాల మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు కులాల పార్టీలుగా ఉన్నాయని ఒక పార్టీ ఒక కులానికి కట్టుబడి ఉన్నట్టుగా కనబడుతోందని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఈ బీసీలు అందరూ కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారులు రావాలని కోరుకుంటున్నారని మనందరం సమిష్టిగా కృషిచేసి ప్రజల్లోకి వెళ్లి సమస్యలు తెలుసుకుని స్థానికంగా అందరూ కలసి పోరాడి ప్రజల మనసులను గెలుచుకోవాలని ఆ విధంగా అందరూ ముందుకు పోవాలని ఆయన కోరారు ఈ సందర్భంగా ఈ సమావేశంలో దెందులూరు నియోజకవర్గం కోఆర్డినేటర్ ఆలపాటి నరసింహమూర్తి కైకలూరు నియోజకవర్గ కోఆర్డినేటర బొడ్డు నోబుల్ నూజివీడు నియోజకవర్గ కోఆర్డినేటర్ మరీదు కృష్ణ జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ దండుబోయిన చంద్రశేఖర్ ఏలూరు నగర కాంగ్రెస్ నాయకులు ప్రతాప్ సుబ్రహ్మణ్య శర్మ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి రాంప్రసాద్ కే ఎస్ ఎన్ మూర్తి పోలవరం కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డే రఘుబాబు శ్రీను శ్రీ సంజీవరావు పద్మనా రావు బీసీ సెల్ ఏలూరు చైర్మన్ బి వెంకటరమణ బీసీ నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరద ప్రాంతాల్లో పశువులకు ఎండుగడ్డి సహాయం




పోలవరం ప్రతినిధి, (శుభోదయం న్యూస్): కుక్కునూరు మండలంలోని గొమ్ముగూడెం, లచ్చిగూడెం గ్రామాలు మరియు వేలేరుపాడు మండలంలోని రేపకగొమ్ము, రుద్రమకోట, కోయిదా గ్రామాల్లో పశువులకు మేత కొరత తీవ్రంగా ఉందని రైతుల ఆవేదనను గమనించిన బౌ అండ్ యారో స్వచ్ఛంద సంస్థ కోశాధికారి మణికంఠ, పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ సాయిబుచ్చారావు తో కలసి జంపన కృష్ణంరాజు సిద్ధాపురం ఆకివీడు వారికి పరిస్థితి వివరించడం జరిగిందన్నారు. జంపన కృష్ణంరాజు స్పందించి ఆయన సోదరుడి కుమారుడు వరుణ్ వర్మ జన్మదినం సందర్భంగా ముందుకు వచ్చి పశువుల ఆకలి తీర్చే బంగారంల భావించే "ఎండుగడ్డి" రెండు లారీలు మండలాలకు పంపించడం జరిగిందన్నారు. దీనిని మండలంలో ఉన్న పశు సంవర్ధక శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామాల్లో పంపిణీ చేయడం జరుగుతుంది అని డాక్టర్ సాయి బుచ్చారావు అన్నారు. ఈ ఎండుగడ్డి పశుపోషకులకు ఎంతో ఉపశమనం కలిగిస్తోందని అన్నారు. అదేవిధంగా బౌ అండ్ యారో స్వచంద సంస్థ సభ్యులు స్థానికులు మరియు పశు సంరక్షకులు జంపన కృష్ణంరాజు సేవాభావాన్ని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. పశువులకు ఇలాంటి సహాయ కార్యక్రమాలు మరిన్ని చోటు చేసుకునేలా అందరూ ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్లు భవాని, వెటర్నరీ అసిస్టెంట్ రాజు, సిబ్బంది అశోక్, శ్రీను, మహేష్, నవ్య, దొరబాబు వేలేరుపాడు జనసేన పార్టీ మండల అధ్యక్షులు గణేశుల ఆదినారాయణ వేలేరుపాడు రెవెన్యూ సిబ్బంది, రైతులు బౌ అండ్ యారో టీం కోఆర్డినేటర్లు చిరంజీవి, కొవ్వాల క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు తంబళ్లపల్లె నియోజకవర్గంలో స్వచ్ఛ ఆంధ్ర ప్రోగ్రామ్



శుభోదయం న్యూస్, తంబళ్లపల్లె నియోజకవర్గం: ప్రజలకు మరియు కూటమి కార్యకర్తలకు నాయకులకు నమస్కారాలు. ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర ప్రోగ్రామ్ ను నియోజకవర్గంలో అధికారులతో పాటు కలసి జరపాలని తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశించటం జరిగింది. ఈ నెల అనగా 23-08-2025 ఉదయం 9 గంటలకు బి.కొత్తకోట టౌన్ నందు స్వచ్ఛ ఆంధ్ర ప్రోగ్రామ్ లో తంబళ్లపల్లె నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డితో పాటు మండల నాయకులు క్లస్టర్ ఇంచార్జీలు బూత్ ఇంచార్జీలు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు తప్పనిసరిగా పాల్గొనాలని కోరడమైనది.


## నీట్ పీజీ ప్రవేశ పరీక్షలో ప్రతిభ



గిద్దలూరు, శుభోదయం న్యూస్: గిద్దలూరు కి చెందిన భూతరాజు వెంకటేశ్వర్లు, పద్మ దంపతుల కుమారుడు భూతరాజు వెంకట అభిషేక్ నీట్ పీజీ ప్రవేశ పరీక్షలో ప్రతిభ చాటారు. .575 మార్కులు సాధించి జాతీయ స్థాయిలో 6351 ర్యాంక్ సాధించారు. గుంటూరు ప్రభుత్వ వైద్యశాల యందు ఎంబిబిఎస్ పూర్తి చేశారు. .వృత్తి రీత్యా తండ్రి ప్రభుత్వ ఉపాధ్యాయులు కావడం, చిన్నప్పటినుండి క్రమశిక్షణతో,కష్టపడి బాగా చదివేవాడు. .జాతీయ స్థాయిలో ర్యాంకు రావడం పట్ల ప్రిన్సిపాల్ చందలూరి శ్రీధర్, ప్రభుత్వ ఉపాధ్యాయులు చందలూరి శ్రీనివాసులు , రాఘవ్ , కల్లగుంట్ల వెంకట్రావు , దేవలూటి శంకర్ , బొప్పరాజు శ్రీనివాసరావు, కాశీరావు రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయులు .మాదాసు రంగనాయకులు , నల్లబోతుల శ్రీనివాసరావు, పేరూరి వెంకటేశ్వర్లు, బాలయ్య, టి.పి వెంకటేశ్వర్లు , లెక్చరర్ అల్లూరయ్య , తదితర ఉపాధ్యాయ బృందం అభిషేక్ నీ అభినందించారు. .భవిష్యత్తులో మంచి స్పెషలిస్ట్ డాక్టర్ గా, పేదవారికి వైద్యం అందిస్తూ, మన పశ్చిమ ప్రకాశానికి మంచి పేరు తీసుకురావాలని అభిషేక్ కు సూచించారు.

## యూరియాతో లింకు చేసి ఫర్టిలైజర్ డీలర్లు మందులు అమ్మరాదు

### ఫర్టిలైజర్ డీలర్లకు షో కాజ్ నోటీసులు జారీ



రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 22:- మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక ఆదేశాల అనుసారం శుక్రవారం రోజు పలు ఎరువుల దుకాణాలను తనిఖీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఇన్చార్జి వ్యవసాయ సహాయ సంచాలకులు రాజ్ నారాయణ మాట్లాడుతూ ఎరువుల నియంత్రణ చట్టం 1985 చట్టం ప్రకారం ఫర్టిలైజర్ డీలర్లు ఎవరు యూరియాతో లింకు చేసి ఇతర మందులను రైతులకు బలవంతంగా అమ్మకూడదని ఆదేశించారు.నిన్న జిల్లా ఉన్నతాధికారులకు అందిన ఫిర్యాదు మేరకు మన రైతు బజార్,మన గ్రోమోర్ సెంటర్, అగ్రోస్ రైతు సేవ కేంద్ర నిర్వాహకులకు షోకాస్ నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు.మూడు రోజుల్లో వారి సమాధానం ఆధారంగా ఉన్నతాధికారులకు నివేదిక పంపి ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం తదుపరి చర్యల కోసం ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.రామాయంపేట మండల వ్యాప్తంగా యూరియా 2500 మెట్రిక్ టన్ను ఈ సీజన్ కు అవసరం కాగా ఇప్పటివరకు 1853 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు ఇవ్వడం జరిగిందన్నారు.ఇంకా కావాల్సిన 700 మెట్రిక్ టన్నుల యూరియా కోసం ఎప్పటికప్పుడు జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక పంపి యూరియా వచ్చే విధంగా పకడ్బందీగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈరోజు రామాయంపేట,ప్రగతి ధర్మారం, రాయలపూర్ గ్రామాల్లో సుమారుగా 55 టన్నుల యూరియాను రైతులకు సరఫరా చేయడం జరిగిందన్నారు.

# డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించిన మున్సిపాలిటీ అధికారులు



రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 22:- మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని గొల్పర్తి గ్రామం ఏడో వార్డులో మున్సిపల్ కమిషనర్ దేవేందర్ ఆధ్వర్యంలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని శుక్రవారం నాడు నిర్వహించారు.గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులు,మున్సిపాలిటీ సానిటరీ సిబ్బందిచే వీధులలో ప్రధాన రహదారులలో దోమల నివారణ కోసం గడ్డిని కత్తిరించి మురుగు కాలువలను శుభ్రం చేయడం జరిగింది.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎం దేవేందర్ మాట్లాడుతూ ప్రజలకు దోమల వల్ల వచ్చే వ్యాధులు,ముఖ్యంగా మలేరియా,డెంగ్యూ వంటి జ్వరాలు,ఇతర అనారోగ్య సమస్యలు వస్తున్న కారణంగా గ్రామంలో ప్రజలకు ఇంటింటికి వెళ్లి పారిశుద్ధ్యం పై అవగాహన కల్పించడం జరిగిందన్నారు.ప్రజలు నివసించే ఇండ్ల మధ్యలో ఉన్న మురుగు కాలువలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు.మురికి నీరు, నిల్వ ఉన్న నీటిని తొలగించడం ద్వారా దోమల నిర్మూలించడం జరుగుతుందన్నారు.



మున్సిపల్ అధికారులు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకోవటానికి డ్రైడే ఫ్రైడే కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.క్లీన్ ఎన్విరాన్మెంట్ కోసం,దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ప్రతీ శుక్రవారం ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.ప్రజలు ముఖ్యంగా ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని తమ ఇంటి చుట్టూ ప్రతి ఒక్కరు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ సైదయ్య,సానిటరీ ఇన్స్పెక్టర్ జవాన్ శంకర్, పీహెచ్వీ వర్కర్లు పి ప్రవీణ్ జి.రమేష్, వార్డు ఆఫీసర్లు పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# సుంకిశాల గ్రామంలో పనుల జాతర కార్యక్రమం విజయవంతం




వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో పనుల జాతర కార్యక్రమన్ని గ్రామ సెక్రెటరీ రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడంజరిగింది.ఈ కార్యక్రమంలో మత్స్యగిరి గుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం డైరెక్టర్ జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈతాప రాములు,చెరుకు శివయ్య గౌడ్ మాజీ సర్పంచ్ మొగిలిపాక నరసింహ,గ్రామ పెద్దలు,తుమ్మల సత్తిరెడ్డి కొండే కిష్టయ్య రాచమల్ల శంకరయ్య పోలేపల్లి బాలకృష్ణ మొగిలి పాక ఎల్ల స్వామి,ఎడవెల్లి రాములు ఫీల్డ్ అసిస్టెంట్ జంగయ్య అంగన్వాడి టీచర్ కలమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# భీమలింగం కాల్వపై నూతన బ్రిడ్జి సైడ్ గోడల నిర్మాణాన్ని చేపట్టాలి

-ఎండి జహంగీర్

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డిమాండ్



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలోని సాయి నగర్ కాలనీ మీదుగా వెలుతున్న భీమ లింగం కాల్వపై నూతన బ్రిడ్జిలను,ఇరువైపులా గోడలను వెంటనే నిర్మాణం చేసి ప్రజల ప్రాణాలు ఎలాంటి ప్రమాదం జరగకముందే ప్రభుత్వం అధికారులు వెంటనే స్పందించాలని అదేవిధంగా సాయి నగర్ కాలనీ నుండి మార్కెట్ యార్డు చివరి వరకు కాల్వకి ఇరువైపులా గోడలను నియమించాలని కాలువలో పేరుకుపోయిన గుర్రపుడెక్కాకును వెంటనే తొలగించాలని భీమ లింగం కాల్వ కల్వర్టులను స్థానిక ఎమ్మెల్యే వెంటనే సందర్శించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్ డిమాండ్ చేశారు.శుక్రవారం సిపిఎం జిల్లా కమిటీ చేపట్టిన పోరుబాటలో భాగంగా స్థానిక సాయి నగర్ కాలనీ మీదుగా వెళుతున్న భీమ లింగం కాల్వ కల్వర్టులను సిపిఎం పట్టణ మండల కమిటీ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో భీమ లింగం కాల్వ కల్వర్టులపై నూతన బ్రిడ్జిలను, సైడ్ గోడలనునిర్మించడానికి 5కోట్ల నిధులు కేటాయించి కేవలం ఒకవైపు మాత్రమే గోడను కొద్దిమేరకు నిర్మించి వదిలేసారని మరొకవైపు ఇరువైపులా గోడ లేకపోవడంతో స్థానిక మార్కెట్ యార్డు ప్రహరీ గోడ కు తాకుతూ భీమలింగం కాలువ నీళ్ళు వెళ్లడం వల్ల ప్రహరీ గోడ కూలిపోయే ప్రమాదం ఉందని బ్రిడ్జిలు పురాతనం కావడంతో ఎప్పుడు కూలిపోతాయో తెలియని పరిస్థితులు ఉన్నాయని మరొకవైపు ఈ బ్రిడ్జిలపై సైడ్ గోడలు లేకపోవడం వల్ల అధిక వర్షాలు వచ్చినప్పుడు నీటి ప్రవాహం కనిపియ్యకపోవడం వల్ల ప్రజల ప్రాణాలు ప్రమాదంలో ఉన్నాయన్నారు, ఈ విషయంలో ఇరిగేషన్ శాఖ అధికారుల తీవ్రమైన నిర్లక్ష్యం కొనసాగుతుందని ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని వెంటనే అధికారులు స్పందించి గోడల నిర్మాణానికి నిధులు కేటాయించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు స్థానికులుగా ఉన్న భువనగిరి శాసనసభ్యులు వెంటనే ఈ కాలువను పరిశీలించాలని కాలువలో పేరుకుపోయిన గుర్రపు డెక్క ఆకును తొలగించేందుకు ఇరువైపులా గోడల నిర్మాణం చేసేందుకు నూతన బ్రిడ్జిల నిర్మాణానికి నిధులు కేటాయించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూర శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ,మండల నాయకులు చీర్క శ్రీశైలం రెడ్డి,పట్టణ నాయకులు కొండూరు సత్తయ్య,వేముల లక్ష్మయ్య,శీలం ఇందిర, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి 930టి రోడ్డు విస్తరణ లోపాలపై చర్యలు తీసుకోవాలి

**భీమలింగం కాల్వ ద్వారా చివరి వరకు సాగునీరు అందించాలి... సిపిఐ**



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి శుక్రవారం సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్ వినతిపత్రం అందజేసి ఈ సందర్భంగా మాట్లాడారు,మండలంలోని జాతీయ రహదారి 930టి కి వలిగొండ నుండి తొర్రూరు వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులలో నాణ్యత లేకుండా రోడ్డు పనులు జరుగుతున్నాయి, డ్రైనేజీ,రోడ్డుకు ఇరువైపుల ఉన్న బావులకు సైడ్ వాళ్ళు లేనందున ప్రమాదాలకు అంచున ఉన్నాయి,అలాగే గ్రామాలలో రోడ్డుకు ఇరువైపులా జాలీలు నిర్మించడం వల్ల గ్రామాలలోని ప్రజలకు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే హై బ్రిడ్జిలు ఏర్పాటు చేయించేలా, నాణ్యత లోపాల పైన ప్రభుత్వం వి.డి.బి కన్స్ట్రక్షన్ పైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులను కోరారు.ప్రధానంగా భీమలింగం కాల్వ గత 30 సంవత్సరాలుగా అనేక సమస్యలతోనే పూర్తికాలేక చివరి వరకు సాగునీరు అందడం లేదు, వెంటనే యుద్ధ ప్రాతిపదికన భీమలింగం మరమ్మతులు చేపట్టి షట్టర్లు,సిసి నిర్మాణం చేపట్టి చివరివరకి సాగునీరు అందించి ఈ ప్రాంత రైతంగాన్ని ఆదుకోవాలని కోరారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



తెలంగాణ స్టేట్ బ్యూరో కడిదల రామారావు (శుభోదయం న్యూస్): శుక్రవార పనుల ప్రారంభోత్సవం కొత్తగా ప్రారంభించే పనులకు భూమిపూజ కార్యక్రమం లో బాగంగా పరకాల మండలం నాగారం గ్రామంలో అంగన్వాడి భవనంకు శంకుస్థాపన,అలియాబాద్ గ్రామంలో గ్రామపంచాయతీ భవనంకు శంకుస్థాపన, పోచారం గ్రామంలో అంగన్వాడి భవనంకు పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం పోచారం గ్రామంలో విద్యార్థులకు బ్యాగులు బూట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పనుల జాతర పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి అయినవి, శాంక్షన్ అయిన పనుల, ప్రారంభం కానివి వాటికి శంకుస్థాపన చేసే కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. గ్రామాల్లో వైద్యపరంగా, వ్యవసాయ పరంగా అన్ని కార్యక్రమాలు చేపట్టామన్నారు.గత పాలకుల దోపిడితో అధిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ అప్పుల రాష్ట్రంగా మారి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దిగజార్చారని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మాటలకు



పరిమితం కాకుండా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని సర్దుబాటు చేసుకుంటూ అంచలవారిగా ప్రాధాన్యత క్రమంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నదని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలలో అభివృద్ధి చేయడంతో పాటు వసతి గృహాల లో చదువుతున్న విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని వసతులను కల్పించడం జరుగుతుందని,కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించేందుకు పేద విద్యార్థులకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేసి ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.

# హైదరాబాద్ బోయిన్ పల్లిలో జుపిటర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ (జెమ్) తొలి షోరూం ప్రారంభం



తెలంగాణా స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్),ఆగస్టు 22: "హైదరాబాద్ షోరూమ్ ప్రారంభం జుపిటర్ ఎలక్ట్రిక్ మొబిలిటీకి కొత్త మైలురాయి అని జుపిటర్ గ్రూపు మేనేజింగ్ డైరెక్టర్ వివేక్ లోహియా అన్నారు.శుక్రవారం బోయిన్ పల్లి లో జూపిటర్ వాగన్ లిమిటెడ్ ఎలక్ట్రిక్ కమర్షియల్ వాహన విభాగం జుపిటర్ ఎలక్టిక్ మొబిలిటీ ప్రైవేటు లిమిటెడ్ జెమ్ షో రూం ను జుపిటర్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ వివేక్ లోహియా, ఆర్వేన్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు సురేష్ బాబు, జెమ్ లీడర్షిప్ టీం సీఈఓ కార్తీక్ హజాలా కలిసి ప్రారంభించారు.అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ..మార్కెట్ లో మా ఫ్లాగ్‌షిప్ వాహనం జెమ్ తేజ్, మధ్య మరియు చివరి మైల్ డెలివరీ అవసరాలను తీర్చగలదని, అధిక పెలోడ్ సామర్థ్యం, ఫాస్ట్ చార్జింగ్, టెలిమాటిక్స్ ఫీచర్లు మరియు తక్కువ ఆపరేటింగ్ ఖర్చులతో వ్యాపారదారులకు ఆకర్షణీయమైన పరిష్కారం అందిస్తుందనీ తెలిపారు. అదే విధంగా భారతదేశ నగరాల వేగవంతమైన వృద్ధి కోసం సమర్థవంతమైన, ఆర్థికంగా లాభదాయకమైన ఈ-మొబిలిటీ పరిష్కారాలను అందించడానికి కట్టుబడ్డాం."అని పేర్కొన్నారు. దీర్ఘకాల వ్యూహంలో, జెమ్ ఈవి విలువ చైన్‌లో పెట్టుబడులు పెంచుతూ, చార్జింగ్ నెట్‌వర్క్, ఫైనాన్సింగ్ పరిష్కారాలు, ఆఫ్టర్-సేల్స్ సపోర్ట్ నిర్మిస్తోంది. జెమ్ ఉడాన్ ప్రోగ్రామ్ ద్వారా డ్రైవర్లు మరియు యజమానులు వ్యాపార సహాయం పొందతారు హైదరాబాద్ ప్రారంభంతో, జెమ్ తన కస్టమర్-కేంద్రిత సేవా నెట్‌వర్క్‌ను బలపరిచే సరికి, తెలంగాణలో మరియు ఇతర ప్రాంతాల్లో మార్కెట్లో లోతైన ప్రవేశానికి పునాది వేసుకుంటోందన్నారు. ఇతర కీలక నగరాల విస్తరణలో అహ్మదాబాద్, చెన్నై, ఢిల్లీ, కోలకతా, ముంబై, పూణె మరియు త్రివనంతపురం ఉన్నాయినీ వెల్లడించారు.



# తాడ్బండ్ చౌరస్తాలో కబీర మొబిలిటీ ఎలక్ట్రిక్ వాహన షో రూం ప్రారంభం

తెలంగాణా స్టేట్ బ్యూరో, దొ మ్మటి శివకుమార్ (శుభోదయం న్యూస్),ఆగస్టు 22: ప్రజలు పెట్రోల్ భారంతో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఎలక్ట్రానిక్ చార్జింగ్ వాహనాలు ఎంతో సులభతరమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.శుక్రవారం బోయిన్పల్లిలోని తాడ్బండ్ చౌరస్తాలో కబిర మొబిలిటీ ఎలక్ట్రిక్ వాహన షో రూం ను నిర్వాహకులు కిరణ్,యేసు రాజుతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, బోర్డు మాజీ సభ్యుడు పాండు యాదవ్,సీనియర్ నాయకుడు గజ్జెల నాగేష్, టియన్ శ్రీనివాస్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# లోతుకుంట ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహంలో వార్డెన్ పోస్ట్ భర్తీ చేయాలి

## హాస్టల్లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

## ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):వలిగొండ ఆదర్శ పాఠశాలల్లోని బాలికల వసతి గృహాన్ని ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ హాస్టల్లో ఉన్న సమస్యలను వెంటనే,పరిష్కరించాలన్నారు,హాస్టల్లో వార్డెన్ లేక సమస్యలు చెప్పుకోవడానికి ఎస్ ఓ రాక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదేవిధంగా హాస్టల్లో కరెంటు సౌకర్యం లేక చీకట్లో ఉండాల్సిన పరిస్థితి ఎదురవుతున్నాయి అన్నారు.మండలంలో ఉన్న మండల అధికారులు పర్యటనకు వస్తావున్నారు, పోతావున్నారు కానీ సమస్యలు మాత్రం అలాగే మిగిలిపోయిన పరిస్థితి ఉందన్నారు, హాస్టల్లో కనీసం మిక్సీ గ్రైండర్ వాటర్ సౌకర్యం చుట్టూ పక్కల పరిశుభ్రత లేకుండా అక్కడ ఉండాల్సిన కేర్ లేకుండా నానా రకాలుగా విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు వలిగొండ మోడల్ స్కూల్ ను గాలికి వదిలేసిన పరిస్థితి ఉందన్నారు, బాధ్యులుగా ఉన్న ఎస్ఓ హాస్టల్ కి వచ్చిన దుస్థితి లేదన్నారు,గత సంవత్సరంలో వచ్చిన విద్యార్థులు ఈ సంవత్సరంలో వచ్చిన విద్యార్థులు ఇప్పటికి ఎవరు ఒక్కసారి ఎస్ ఓ ను చూసిన పాపమే లేదన్నారు వెంటనే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని వలిగొండ లోతుకుంట హాస్టల్ సందర్శించాలన్నారు, హాస్టల్ సంరక్షణలో నిర్లక్ష్యం వాయిస్తా ఉన్న ఎస్ఓపై చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు మైసొల్ల నరేందర్,నాయకులు సాయి వినయ్ ఫాతిమా భవాని చందు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్కు వినతి పత్రం అందచేస్తున్న భాజపా శ్రేణులు.



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఈరోజు బీర్కూర్ మండలంలో ప్రతి గ్రామాల్లో స్థానికంగా ఉన్న, రోడ్లులు, డ్రైనేజీ , వీధి దీపాలు,బస్టాండ్ ,మురికి కాలువలు ,త్రాగునీటి సమస్యల గురించి తాసిల్దార్ గారికి వినపత్రం ఇవ్వడం జరిగింది ఈ యొక్క సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మార్వో గారిని కోరడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు నాగేల్ల సాయికిరణ్ మండల ప్రధాన కార్యదర్శి యోగేశ్వర్ మండల ఉపాధ్యక్షులు వడ్ల బసవరాజ్ ,హనుమాన్లు బిజెపి సీనియర్ నాయకులు బీరుగొండ , సాయిబాబా ,కార్యకర్తలు, ఉప్పు శ్రీనివాస్, ప్రవీణ్ ,విట్టల్ తదితరులు పాల్గొన్నారు

# పారిశుధ్య కార్మికులు సన్మాన కార్యక్రమం.



బీర్కూర్,మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):బీర్కూర్ మండలంలోని బరంగేడ్గి గ్రామంలో పనుల జాతరలో భాగంగా ఇంకుడుగుంత భూమి పూజ కార్యక్రమాన్ని స్పెషల్ ఆఫీసర్ మారుతీ ప్రారంభించారు.అంనతరం పంచాయతీ పారిశ్యుధ్య కార్మికులకు సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో సేక్రేట్రి గురునాథ్,నాయకులు గోండ్ల శ్రీనివాస్, గోండ్ల రాజు,పసుపుల రమేష్,కుమ్మరి గంగారాం,నాచారం రాములు,వీరప్ప,అనిల్,శ్రీనివాస్,లాలయ్య,భూమయ్య,నాగేల్ల సాయికుమార్, గంగోండ పాల్గొన్నారు.

# నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ అరుణశ్రీ ని డివిజన్ ప్రజల పక్షాన శాలువాతో సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మడిపెల్లి మల్లేష్



రామగుండం మండలం, రిపోర్టర్- (శుభోదయం న్యూస్): రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఒకటవ డివిజన్ పీకే రామయ్య కాలనీలో గత పది సంవత్సరాల నుండి ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేక రోడ్లు డ్రైనేజీ లేక పీకే రామయ్య కాలనీ మరియు ఇందిరమ్మ కాలనీ ప్రజలు పడుతున్న ఇబ్బందినీ తెలుసుకున్న రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఒకటో డివిజన్ లో రోడ్లు డ్రైనేజీలు వీధిలైట్లు మరియు ఐమాక్స్ లైట్లు వెంటనే ఏర్పాటు చేయాలని మున్సిపల్ కార్పొరేషన్ ఇంచార్జి కమిషనర్ అరుణ శ్రీ కి ఆదేశాల ఇవ్వడంతో ఇందిరమ్మ కాలనీలో నూతన విద్యుత్ స్తంభాలు వీధిలైట్లు రోడ్లు,పికె రామయ్య కాలని లో రోడ్లు మరియు ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయడంలో ఎంతగానో కృషి చేసిన రామగుండం కార్పొరేషన్ ఇంచార్జి కమిషనర్ అరుణశ్రీ ని డివిజన్ ప్రజలందరి తరఫున కాంగ్రెస్ పార్టీ ఒకటో డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ శుక్రవారం రోజున మున్సిపల్ కార్యాలయంలో శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఒకటవ డివిజన్ సోషల్ మీడియా ఇన్చార్జి గుర్రాల మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని స్ఫూర్తి ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం ఏర్పాటు

**కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రి సౌజన్యంతో**




గోదావరిఖని టౌన్, రిపోర్టర్- (శుభోదయం న్యూస్):లైన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని స్ఫూర్తి ఆధ్వర్యంలో కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రి సౌజన్యంతో స్థానిక అశోక్ నగర్ లోని సగర ఉప్పర సంఘ భవనంలో ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం ఏర్పాటు చేసి 120 మంది కంటి పరీక్షలు నిర్వహించగా 42 మందిని కంటి ఆపరేషన్ నిమిత్తం రేకుర్తి కంటి ఆసుపత్రికి పంపించడం జరిగింది మిగతా వారిని బిపి షుగర్ ఇతరత్రా వ్యాధుల కారణాలవల్ల వారిని పంపించలేకపోయాము, వారిని తర్వాత క్యాంపులో పంపించడం జరుగుతుంది . ఇట్టి కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని స్ఫూర్తి అధ్యక్షులు మామిడిపల్లి శ్రీధర్ సెక్రెటరీ కొల్లూరి



విజేందర్ కోశాధికారి కొలిపాక సతీష్ రీజనల్ చైర్మన్ కజాంపురం రాజేందర్,జోన్ చైర్మన్ నార్ల ప్రసాద్, పోలంపల్లి గంగరాజు గాట్ శేగంటి నరేష్, ఐ విజన్ కోఆర్డినేటర్ గోపాల్ రావు సభ్యులు పోలంపల్లి గంగరాజు, బొల్లి రవికుమార్ రెడ్డి రవీందర్ రెడ్డి చింతల సతీష్ , రమణారావు కన్నూరి కృష్ణమూర్తి, జనార్దన్ గౌడ్, మల్లికార్జున్, పల్లెర్ల ప్రసాద్ గుంత వినోద్, సగర ఉప్పర సంఘం అధ్యక్షులు కనుకుల ముండయ్య,కజాంపురం విద్యాసాగర్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ ఫోటో జర్నలిస్ట్ గూడూరి శ్యాంసుందర్ కు ఘన సన్మానం

**పెద్దపల్లి జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో**




గోదావరిఖని టౌన్, రిపోర్టర్- (శుభోదయం న్యూస్):పెద్దపల్లి నందన గార్డెన్ లో శుక్రవారం రోజున పెద్దపల్లి జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు భాగంగా శుక్రవారం రోజున సీనియర్ ఫోటోగ్రాఫర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఫోటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే హుస్సేన్ వారి చేతుల మీదుగా గూడూరి శ్యాం సుందర్ కు శాలువాతో మెమొంటతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు లడే రవి భీముడి మాధవరెడ్డి, పోతు పెద్ది రాజేష్ రెడ్డి, మహిమల కేదార్ రెడ్డి, పల్లెర్ల ఉదయ్ గౌడ్, తుమ్మ చందు, అప్పసు రామన్న పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇర్ఫాన్ జిల్లా కోశాధికారి అల్లం సతీష్ కుమార్ అలాగే పెద్దపల్లి గోదావరిఖని రామగుండం మంచిర్యాల్ నుండి అధిక సంఖ్యలో ఫోటోగ్రాఫర్స్ పాల్గొనడం జరిగింది.

# అభివృద్ధికి మారుపేరు మంత్రి సీతక్క

## జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ మెంబర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి

## శుభోదయం న్యూస్, మంగపేట మండల రిపోర్టార్ - తులసి : ఘనంగా పనుల జాతర ప్రారంభం



అభివృద్ధికి మారుపేరు మంత్రి సీతక్క అని, సీతక్క సారథ్యంలో ములుగు జిల్లా అభివృద్ధి పథంలో పయనిస్తుందని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ కమిటీ మెంబర్ మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు శుక్రవారం మండల పరిధిలోని అకినేపల్లి మల్లారం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో " పనుల జాతర 2025 " కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం అనేక అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు మంత్రి సీతక్క ముందు చూపుతో ములుగు జిల్లాలో ప్రతి గ్రామానికి అభివృద్ధి పనులను ప్రతిపాదించి మంజూరు చేస్తున్నారని తెలిపారు సీతక్క చొరవతో పల్లెల్లో అభివృద్ధి వెలుగులు కనిపిస్తున్నాయని అన్నారు గ్రామాలలోని సన్న చిన్న కారు రైతులు మేకలు గొర్రెల పెంపకం చేసేవారు జాతీయ ఉపాధి హామీ పథకం కింద షెడ్లు నిర్మించుకోవాలని సూచించారు వ్యవసాయ పొలాల్లో నూతన రహదారుల నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించాలని గ్రామపంచాయతీ సిబ్బందికి ఆయన దిశ నిర్దేశం చేశారు విజయవంతంగా వంద రోజులు ఉపాధి హామీ మట్టి పని పూర్తి చేసిన జాబు కార్డు కార్మికులను సాంబశివరెడ్డి అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఇంకుడు గుంతల నిర్మాణాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఆమని సిబ్బంది చెట్టుపల్లి వెంకటేశ్వర్లు మలబంటి ఆనందం సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి నాగిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ధూళిపాల బాలకృష్ణ ములుగు మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్కీ వెంకన్న కాంగ్రెస్ నాయకులు కటుకూరు శేషయ్య కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు షేక్ మోయునుద్దీన్ కాంగ్రెస్ నాయకులు చెట్టుపల్లి రాజు అంగన్వాడి సిబ్బంది మేరీ పద్మ సరళ ఐకెపీ సిబ్బంది కటుకూరి శ్రీదేవి ఈ జి యస్ సిబ్బంది మస్తాన్ పెస మొబలైజర్ డబ్బుల ముత్యాలరావు ఆశా వర్కర్ పర్శక కృష్ణవేణి స్థానిక గ్రామ ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో అదుపు లేకుండా ఇసుక లారీలు రోడ్లపై వాహనదారులు, ప్రజలు భయాందోళన



శుభోదయం న్యూస్, మంగపేట మండల రిపోర్టర్ - తులసి : మంగపేట మండల అధ్యక్షులురావుల జానకి రావు నేతృత్వంలో, భారతీయ జనతాపార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక ఎమ్మార్వో వినతి పత్రం సమర్పించారు ములుగు జిల్లాలో, ముఖ్యంగా మంగపేట మండల కేంద్రంలో వందలాది ఇసుక లారీలు రోడ్లపై తిరుగుతూ వాహనదారులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ లారీల పైన పట్టాలు కట్టకపోవడం వల్ల వెనుక నుంచి వచ్చే వాహనాల వాహనదారుల కళ్లలో ఇసుక రేణువులు పడుతూ నిత్యం ఆక్సిడెంట్లు జరుగుతున్నాయి. పాదాచారులు సురక్షితంగా రోడ్లను ఉపయోగించలేక, భయంతో వణుకుతున్నారు. ఈ పరిస్థితులు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో, అడ్డు, అదుపు లేకుండా కొనసాగుతున్నాయని బిజెపి నేతలు కార్యకర్తలు అన్నారు. ఇలాంటి ఇసుక లారీల వల్ల ప్రజలకు, వాహనదారులకు కలిగే భీభత్సాన్ని గుర్తుచేసి, వెంటనే లారీలను నియంత్రించి, సరైన పార్కింగ్‌లో ఉంచేటట్టు, రోడ్ల భద్రతను, ప్రజలకు సౌకర్యాన్ని కల్పించేటట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బొల్లికొండ సాంబయ్య, నిడదవోలు శ్రీనివాస్,ఉపాధ్యక్షులు రామగాని నరేందర్ కార్యదర్శులు రోహిత్ కుమార్, కావిరి సునీల్, సోషల్ మీడియా ఇంచార్జ్ ఎంబటి నవీన్, సీనియర్ నాయకులు కున్నం వెంకట్ రెడ్డి,రామటెంకి సమ్మయ్య, గోపాల్ జిల్లా బీజేవైఎం కార్యదర్శి కట్టుకోజు ప్రశాంత్, బూత్ అధ్యక్షులు ఈర్ల మధుసూదన్, బడే జగన్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధికి పెద్దపీట ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



రేగొండ, మండల రిపోర్టర్ మంతెన సురేష్ (శుభోదయం న్యూస్) : రేగొండ మండలం గడిపల్లి గ్రామంలో ప్రజా పాలనలో ప్రజా ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ది పనులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందని కొనసాగుతోందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో అంగన్వాడి కేంద్రం, ఇంకుడు గుంత నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చిన్నారులు పుష్పం గుచ్చం అందచేసి స్వాగతం పలికారు. అనంతరం మాట్లాడుతూ మండలంలో సుమారు 305పనులను ప్రారంభించామని అన్నారు. వర్షా కాలంలో ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. పరిసరాల్లో నీటి నిల్వ లేకుండా చూడాలని దొమలతో మలేరియా, వైరల్, డెంగ్యూ వ్యాధులు ప్రభలే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. పరిశుభ్రత బాధ్యతగా తీసుకోవాలని కోరారు. నియోజకవర్గంలో రైతులకు ఇబ్బంది లేకుండా ఆయకట్టు వరకు గ్రావెల్ రోడ్లు నిర్మిస్తున్నమన్నారు. గ్రామాలు, మండలాలను కనెక్ట్ చేసే రోడ్లు డబుల్ రోడ్లుగా, నాలుగు లైన్ ల రోడ్లు గా విస్తరణ చేపడతామని అన్నారు వేణుగోపాలస్వామి ఆలయ అభివృద్ధి పనులు అభినందించిన ఎమ్మెల్యే ఆలయానికి సీసీరోడ్డు, పోచమ్మ గుడి పునర్నిర్మాణానికి హామీ మండల కేంద్రంలో అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన అనంతరం వేణుగోపాల స్వామి ఆలయ ఆర్చ్ నిర్మాణాన్ని పరిశీలించి శిల్పుల పని విదానాన్ని అభినందించారు. శిల్పులతో మాట్లాడి ఆలయ పనుల గురించి అడిగి



తెలుసుకొని దాత సీతా రాం రెడ్డి చేస్తున్న కృషిని అభినందించారు. వేణుగోపాల స్వామి ఆలయానికి సీసీ రోడ్డు నిర్మాణానికి అంచనా రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే పోచమ్మ గుడిని సందర్శించి గుడి పునర్నిర్మాణానికి 10లక్షలు రూపాయలు మంజూరు చేస్తున్నానని అన్నారు. పరిసరాల్లో సెంట్రల్ లైటింగ్ కూడా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. మరోసారి ఆలయాలను సందర్శించి వాటి అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్వేత, ఎంపీడీవో వేంకటేశ్వర రావు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, పాక్స్ చైర్మన్ విజ్ఞాన్ రావు, రేగొండ టౌన్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు ఎడ్ల మల్లారెడ్డి, సీనియర్ నాయకులు బాబురావు, పున్నం రవి, నాయకులు మేకల భిక్షపతి, శంకరయ్య, కోలేపాక సాంబయ్య, రఘు, రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామీజీకి ఆహ్వానం

### ఈనెల 30న వనపర్తి జిల్లా కేంద్రంలో అక్షయ్ రికార్డింగ్ స్టూడియో ప్రారంభం




తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్) ఆగస్ట్ 22: ఈనెల 30న వనపర్తి జిల్లా కేంద్రంలో అక్షయ్ రికార్డింగ్ స్టూడియోను ప్రారంభిస్తున్నామని, ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరుకావాలని, అంబత్రేయ క్షేత్రం పీఠాధిపతి డాక్టర్ శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామీజీకి, అక్షయ్ రికార్డింగ్ స్టూడియో అధినేత మీసాల రామన్న ఆహ్వానం పత్రికను అందజేశారు. నారాయణపేట జిల్లా బిజ్వారం గ్రామంలోని అంబత్రేయ క్షేత్రంలోని ఈ యొక్క కార్యక్రమానికి స్వామీజీ హాజరవుతానని మీసాల రామన్న తెలిపారు. ఈ సందర్భంగా మీసాల రామన్న మాట్లాడుతూ... అంతరించిపోతున్న కలలు, ప్రస్తుత సమాజంలో జరుగుతున్న యూట్యూబ్ వీడియోస్, వివిధ రకాల సాంగ్స్, వనపర్తి జిల్లా, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా చుట్టుపక్కల ప్రాంతాల వారికి అందుబాటులో, అక్షయ్ రికార్డింగ్ స్టూడియోను వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రారంభిస్తున్నామని తెలిపారు.

## సమస్యలు పరిష్కారమయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుంది

### మక్కల నర్సింగ్ రావు, మేడ్చల్ మల్కాజ్ గిరి బిజెపి పార్టీ సీనియర్ నాయకులు



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్) ఆగస్ట్ 22: సమస్యలు పరిష్కారం అయ్యేవరకు తమ పోరాటం ఆగదని, అక్రమ అరెస్టులకు భయపడమని, మేడ్చల్ మల్కాజ్ గిరి బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు మక్కల నర్సింగ్ రావు అన్నారు. బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు పిలుపు మేరకు సచివాలయ ముట్టడి చేపట్టారు. కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తల్లాప్రగడ మహేష్ ఆధ్వర్యంలో చేపట్టిన ముట్టడి కార్యక్రమంలో, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా నాయకులు సత్యమూర్తి, వేణుగోపాల్ రెడ్డి, జగదీష్ బాబు, మక్కల నర్సింగ్ రావు, మరియు ఇతర జిల్లాల నాయకులు సరూర్ నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి, బిజెపి నాయకలను అరెస్టు చేసి నాంపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా మక్కల నర్సింగ్ రావు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల గ్రేటర్ హైదరాబాద్ లో వీధి దీపాల సమస్య మరియు రోడ్లు, విద్యుత్ తీగల ద్వారా ప్రమాదకరమైన పరిస్థితి, డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి సమస్యలు, ఆలయాల పైన



దాడులు మరియు ఇతరత్ర సమస్యల పైన ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తుందని సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. అరెస్టులతో తమ ఉద్యమాన్ని ఆపలేరని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అన్ని సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు భవిష్యత్తు కార్యచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు.

# 9 కోట్లతో అభివృద్ధి పనులను ప్రారంభించిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్



రామగుండం మండలం, రిపోర్టర్- (శుభోదయం న్యూస్): రామగుండం నియోజకవర్గం అంతర్గాం మండలంలోని అంతర్గాం టి టి ఎస్, గోలివాడ, మూర్మోర్ తదితర గ్రామాల లో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ సంబంధించిన సుమారు 9 కోట్ల వ్యయంతో రోడ్లు, డ్రైనేజీ, అంగన్ వాడి బిల్డింగ్స్, గ్రామపంచాయతీ భవనాలను ఎమ్మెల్యే శ్రీ రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ శంకుస్థాపన చేశారు. అదేవిధంగా మండల పరిధిలోని నిరుపేదలకు ఇప్పటి వరకు 464 తెల్ల రేషన్ కార్డులు ఇవ్వగా మరో 18 మందికి తెల్ల రేషన్ కార్డులను అందించారు. అలాగే నలుగురు లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.మండల కేంద్రంలో 10 లక్షల వ్యయంతో అంగన్వాడి కేంద్రాన్ని ప్రారంభించారు. అలాగే రాష్ట్ర పాడి పారిశ్రామాభివృద్ధి సహకార సమాఖ్య ఆధ్వర్యంలో 30 లక్షలతో మూర్మోర్ గ్రామంలో మినీ పాలసీతలీకరణ కేంద్రాన్ని ఎమ్మెల్యే ఆర్భాటంగా ప్రారంభించారు. మండలంలో 35 లక్షల వ్యయంతో బల్కం మిల్క్ కూలింగ్ యూనిట్ కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం




ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఊరు రా పనుల జాతర కార్యక్రమానికి ఈరోజు శ్రీకారం చుట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఇదే క్రమంలో అంతర్గాం మండలంలోని పలు గ్రామాలలోని ప్రజలకు కనీస అవసరాలు రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సరఫరా, విద్యుత్ తదితర అభివృద్ధి పనులకను ప్రారంభించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. గతంలో వివిధ విభాగాలలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు అవసరమైన నిధులను మంజూరు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. వాటిని దశలవారీగా లబ్ధిదారులకు నిధులను మంజూరు చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. గ్రామాలలో పాడి, పంటలు, కనీస సౌకర్యాలను మెరుగుపరిచేందుకే సీఎం రేవంత్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ప్రజా పాలన నేపథ్యంలో ప్రతి గ్రామంలోని గడప గడపకు అభివృద్ధి ఫలాలను అందించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం అండదండగా ఉంటుందన్నారు. గ్రామాలు సస్యశ్యామలంగా ఉంటే దేశ అభివృద్ధి సాధ్యమ వుతుందన్నారు. ఇదే క్రమంలో రైతు కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటున్నామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సకాలంలో అర్హులైన వారికి అందించేందుకే కృషి చేస్తున్నామని అన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, జిల్లా మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మంత్రుల సూచనతో నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు తనవంతు గా కృషి చేస్తానని పేర్కొన్నారు. అంతర్గాం మండలం టీ టి ఎస్ గ్రామంలో పనుల జాతర ఉపాధి హామీ పథకం కింద అంతర్గాం టిటిఎస్ కు చెందిన సంధి శ్రీనివాస్ రెడ్డి- కోకోనట్ ప్లాంటేషన్ -34,664, సందీప్ శ్రీనివాస్ రెడ్డి క్యాటిల్ షెడ్(92733) ఆలకుంట ఎల్లయ్య మ్యాజిక్స్ సో పిట్(6686) జంగంపల్లి మాధవి మ్యాజిక్ సోక్స్ బీట్(6669) వల బానోత్ సరోజన మ్యాజిక్ షో పీట్(6686) చిన్నబ్బాయి, మ్యాజిక్ సోప్ పెట్(6686) రాకపక శ్రీ కాంత్, సొత్ పిట్(6686) దండు నిఖిల్ కుమార్ సోపిట్ విలువ గల మొత్తం -177036,అంతర్గాం పనుల జాతర తమ వేణి మల్లేష్, కోకోనట్ ప్లాంటేషన్ ( 32 360) కొండా పర్వతాలు, కోకోనట్ ప్లాంటేషన్( 34624) రంగు రాజా గౌడ్, మ్యాజిక్ పోస్ట్ పెయిడ్,( 6465) ధర వేని రాజమౌళి, మ్యాజిక్ సో క్యూట్, (6465) ఆవుల లక్ష్మి, మ్యాజిక్ సోప్ పెట్(6465) తమన వేణి ప్రమీల, మ్యాజిక్ సోఫిట్(6465) వర్ధనపు సుగంధి, మ్యాజిక్ సోప్ పెట్(6669) గాదం గౌరవమ్మ గౌడ్, మ్యాజిక్ సోక్పేట్ (6465) అయితే రాములు, నడుపు కంపోస్ట్ ఫీట్,(14640.00) జి సునీత, (6465)ఐతరాములు, అజులా కల్తివేషన్ (17165,00,) జి మౌనిక, మ్యాజిక్ సోక్ పెట్(6465) కే ఉదయ్, మ్యాజిక్ సోకేట్,(6465) అయితే రాములు క్యాటిల్ షెడ్(92733.00) తమ్మనేని సంతోష్ క్యాటిల్ షెడ్(92733) తమనని చంద్రయ్య క్యాటిల్ షెడ్( 92,733) తమన వేణి భారతి, మ్యాజిక్ సోప్ ఫీట్(6465) దరవేణి రాజయ్య మ్యాజిక్ సోక్ పెట్(6465) సంకరి చంద్రయ్య మ్యాజిక్ సోక్పేట్(6465) తమ్మనేని కొమరయ్య మ్యాజిక్ సోప్ పెట్(6465) ధరవేణి రాజేందర్, మ్యాజిక్ సోప్ పెట్(6465) కంపెనీ శశి కుమార్ క్యాండిల్ షెడ్ (73322).మొత్తం రూపాయలు 542744.ముర్ మూర్ పనుల జాతర పరకాల బుచ్చయ్య, గోట్ షెడ్ (85966) అరకల రాజయ్య, గోట్ షెడ్ (147075) నక్క శ్రీనివాస్, గౌడ్ సెట్ (147075) నక్క రమేష్ గోట్ షెడ్ (147075) యగండ్ల ఎల్లయ్య గోట్ షెడ్ (141900) ఓదెలు గోట్ షెడ్ (142747) గిల్లు పవన్ కుమార్ క్యాండిల్ షెడ్ (147025) అంగండ్ల రాజు గుడ్ షెడ్ (146960) గెల్లు ఓదెలు గౌడ్ షెడ్ (146612) మొత్తం రూపాయలు 1252435 గోలి వాడ పనుల జాతర అలిశెట్టి రవి, కోకోనట్ ప్లాంటేషన్, 34,644, సిరిపురం శ్రీనివాస్ కోకోనట్ ప్లాంటేషన్ 14930, సంకరి మల్లేష్ గుడ్ షెడ్ 14 వేల 775, చుక్కల లింగ క్యాంటీన్ షెడ్ 81,620, వలికొండ గోపాల్ క్యాటిల్ షెడ్ 90972, పనుల భీమయ్య గోట్ షెడ్,142548, కనక మంగ కాటిల్ షెడ్,90972, సొల్లుటి రాజిరెడ్డి క్యాటిల్ షెడ్,82085, శంకరి శంకరయ్య గోట్ షెడ్, 142547, చుక్కల వాణి క్యాటిల్ షెడ్ 86105, రెబ్బ వెంకటేష్ గోట్ షెడ్,142547, ముల్లంపల్లి లక్ష్మి, క్యాటిల్ షెడ్,90972, కంపెల్లి గట్టయ్య క్యాటిల్ షెడ్,85966, మొత్తం రూపాయలు (1232983)ఈ కార్యక్రమంలో గుత్తా అమిత్ రెడ్డి చైర్మన్ టి జి డి డి సి ఎఫ్ మరియు అంతర్గాం మండల తాసిల్దార్ తుమ్ రవీందర్ పంచాయతీరాజ్ అధికారులు, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

## కొలువు దీరిన ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థాన కమిటీ

### నూతన కమిటీ సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు



తెలంగాణ స్టేట్ బ్యూరో కడిదల రామారావు (శుభోదయం న్యూస్): ఐనవోలు మల్లికార్జున స్వామి దేవస్థాన నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మరియు తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు ఈ సందర్భంగా ఆలయ అధికారులు,ఎమ్మెల్యే చైర్మన్ పూర్ణ కుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందచేయడం జరిగింది అనంతరం నూతన కమిటీ సభ్యులతో ఆలయ ఈఓ ప్రమస్వీకారం చేయించగా ఆలయ నూతన చైర్మన్ గా ఎన్నికైన కమ్మగోని ప్రభాకర్ గౌడ్ని మరియు కమిటీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని.. శాంతి కమిటీ సమావేశంలో డీఎస్పీ ప్రసన్నకుమార్



పాపన్నపేట ఆగస్టు 22 (శుభోదయం న్యూస్): మండలంలో గణేష్ ఉత్సవాలు, మిలాన్ ఉన్ నబీ వేడుకలను ప్రజలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. వినాయక మండప నిర్వాహకులు ఖచ్చితంగా నిబంధనలు పాటించాలని సూచించారు. వేడుకల్లో అన్నీ వర్గాలు, మతాల ప్రజలు పరస్పర సహకారం, సోదర భావంతో వ్యవహరించుకోవాలని సూచించారు. నవరాత్రి వేడుకలకు పోలీసు శాఖ పకడ్బందీ బందోబస్తు చర్యలు చేపడుతుందని ఆయన పేర్కొన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసు శాఖ అనుమతి తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్, స్థానిక ఎస్సై శ్రీనివాస్ గౌడ్, ఇరువర్గాల మత పెద్దలు, ఆయా గ్రామాల్లోని మండపాల నిర్వాహకులు, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత...



పాపన్నపేట ఆగస్టు 22 (శుభోదయం న్యూస్): పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు. వనమహోత్సవంలో భాగంగా శుక్రవారం పోలీస్ స్టేషన్ లో సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా పర్యావరణానికి ఎంతో మేలు కలుగుతుందన్నారు. ఏఎస్సై దేవీదాస్, కానిస్టేబుళ్లు శివకుమార్, వసంత్, నానుసింగ్, నర్సింలు, నాగలక్ష్మీ, తదితరులున్నారు.

## యూరియా గురించి రైతులు ఆందోళన చేయవద్దు

### వ్యవసాయ అధికారి నాగమాధురి



పాపన్నపేట ఆగస్టు 22 (శుభోదయం న్యూస్): పాపన్నపేట మండలం చికోడు సొసైటీ నందు యూరియా సరఫరా మండల వ్యవసాయ అధికారి మరియు ఎమ్మార్వో ఆధ్వర్యంలో వ్యవసాయ విస్తరణ అధికారులు నాగరాజు. రజిత. అభిలాష్. జనార్ధన్. పాల్గొన్నారు వచ్చే రెండు మూడు రోజుల్లో యూరియా అందరికీ అందుబాటులో ఉంటుందని ఆగస్టు నెల కి రానున్న పది రోజులకు యూరియా కేటాయింపు చేయడం జరిగింది సెప్టెంబర్ నెలకి యూరియా కేటాయింపులు జరిగినవి కావున రైతు లెవ్వరు కూడా ఆందోళన చేయవద్దు రాబోయే 10 రోజులకు కూడా యూరియా స్టాక్ పాపన్నపేట మండలంలో అందుబాటులో ఉంటుంది నానో యూరియా వాడకానికి కూడా రైతులకు అవగాహన కార్యక్రమాలు వ్యవసాయ శాఖ తరపున చేపడుతున్నాం.



## దేశానికే ఆదర్శంగా ఏపీ 'నైపుణ్యం పోర్టల్': నారా లోకేశ్

### యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు నైపుణ్యం పోర్టల్

### పరిశ్రమల అవసరాలకు, యువత నైపుణ్యాలకు మధ్య వారధిగా పోర్టల్ ఉండాలన్న లోకేశ్

### దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు ఇంటర్ లో ఎంపీసీ, బైపీసీకి అనుమతించాలని ఆదేశం



అమరావతి: రాష్ట్రంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం తీసుకొస్తున్న 'నైపుణ్యం పోర్టల్'ను దేశానికే ఆదర్శంగా నిలిచేలా రూపొందించాలని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. పరిశ్రమల అవసరాలకు, యువత నైపుణ్యాలకు మధ్య వారధిగా ఈ పోర్టల్ పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. ఉండవల్లిలోని తన నివాసంలో నైపుణ్య అభివృద్ధి శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఈ కీలక ఆదేశాలు జారీ చేశారు. సెప్టెంబర్ నెలలో ఈ పోర్టల్‌ను ప్రారంభించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని లోకేశ్ సూచించారు. ఈ సందర్భంగా అధికారులు పోర్టల్ పనితీరు, దాని లక్ష్యాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం మంత్రి పోర్టల్ డెమోను పరిశీలించారు. దేశంలో మరెక్కడా ఇలాంటి సమగ్రమైన పోర్టల్ లేదని ఆయన ప్రశంసించారు. ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ స్కీమ్‌తో 'నైపుణ్యం పోర్టల్'ను అనుసంధానించాలని ఆయన అధికారులకు సూచనలు చేశారు. ఈ పోర్టల్ ద్వారా రాష్ట్రంలోని నైపుణ్య కేంద్రాలు, న్యాక్, సీడాప్‌లను ఒకే వేదికపైకి తీసుకువస్తున్నట్లు అధికారులు తెలిపారు. దీని ద్వారా ఏటా సుమారు 50 వేల మంది యువతకు వివిధ రంగాల్లో శిక్షణ ఇచ్చేందుకు వీలు కలుగుతుందని వివరించారు. ఇప్పటికే 36 రంగాలకు సంబంధించి 3 వేలకు పైగా జాబ్ కేటగిరీలను పోర్టల్‌లో నమోదు చేసినట్లు వారు పేర్కొన్నారు. ఇదే సమావేశంలో మంత్రి నారా లోకేశ్ మరో ముఖ్యమైన నిర్ణయం తీసుకున్నారు. దృష్టి లోపం ఉన్న విద్యార్థులు ఇంటర్మీడియట్‌లో ఎంపీసీ, బైపీసీ వంటి సైన్స్ గ్రూపుల్లో చేరేందుకు అనుమతి మంజూరు చేశారు. వారికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించి, వారి చదువుకు అండగా నిలవాలని అధికారులను ఆదేశించారు.

# ఇంజినీరింగ్ ఎగుమతుల జోరు






కోల్‌కతా: జనవరి నెలలో ఇంజినీరింగ్ ఉత్పత్తుల ఎగుమతులు 7 శాతం పెరిగి 9.42 బిలియన్ డాలర్లుగా (రూ.82వేల కోట్లు) ఉన్నట్టు 'ఇంజినీరింగ్ ఎగుమతుల ప్రోత్సాహక మండలి' (ఈఈపీసీ) ప్రకటించింది. ముఖ్యంగా అమెరికాకు 18 శాతం అధికంగా 1.62 బిలియన్ డాలర్ల (రూ.14వేల కోట్లు) విలువైన ఇంజినీరింగ్ ఎగుమతులు జరిగినట్టు తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024 ఏప్రిల్ నుంచి 2025 జనవరి మధ్య కాలంలో మొత్తం ఇంజినీరింగ్ ఎగుమతులు క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే కాలంతో పోల్చి చూస్తే 10 శాతం ఎగసి 97 బిలియన్ డాలర్లకు (రూ.8.43 లక్షల కోట్లు) చేరినట్టు ఈఈపీసీ వెల్లడించింది. ఈ కాలంలో యూఎస్‌కు ఇంజినీరింగ్ ఎగుమతులు 9 శాతం పెరిగి 15.60 బిలియన్ డాలర్లుగా (రూ.1.37 లక్షల కోట్లు) ఉన్నట్టు తెలిపింది. ముఖ్యంగా యూఏఈకి ఎగుమతుల్లో పటిష్ట వృద్ధి నమోదైంది. జనవరిలో 56 శాతం పెరిగి 610 మిలియన్ డాలర్లకు చేరగా.. ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జనవరి మధ్యకాలంలో చూసినా 45 శాతం ఎగసి 6.87 బిలియన్ డాలర్లుగా ఉన్నట్టు ఈఈపీసీ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. జర్మనీ, మెక్సికో, టర్కీ, దక్షిణాఫ్రికా, ఫ్రాన్స్, జపాన్, నేపాల్, బంగ్లాదేశ్‌లకు జనవరి నెలలో ఇంజినీరింగ్ ఎగుమతులు పెరిగాయి. అదే సమయంలో యూకే, సౌదీ అరేబియా, మలేషియా, చైనా, ఇటలీ, స్పెయిన్‌లకు తగ్గాయి. జనవరి నెలకు దేశ మొత్తం వస్తు ఎగుమతుల్లో ఇంజినీరింగ్ ఉత్పత్తుల వాటా 25.86 శాతంగా ఉంది.

సవాళ్ల మధ్య రాణించిన ఎగుమతులు..

భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలకుతోడు వాణిజ్య రక్షణాత్మక ధోరణులు కొనసాగుతున్న తరుణంలోనూ దేశ ఇంజినీరింగ్ రంగం ఎగుమతుల పరంగా బలమైన వృద్ధిని చూపించినట్టు ఈఈపీసీ పేర్కొంది. అయితే, అంతర్జాతీయ వాణిజ్య విధానాల్లో వస్తున్న మార్పులు దేశ వ్యాపార సంస్థలపై అసాధారణ స్థాయిలో ఒత్తిళ్లను పెంచే ప్రమాదం లేకపోలేదని ఈఈపీసీ ఇండియా ఛైర్మన్ పంకజ్ చద్దా పేర్కొన్నారు. కార్మిక శాఖ పరిధిలో పనిచేసే ఈఈపీసీ ఇండియా.. ఎగుమతులను సులభతరం చేయడంతోపాటు, ఎంఎస్‌ఎంఈలు ప్రమాణాలను పెంచుకోవడానికి, అంతర్జాతీయ సరఫరా వ్యవస్థతో అనుసంధానం కావడానికి సేవలు అందిస్తుంటుంది. యూఎస్ తాజా టారిఫ్‌లు రానున్న రోజుల్లో ఎగుమతిదారులు ఎదుర్కోనున్న సవాళ్లను తెలియజేస్తున్నట్టు ఈఈపీసీ ఛైర్మన్ చద్దా పేర్కొన్నారు. ఎగుమతిదారులు పోటీతత్వాన్ని కొనసాగించేందుకు రుణ సాయం, టెక్నాలజీ పరంగా ప్రభుత్వం నుంచి మద్దతు కొనసాగాల్సి ఉందన్నారు.

# ఈ ఏడాదే భారత్‌లోకి చిన్న ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ



స్వీడిష్ లగ్జరీ కార్ల దిగ్గజం వోల్వో తమ చిన్న ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ ఈఎక్స్30ని ఈ ఏడాదే భారత మార్కెట్లో ప్రవేశపెట్టే యోచనలో ఉంది. దేశీయంగా ఏటా ఒక ఎలక్ట్రిక్ కారును ప్రవేశపెట్టాలనే వ్యూహానికి అనుగుణంగా దీన్ని తీసుకురానున్నట్లు సంస్థ ఎండీ జ్యోతి మల్హోత్రా తెలిపారు. మిగతా కార్లలాగానే ఈ వాహనాన్ని బెంగళూరు ప్లాంటులో అసెంబుల్ చేసి విక్రయించాలని భావిస్తున్నామని, ప్రస్తుతం సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు. ఓ కొత్త సెగ్మెంట్ సృష్టించడం ద్వారా ఇది దేశీయంగా ఈవీల వినియోగం మరింతగా పెరిగేందుకు ఉపయోగపడగలదని మల్హోత్రా చెప్పారు. గతేడాది తాము భారత్‌లో విక్రయించిన ప్రతి నాలుగు కార్లలో ఒకటి ఎలక్ట్రిక్‌దని ఆయన వివరించారు. ఈ విభాగంలో ఎక్స్‌సీ40, సీ40 అని తమకు రెండే కార్లు ఉన్నప్పటికీ వీటి అమ్మకాలు తమ మొత్తం కార్ల విక్రయాల్లో దాదాపు పాతిక శాతానికి చేరినట్లు మల్హోత్రా చెప్పారు. ప్రస్తుతం మాస్ మార్కెట్ విభాగంలో ఎలక్ట్రిక్ కార్ల వినియోగం రెండు శాతంగానే ఉన్నప్పటికీ లగ్జరీ సెగ్మెంట్లో 6-7 శాతంగా ఉన్నట్లు వివరించారు. 2030 నాటికి అంతర్జాతీయంగా 90-100 శాతం ఆదాయాలను ఎలక్ట్రిక్ కార్ల నుంచే ఆర్జించాలనే లక్ష్యం దిశగా ముందుకు సాగుతున్నట్లు వివరించారు.కంపెనీ తెలిపిన వివరాల ప్రకారం..ఇది 427 హెచ్‌పీ సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. కేవలం 3.6 సెకన్లలో 0-100 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. %జు॰%30 రెండు బ్యాటరీ వేరియంట్లలో అందుబాటులో ఉంటుంది. 51 కిలోవాట్ల లిథియం-ఐరన్-ఫాస్ఫేట్ (ఎల్ఎఫ్‌పీ) బ్యాటరీ, 69 కిలోవాట్ల నికెల్-మాంగనీస్-కోబాల్ట్ (ఎన్ఎంసీ) బ్యాటరీలో వస్తుంది. గరిష్టంగా అధిక సామర్థ్యం ఉన్న బ్యాటరీ వేరియంట్ ఒకసారి ఛార్జ్ చేస్తే 474 కి.మీ వరకు ప్రయాణిస్తుంది.




# కార్మిక శక్తిలో 70 శాతం మహిళలే



## 2047 నాటికి వికసిత్ భారత్ సాధిస్తాం

## కేంద్ర కార్మిక శాఖ సెక్రటరీ సుమిత

న్యూఢిల్లీ: 2047 నాటికి వికసిత్ భారత్ (అభివృద్ధి చెందిన దేశం) లక్ష్యాన్ని సాధించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర కార్మిక శాఖ కార్యదర్శి సుమితా ద ా ( ఎ ా ప్రకటించారు. అప్పటికి శ్రామిక శక్తిలో మహిళల భాగస్వామ్యాన్ని 70 శాతానికి పెంచనున్నట్టు చెప్పారు. సేవల రంగంలో మహిళల ప్రాతినిధ్యంపై సీఐఐ నిర్వహించిన సదస్సులో భాగంగా ఆమె మాట్లాడారు.కొన్ని రంగాల్లో మహిళలు మరింత పెద్ద ఎత్తున పాలుపంచుకునేందుకు గొప్ప అవకాశాలున్నట్టు చెప్పారు. జాతీయ విద్యా విధానం కింద మహిళల విద్యార్హతల పెంపుపై దృష్టి సారించాల్సి ఉందన్నారు. మహిళల ఆధ్వర్యంలోని స్టార్టప్‌లు, సంస్థలకు వెంచర్ క్యాపిటల్ మద్దతుకు పిలుపునిచ్చారు. "మహిళా వ్యాపారవేత్తలకు వెంచర్ క్యాపిటల్ మద్దతు ఎంతో కీలకం. వారు నాయకులుగా మారేందుకు, నిర్ణయాలు తీసుకునేందుకు మార్గదర్శకం అవసరం"అని సుమిత దావ్రా పేర్కొన్నారు.

వివక్ష ..

శ్రామికశక్తిలో మరింత మంది మహిళలు భాగస్వాములు కాకుండా వివక్ష వారిని అడ్డుకుంటున్నట్టు సుమితా దావ్రా పేర్కొన్నారు. వేతనం, నాయకత్వ బాధ్యతల్లో, ఉద్యోగ భద్రతలో అసమానతలు ఉన్నట్టు చెప్పారు. అయితే గడిచిన ఆరేళ్లలో ఆర్థిక కార్యకలాపాల్లో మహిళల పాత్ర పెరిగినట్టు చెప్పారు. అలాగే, విద్యావంతులైన మహిళలు ఉద్యోగాల్లో చేరడంలో, స్థిరమైన ఆర్జనలోనూ పురోగతి ఉన్నట్టు వివరించారు. "టెక్నాలజీ, ఫైనాన్స్ రంగాలతోపాటు తయారీలోనూ మహిళలు రాణిస్తుండడాన్ని చూస్తున్నాం. మహిళలకు సంబంధించి వర్కర్ పాపులేషన్ రేషియో (డబ్ల్యూపీఆర్) గత ఆరేళ్లలో రెట్టింపైనట్టు డేటా తెలియజేస్తోంది"అని సుమితా దావ్రా చెప్పారు.

హిందుస్థాన్ జింక్‌లో 30 శాతం మహిళలే

2030 నాటికి తమ కంపెనీ ఉద్యోగుల్లో 30 శాతం మహిళలే ఉండాలన్న లక్ష్యాన్ని సాధించే క్రమంలో ఉన్నట్టు వేదాంత గ్రూప్ కంపెనీ హిందుస్థాన్ జింక్ (హెచ్‌జెడ్ఎల్) ప్రకటించింది. ప్రస్తుతం హిందుస్థాన్ జింక్ ఉద్యోగుల్లో మహిళలు 25% ఉన్నారు.




# సంపన్న భారతం!

## 2024లో 6 శాతం పెరిగిన మిలియనీర్లు

## 85,698కి చేరిక

## 191 మంది బిలియనీర్లు

## నైట్ ఫ్రాంక్ 'వెల్త్ రిపోర్ట్ 2025'లో వెల్లడి



న్యూఢిల్లీ: సంపద సృష్టి దన్నుతో దేశీయంగా కుబేరుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది.2024లో 10 మిలియన్ డాలర్లకు పైగా సంపద ఉన్న వ్యక్తుల (హెచ్‌ఎన్‌డబ్ల్యూఐ) సంఖ్య 6 శాతం పెరిగి 85,698కి చేరింది. 2028 నాటికి ఇది 93,753కి చేరుతుందని అంచనా. ఇక అపర కుబేరుల్లాంటి బిలియనీర్ల సంఖ్య మరో 26 పెరిగి 191కి చేరింది. 2019లో బిలియనీర్ల సంఖ్య 7గా ఉండేది.

నైట్ ఫ్రాంక్ విడుదల చేసిన 'ది వెల్త్ రిపోర్ట్ 2025'లో ఈ అంశాలు వెల్లడయ్యాయి. హెచ్‌ఎన్‌డబ్ల్యూఐల జనాభా పెరుగు తుండటమనేది దీర్ఘకాలికంగా పటిష్టమైన ఆర్థిక వృద్ధి, పెట్టుబడులకు అవకాశాలు పెరుగు తుండటం, లగ్జరీ మార్కెట్ విస్త రిస్తుండటం తదితర అంశాలను సూచిస్తోందని నివేదిక పేర్కొంది. భారతీయ బిలియనీర్ల మొత్తం సంపద సుమారు 950 బిలియన్ డాలర్లుగా ఉంటుందని అంచనా. ఈ విషయంలో అమెరికా (5.7 ట్రిలియన్ డాలర్లు), చైనా (1.34 ట్రిలియన్ డాలర్లు) తర్వాత భారత్ మూడో స్థానంలో ఉంది. హెచ్‌ఎన్‌డబ్ల్యూఐల విషయంలో భారత్ నాలుగో స్థానంలో ఉంది. అమెరికా (9,05,413 మంది) అగ్రస్థానంలో, చైనా (4,71,634 మంది), జపాన్ (1,22,119 మంది) తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి. అంతర్జాతీయంగా చూస్తే 3.7 శాతం మంది హెచ్‌ఎన్‌డబ్ల్యూఐలు భారత్‌లో ఉన్నారు. 'ఎంట్రప్రెన్యూర్‌షిప్, కొత్త పరిశ్రమల దన్నుతో భారత్‌లో హెచ్‌ఎన్‌డబ్ల్యూఐల సంఖ్య అసాధారణంగా వృద్ధి చెందుతోంది. దీర్ఘకాలిక వృద్ధి అవకాశాలను, ఆర్థికంగా ఒడిదుడుకులను తట్టుకుని నిలబడగలిగే సామర్థ్యాలను దేశీయంగా పెరుగుతున్న సంపద సూచిస్తోంది' అని నైట్ ఫ్రాంక్ ఇండియా సీఎండీ శిశిర్ బైజల్ తెలిపారు.

### హ్యాండ్‌బ్యాగ్‌లపై మక్కువ ..

రియల్ ఎస్టేట్ నుంచి గ్లోబల్ ఈక్విటీల వరకు సంపన్నుల పెట్టుబడుల ధోరణులు కూడా మారుతున్నాయి. ఇందుకు సంబంధించిన నైట్ ఫ్రాంక్ లగ్జరీ ఇన్వెస్ట్‌మెంట్ ఇండెక్స్ (కేఎఫ్ఎల్ఐఐ) ప్రకారం గతేడాది అయిదు సాధనాలకు మాత్రమే డిమాండ్ నెలకొంది. అభిరుచులను బట్టి సంపన్నులు పెట్టుబడులు పెట్టే 10 సాధనాలను (లగ్జరీ కలెక్టబుల్స్) ఈ సూచీ మదింపు చేస్తుంది. దీని ప్రకారం లగ్జరీ హ్యాండ్ బ్యాగ్‌ల ధరలు 2.8 శాతం పెరగ్గా, ఆభరణాలు 2.3 శాతం, నాణేలు 2.1 శాతం, వాచీలు 1.7 శాతం, క్లాసిక్ కార్లు 1.2 శాతం పెరిగాయి. లగ్జరీ పెట్టుబడి సాధనంగా ఉండే ఆర్ట్ ధరలు అత్యధికంగా 18.3 శాతం పడిపోయాయి.

2023లో రెండంకెల స్థాయిలో వృద్ధి చెందిన ఈ విభాగంలో ధరలు, ప్రస్తుతం కోవిడ్-19 సంక్షోభ స్థాయి కన్నా దిగువకు తగ్గిపోయాయి. ఇక వైన్ రేట్లు 9.1 శాతం, ఫర్నిచర్ ధరలు 2.8 శాతం, రంగుల డైమండ్లు 2.2 శాతం తగ్గాయి. అరుదైన విస్కీ రేట్లు 9 శాతం క్షీణించాయి. 2022 వేసవి నాటి గరిష్ఠ స్థాయి నుంచి 19.3 శాతం పడిపోయాయి. లగ్జరీ కలెక్టబుల్స్ దీర్ఘకాలంలో ఇన్వెస్టర్లకు మెరుగైన రాబడులు అందించినట్లు నైట్ ఫ్రాంక్ గ్లోబల్ హెడ్ (రీసెర్చ్) లియామ్ బెయిలీ తెలిపారు. 'వీటిలో 2005లో 1 మిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టి ఉంటే, కేఎఫ్ఎల్ఐఐ ప్రకారం వాటి విలువ ప్రస్తుతం 5.4 మిలియన్ డాలర్లుగా ఉండేది. అదే మొత్తాన్ని ఎస్అండ్‌పీ 500లో ఇన్వెస్ట్ చేసి ఉంటే 5 మిలియన్ డాలర్లే అయ్యేది' అని పేర్కొన్నారు.


### దేశీయంగా

లగ్జరీ ఇళ్లలో ఢిల్లీ టాప్.. లగ్జరీ హౌసింగ్ సెగ్మెంట్‌లో ఢిల్లీ, బెంగళూరులో రేట్లు గణనీయంగా పెరిగాయి. ఇందుకు సంబంధించిన ప్రైమ్ ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ ఇండెక్స్ (పీఐఆర్ఐ) 2023తో పోలిస్తే 2024లో 3.6 శాతం పెరిగింది. దీని ప్రకారం విలాసవంతమైన నివాస గృహాల ధరలు 6.7 శాతం పెరగడంతో అంతర్జాతీయంగా టాప్ 100 నగరాల్లో ఢిల్లీ 37వ స్థానం నుంచి 18వ స్థానానికి ఎగబాకింది. బెంగళూరు 59వ ర్యాంకు నుంచి 40వ ర్యాంకుకు పెరగ్గా, ముంబై మాత్రం 13 ర్యాంకులు తగ్గి 21 స్థానానికి పడిపోయింది. అంతర్జాతీయ స్థాయిలో 18.4 శాతం రేట్ల వృద్ధితో సియోల్ అగ్రస్థానంలోనూ, మనీలా (17.9 శాతం), దుబాయ్ (16.9 శాతం) వరుసగా రెండు, మూడు స్థానాల్లోనూ ఉన్నాయి. మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఆర్థిక వృద్ధి, లగ్జరీ ప్రాపర్టీలకు డిమాండ్ దన్నుతో హై-ఎండ్ రియల్ ఎస్టేట్ విభాగంలో ఈ నగరాలు ఆకర్షణీయంగా మారడాన్ని తాజా ర్యాంకులు సూచిస్తున్నట్లు బైజల్ తెలిపారు.



# మైక్రోసాఫ్ట్ డౌన్..

## ఇమెయిల్, యాప్ లు వాడే వాళ్లకు తీవ్ర ఇబ్బందులు



: మైక్రోసాఫ్ట్ మరోసారి డౌన్ అయింది. దీని కారణంగా పెద్ద సంఖ్యలో వినియోగదారులు తీవ్రసమస్యలను ఎదుర్కొంటున్నారు. దాదాపు ఏడు నెలల క్రితం గతేడాది జూలైలో మైక్రోసాఫ్ట్ అంతరాయం ప్రపంచవ్యాప్తంగా ఉన్న బ్యాంకులపై తీవ్ర ప్రభావాన్ని చూపింది. ఈసారి కంపెనీ మైక్రోసాఫ్ట్ ఔట్‌లుక్, మైక్రోసాఫ్ట్ 365, ఇతర సర్వీసులలో అంతరాయం సమస్య వేలాది మంది వినియోగదారులను ఇబ్బందులకు గురిచేసింది. మైక్రోసాఫ్ట్ పని చేయక పోవడంతో వినియోగదారులు ఇమెయిల్ అకౌంట్లలోకి లాగిన్ అవ్వడంలో.. మైక్రోసాఫ్ట్ యాప్‌లను ప్రాసెస్ చేయడంలో సమస్యలను ఎదుర్కొంటున్నారు. 37,000 కంటే ఎక్కువ మంది వినియోగదారులు మైక్రోసాఫ్ట్ అవుట్ లుక్ ను ఉపయో గించలేకపోతున్నామని సోషల్ మీడియా వేదికగా ఫిర్యాదులు చేశారు. అయితే 24 000 మంది వినియోగదారులు మైక్రోసాఫ్ట్ 365 సర్వీసును ఉపయోగిం చలేక పోతున్నామని ఫిర్యాదులు చేశారు. ఇది మాత్రమే కాదు, కొంతమంది మైక్రోసాఫ్ట్ టీమ్స్ ను యాక్సెస్ చేయడంలో కూడా సమ స్యలను ఎదుర్కొన్నారు. ఈ అంతరాయం కారణంగా, చికాగో, న్యూయార్క్, లాస్ ఏంజిల్స్‌లలో నివసించే వినియోగదారులు తీవ్ర సమస్యలను ఎదుర్కోవలసి వచ్చింది. అంతరాయం తర్వాత వినియోగదారులు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ %ఙ%లో కంపెనీకి ఫిర్యాదు చేయడం మొదలు పెట్టారు. వినియోగదారుల నుంచి వచ్చిన ఫిర్యాదులకు కంపెనీ స్పందించింది. ఈ అంత రాయం సమస్య త్వరలో పరిష్క రించబడుతుందని వినియోగదారులకు హామీ ఇచ్చింది. వినియోగదారుల ఫిర్యా దులు పేరుకుపోవడంతో.. ఆ కంపెనీ అంతరాయానికి కారణాన్ని గుర్తించామని పేర్కొంటూ మరొక పోస్ట్ చేసింది. సమ స్యకు కారణమైన కోడ్‌ను తీసివేశామని.. తమ టెక్నికల్ టీం ఇప్పుడు రికవరీ ప్రక్రియను పర్యవేక్షిస్తోందని తెలిపింది. చాలా సేవలు తిరిగి ప్రారంభం అయ్యాయని కంపెనీ ధృవీకరించింది.

### జూలై 2024లో ఏం జరిగింది?

గతేడాది జూలైలో మైక్రోసాఫ్ట్ సాఫ్ట్‌వేర్‌లో సమస్య కారణంగా ప్రపంచ వ్యవస్థ నిలిచిపోయింది. దీని కారణంగా భారతదేశంలోనే కాకుండా వివిధ దేశాలలో కూడా కంపెనీల సేవలకు అంతరాయం ఏర్పడింది. ఈ కారణంగా విని యోగ్దారు లు తీవ్ర సమస్యలను ఎదుర్కోవలసి వచ్చి ంది. కంపెనీలు విమా నాలను రద్దు చేయా ల్సి వచ్చింది. దీంతో విమా నయాన రంగానికి తీవ్ర నష్టం వాటిల్లింది. ఇది మాత్ర మే కాదు, లండన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సర్వర్ కూడా పనిచేయడం ఆగి పోయింది. ఐటి రంగం కూడా కుప్పకూలింది.

# ఆ చట్టం ఆమోదం పొందితే.. పిఎం, సిఎం అయినా పదవిని కోల్పోవాల్సిందే



గయా : త్వరలో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాని మోడీ శుక్రవారం బీహార్ పర్యటనకు వెళ్లారు. ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం కింద కట్టిన ఇళ్లకు నేడు గృహ ప్రవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గయాలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ పథకం కింద 12 వేల మంది లబ్ధిదారులు, అర్బన్ పథకం కింద 4వేల మంది లబ్ధిదారులు ఉన్నారు అని ఆయన అన్నారు. బీహార్ చాణక్యుడు, చంద్రగుప్తుడు.. ఏలిన ప్రదేశం అని కీర్తించారు. అన్ని సమయాల్లోనూ దేశానికి వెన్నుముకగా బీహార్ నిలిచిందన్నారు. ఇక్కడ తీసుకున్న దీక్షలు ఈ దేశాన్ని బలోపేతం చేశాయి. వృధా కాలేదన్నారు. పెహల్గామ్ ఉగ్రదాడి జరిగిన సమయంలో ఉగ్రవాదులను అణిచివేస్తామని ఇక్కడ నుంచే పేర్కొన్నట్లు చెప్పారు. అనుకున్నట్టుగానే ప్రభుత్వం అనుకున్న లక్ష్యం నెరవేరిందని.. దాన్ని ప్రపంచం కూడా ప్రత్యక్షంగా చూసిందన్నారు. ఈ సభలో మోడీ ఇటీవల పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లును ఉద్దేశిస్తూ వ్యాఖ్యలు చేశారు. 'ప్రభుత్వ ఉద్యోగిని 50 గంటల పాటు జైలులో వేస్తే, అప్పుడు ఆ వ్యక్తి తన ఉద్యోగాన్ని కోల్పోతున్నాడు. అతను ఓ డ్రైవర్ అయినా, క్లర్క్ అయినా, ప్యూన్ అయినా .. జాబ్ పోతోంది. కానీ సిఎం, మంత్రులు.. జైలులోనే ఉంటూ ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారు. గతంలో కొందరు జైలు నుంచే ఫైళ్లపై సంతకాలు చేసేవారు. జైలు నుంచే ప్రభుత్వ ఆదేశాలు ఇచ్చేవారు. ఒక ప్రజానేతకు అటువంటి వ్యక్తిత్వం ఉంటే, అప్పుడు మనం అవినీతిని ఎలా ఎదుర్కొంటామని ప్రధాని ప్రశ్నించారు. అవినీతికి వ్యతిరేకంగా ఎన్‌డిఎ ప్రభుత్వం చట్టాన్ని తయారు చేసింది. ఆ చట్ట పరిధిలోకి ప్రధానమంత్రి కూడా వస్తారు. ఒకవేళ ఆ చట్టం ఆమోదం పొందితే, అప్పుడు జైలులో ఉన్న ప్రధాని అయినా, సిఎం అయినా.. 31వ రోజు తన పదవిని కోల్పోవాల్సిందే' అని అన్నారు. ఆర్‌జెడి పాలన సమయంలో గయాజీ లాంటి పట్టణాలు చీకట్లోకి వెళ్లినట్లు మోడీ ఆరోపించారు. ఎన్నో తరాల నుంచి ప్రజలు ఇక్కడ నుంచి వలస వెళ్లినట్లు చెప్పారు. బీహారీ ప్రజలను ఆర్‌జెడి కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తోందన్నారు. రాష్ట్ర ప్రజల జీవితాలు, బాధలు, గౌరవమర్యాదల గురించి ప్రతిపక్షాలు ఆలోచించడం లేదన్నారు. బీహార్ యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు ఎన్‌డిఎ సర్కారు తీవ్రంగా ప్రయత్నిస్తోందని మోడీ చెప్పారు.

# చంద్రబాబు సూపర్ సిక్స్.. మాటలు పచ్చి అబద్ధాలే!




**అమరావతి,:** కూటమి ప్రభుత్వం వ్యవసాయాన్ని గాలికి వదిలేసిందని వైసీపీ నేత, మాజీమంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి విమర్శించారు. కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకోవడం లేదని ఆయన అన్నారు. అసలు రాష్ట్రంలో వ్యవసాయ శాఖ పని చేస్తుందా?.. ఒక్క పంటకు కూడా గిట్టుబాటు ధర లేదు.. అతివృష్టి, అనావృష్టితో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.. పంటలు దెబ్బతిన్న చోట్ల కనీసం సమీక్షలు కూడా నిర్వహించటం లేదు అని ఆయన అన్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో దోచుకోవడానికి మాత్రమే కూటమి నేతలు ఉన్నారు. యూరియా పక్కదారి పడుతుందని వాళ్ల పత్రికల్లోనే వార్తలు రాశారని కాకాణి గుర్తు చేశారు. ఇక, బూస్టర్ డోస్ యూరియా రైతులకు అందకపోతే పంటలు కూడా పూర్తిగా దెబ్బతినే అవకాశం ఉందని మాజీ మంత్రి కాకాణి అన్నారు. బ్లాక్ మార్కెట్ లో బస్తాకు 200 రూపాయలకు పైగా వసూలు చేస్తున్నారు.. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆర్బీకే లా ద్వారా రైతులకు అండగా ఉన్నాం.. రైతులు యూరియా విషయంలో ఏమీ చేయలేక వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తుంది. యూరియా మొత్తం ముడుపులు తీసుకుని ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టి రైతులను ముంచారని ఆరోపించారు. ఈరోజు రైతులు యూరియా దొరక్క ఎండనక, వాననకా యూరియా కోసం పడిగాపులు కాయాల్సి వస్తుంది.. కూటమి నేతలు ఎరువులు సమృద్ధిగా ఉన్నాయని ఒకసారి చెప్తారు.. మరోసారి కొరత ఉందని ఒప్పుకుంటారు.. మీరు అసలు ఎరువులు ఏ హోల్ సేలర్ ఇచ్చారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతుల్ని వ్యాపారులు దోచుకుంటుంటే మీరు తీసుకున్న చర్యలు ఏవి? అని గోవర్ధన్ రెడ్డి ప్రశ్నించారు. అయితే, చంద్రబాబుకు పక్కవాళ్ళ పథకాలు కాపీ కొట్టటం తప్ప కొత్త పథకాలు ఇవ్వటం తెలియదని కాకాణి గోవర్ధన్ రెడ్డి ఎద్దేవా చేశారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అంటూ పచ్చి అబద్ధాలు చెబుతున్న చంద్రబాబు.. గత ప్రభుత్వ హయాంలో రైతుల కోసం ప్రణాళికాబద్ధంగా పని చేసిన జగన్.. లాభనష్టాలు బేరీజు వేసుకోకుండా రైతుల కోసం ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేశాం.. రైతులకు అనేక అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు మాపై తప్పుడు ప్రచారం చేశారని పేర్కొన్నారు. రైతు వేషం వేసి ఒక సెట్టింగ్ క్రియేట్ చేసి మాట్లాడటం.. నాలుగు అబద్ధాలు చెప్పి రావటం తప్ప, ఇంకా ఏం చేయడం లేదన్నారు. తన లాభం తప్ప రైతులను చంద్రబాబు పట్టించుకోడు అని వైసీపీ నేత కాకాణి విమర్శించారు.

# నిరుద్యోగులకు శుభవార్త.. డీఎస్సీపై మంత్రి లోకేష్ కీలక వ్యాఖ్యలు..



**అమరావతి,:** నిరుద్యోగులకు శుభవార్త చెబుతూ.. డీఎస్సీపై కీలక ప్రకటన చేశారు ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్.. ఇకపై ప్రతి ఏటా ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేస్తాం అన్నారు.. ప్రతి సంవత్సరం డీఎస్సీ నిర్వహిస్తాం అన్నారు.. ఉపాధ్యాయులపై అనవసరమైన ఒత్తిడి లేకుండా చర్యలు తీసుకుంటాం అన్నారు లోకేష్ ఇప్పటికే 16,347 పోస్టులతో డీఎస్సీ నిర్వహించామన్నారు లోకేష్ అనవసర శిక్షణ కార్యక్రమాలతో ఉపాధ్యాయుల సమయం వృథా చేయొద్దని అధికారులకు సూచించారు మంత్రి లోకేష్.. అమరావతిలో సెంట్రల్ లైబ్రరీ నిర్మాణంపై దృష్టి పెట్టాలన్నారు.. విద్యా శాఖ పై సమీక్ష నిర్వహించిన లోకేష్ కీలక సూచనలు చేశారు.. విద్యాశాఖలో గత 14నెలల్లో సమర్థవంతంగా సంస్కరణలు అమలుచేశాం.. ఫలితాలు రాబట్టే బాధ్యత అధికారులు, ఉపాధ్యాయులదే అన్నారు.. దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో కీలక మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం.. అమరావతిలో ఏడాదిలోగా సెంట్రల్ లైబ్రరీ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు.. రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించి, విజయవంతంగా నిర్వహించాం. ఇకపై ప్రతిఏటా డీఎస్సీ ప్రకటించి ఖాళీలను భర్తీ చేస్తాం అన్నారు.. సంస్కరణల అంతిమ లక్ష్యం అభ్యసన ఫలితాలే. మెరుగైన ఫలితాలపై దృష్టిసారించాల్సిన బాధ్యత అధికారులు, ఉపాధ్యాయులపై ఉంది అన్నారు.. అసర్ నివేదిక ప్రకారం ఎఫ్ఎల్ఎన్ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ) ప్రోగ్రామ్ అమలులో జాతీయస్థాయిలో రాష్ట్రం 14వస్థానంలో ఉంది.. ఈ పరిస్థితిలో మార్పు రావాలి. మెరుగైన ర్యాంక్ సాధించేందుకు నిర్మాణాత్మకమైన చర్యలు చేపట్టాలి దేశంలోనే మొట్ట మొదటి సారిగా ప్రతి బిడ్డకు గ్యారెంటీడ్ ఎఫ్ఎల్ఎన్ ఒక హక్కుగా ఇవ్వబోతున్నాం. ఉపాధ్యాయుల సహకారంతో మారుమూల ప్రాంతాల్లో ఉన్న ప్రతి బిడ్డకి గ్యారెంటీడ్ ఎఫ్ఎల్ఎన్ అందించడమే లక్ష్యంగా పనిచేద్దాం అన్నారు.. ఇక, తల్లికి వందనం కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలుచేశాం.. చివరి విడతగా పెండింగ్ దరఖాస్తులను ఆమోదిస్తూ రూ. 325 కోట్లు విడుదల చేశాం అన్నారు లోకేష్. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా 2024-2025 ఫీజు రీఎంబర్స్ మెంట్ నిధులను వెంటనే విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలో కొత్తగా మంజూరైన జవహర్ నవోదయ విద్యాలయాలు, కేంద్రీయ విద్యాలయాలకు దాతల సహకారంతో భూసేకరణకు చర్యలు తీసుకోవాలి తమిళనాడు, పంజాబ్, గుజరాత్ వంటి రాష్ట్రాల్లో అమలుచేస్తున్న విజయవంతమైన విధానాలను అధ్యయనం చేస్తున్నాం.. ఉత్తమమైన ప్రీస్కూల్ పాలసీని సిద్ధంచేయండి అని సూచించారు.. నిర్ణీత క్యాలండర్ ప్రకారం మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో సైన్స్ - స్పోర్ట్స్ ఫేర్ లు నిర్వహించాలి.. ఇందుకోసం శాప్ సహకారం తీసుకోండి అన్నారు.. రాజ్యాంగ దినోత్సవం నాడు అసెంబ్లీ లో విద్యార్థులచే ప్రత్యేక సమావేశం నిర్వహించడానికి స్పీకర్ అనుమతితో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుండి విద్యార్థులను ఎంపిక చేయాలి.. మౌలిక సదుపాయాలకు దాతల సహకారం కావాలన్నారు.. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, మోడల్ స్కూళ్లలో కీలకమైన మౌలిక సదుపాయాల అభివృద్ధికి దేశ, విదేశాల్లో స్థిరపడిన ప్రముఖులు, దాతల సహకారం తీసుకోవాలి. ఆసక్తిగల తమ గ్రామాల్లోని స్కూళ్లను దత్తత తీసుకునేలా ఆయా స్కూళ్లకు అవసరమైన మౌలికసదుపాయాలతో ప్రత్యేకమైన వెబ్ సైట్ రూపొందించాలని సూచించారు మంత్రి నారా లోకేష్..

# బాలలపై సోషల్ మీడియా నియంత్రణ



నేటి ఆధునిక యుగంలో సామాజిక మాధ్యమాల వినియోగం విపరీతంగా పెరుగుతుంది. వాట్సప్, ఫేస్‌బుక్, ఎక్స్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, యూట్యూబ్ వంటి ఆన్‌లైన్ వేదికలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. సామాజిక, విద్య, ఆర్థిక, రాజకీయ సంబంధిత విషయాల తెలుసుకోవడానికి ఎంతగానో దోహదపడుతున్నాయి. మారుమూల ప్రాంతాల అణచివేయబడిన వర్గాల గొంతును వినిపిస్తున్నాయి. సామాజిక చైతన్యానికి ఊపిరిలూదుతున్నాయి. కానీ రోజురోజుకు జనాలు వాటికి బానిసవ్వడం ఆందోళన కలిగిస్తున్నది. ఒకప్పుడు పెద్దలకే పరిమితమైన ఈ ఆన్‌లైన్ వేదికలు ఇప్పుడు పిల్లల్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఆటపాటలతో సాగే బాల్యం మొబైల్ స్క్రీన్‌లో ఇరుక్కుపోయింది. వీటినుంచి పిల్లల్ని కట్టడి చేయడం తల్లిదండ్రులకు తలనొప్పిగా మారింది. ఈ నేపథ్యంలో గత ఏడాది ఆస్ట్రేలియా ప్రభుత్వం తమ దేశంలో 16 ఏళ్లలోపు పిల్లలు సామాజిక మాధ్యమాలు వినియోగించడంపై నిషేధం విధించింది. ఇప్పుడు ఫ్రాన్స్ కూడా అదే బాటలో నడిచే ప్రయత్నం చేస్తుంది. ఇటీవల తూర్పు ఫ్రాన్స్‌లోని నోజెంట్ పట్టణంలోని ఓ పాఠశాలలో విద్యార్థి దాడి ఘటన తర్వాత 15 ఏళ్ల లోపు వారికి సోషల్ మీడియాను నిషేధించే యోచనలో ప్రభుత్వం ఉందని ఫ్రాన్స్ ప్రధాని పేర్కొన్నారు. ఈ విషయంలో ఇయు నిర్ణయం కోసం వేచి చూస్తున్నామని లేదా తామే అమలు చేస్తామన్న ప్రకటించాడు. ఇలాంటి కఠిన నిర్ణయం తీసుకున్న రెండో దేశంగా ఫ్రాన్స్ నిలిచే అవకాశం ఉంది. సామాజిక మాధ్యమాల కంటెంట్ పిల్లల మనస్తత్వంపై తీవ్రప్రభావం చూపుతుంది. దుష్ప్రవర్తనకు కారణం అవుతున్నాయి. వీటిని నియంత్రించకపోతే భవిష్యత్తు భావి పౌర సమాజం అంధకారమయ్యే ప్రమాదం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాబట్టి పలు దేశాలు సామాజిక మాధ్యమాలనుంచి పిల్లలను దూరంగా చేయాలని ఆలోచిస్తున్నాయి. మరోవైపు తల్లిదండ్రులనుంచి కూడా ప్రభుత్వాలపై ఒత్తిడి పెరుగుతుంది. పిల్లలు ఎదుగుతున్న దశలో సోషల్ మీడియా, ఆన్‌లైన్ గేమ్స్‌లకు బానిసవడం వలన వారిలో విపరీత ప్రవర్తన, దూకుడు స్వభావం పెరుగుతుంది. విలువలు పతనమవుతున్నాయి. సామాజిక మాధ్యమాల కంటెంట్ పిల్లలను కొన్నిసార్లు తప్పుదారి పట్టిస్తున్నాయి. సామాజిక మాధ్యమాలు తరచూ వీక్షించడం వలన పిలల్లో ఓపిక, సహనం, ఆలోచనశక్తి నశిస్తుంది. విద్య విషయాలలో వెనకబడుతున్నారు. పిల్లలు పెద్దలపట్ల గౌరవం మర్యాద లేకుండా ప్రవర్తిస్తున్నారు. ప్రపంచంలో అత్యధిక జనాభా గల భారతదేశంలో బాలల జనాభా కూడా అధికం. పిల్లలు సామాజిక మాధ్యమాల బారినపడకుండా చూడడం చాలా అవసరం. ప్రభుత్వ పరంగా చట్టపరమైన చర్యలు కూడా తీసుకోవాలి. 2023లో కర్ణాటక హైకోర్టు పాఠశాల పిల్లలు సామాజిక మాధ్యమాలకు అధికంగా వ్యసనం కావడం, దాని ప్రతికూల ప్రభావాల గురించి ఆందోళనల వ్యక్తం చేసింది. ఈ మేరకు కోర్టు వీటిని వినియోగించడానికి 21 సంవత్సరాల వయోపరిమితిని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. సామాజిక మాధ్యమాల్లో రోజురోజుకు అభ్యంతరకర వ్యాఖ్యలు పెరిగిపోతున్న నేపథ్యంలో వాటి కట్టడికి మార్గదర్శకాలు రూపొందించండనీ అటార్నీ జనరల్‌కు సుప్రీం కోర్టు ఆదేశించింది. పిల్లల్లో నేరప్రవృత్తి, వింతప్రవర్తన పెరుగుతున్న నేపథ్యంలో పిల్లలను డిజిటల్ డిటాచ్ చేయడం అనేది ముఖ్యమైన అంశం. వారు సెల్ ఫోన్లు వినియోగిస్తున్నప్పుడు ఏం చూస్తున్నారో తల్లిదండ్రులు గమనించాలి. వారిలో విపరీత పోకడలను సరిదిద్దాలి. ఇంట్లో కుటుంబ సభ్యులు వారానికి ఒకసారి ఫోన్ హాలిడే పెట్టుకోవాలి. ఇటీవల చత్తీస్‌గఢ్‌లోని రాజ్నంద్ గావ్ జిల్లా గహీరాబేడీ గ్రామ పంచాయతీలో ఓ వినూత్న తీర్మానంచేశారు. గ్రామంలోని పిల్లలు ఫోన్ గేములు ఆడితే తల్లిదండ్రులకు రూ. 3,000 జరిమానా విధిస్తామని ఆంక్షపెట్టారు. ఈ సమాచారం ఇచ్చినవారికి బహుమతిగా రూ. 1,000 అందజేస్తామని కూడా ప్రకటించారు. దీంతో ఆ గ్రామంలో చాలావరకు మార్పు కనిపించింది. ఇలాంటి కట్టడి ప్రతి గ్రామంలో రావాలి. చరవాణి వ్యసనం నుంచి పిల్లలు దూరం చేయాలంటే వారిని ప్రకృతితో మమేకం చేయాలి. కుటుంబ బంధుత్వాలు, విలువల గురించి బోధించాలి. పిల్లలతో కలిసి ఆడుకోనివ్వాలి. భారత్‌లో భావప్రకటన స్వేచ్ఛ పేరుతో సోషల్ మీడియాపై నియంత్రణ లేదు. కానీ స్వేచ్ఛ పేరుతో మితిమీరడం తగదు. పిల్లలు, యువత బాధ్యతయుత వినియోగంతో ముందుకెళ్లాలి. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుతెరిగి నడుచుకోవాలి.

# ఉపరాష్ట్రపతి తెరపై సైద్ధాంతిక యుద్ధం



జగదీప్ ధన్‌ఖడ్ అకస్మాత్తుగా 2025 జులై 21న ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన తరువాత ఆ పదవికి బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ, కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్షాలు తమ అభ్యర్థులను ప్రకటించాయి. ఈ మేరకు ఫలితాలు ముందుగానే ఊహించడంలో ఎలాంటి ఆశ్చర్యం లేదు. అయినప్పటికీ ఇది చెప్పుకోదగిన సైద్ధాంతిక యుద్ధం. రెండు వైపులా ఆ విధంగా అభ్యర్థుల ఎంపిక జరిగింది. ఎన్‌డిఎ అభ్యర్థి సి.పి రాధాకృష్ణన్ తమిళనాడుకు చెందిన ప్రఖ్యాత ఆర్‌ఎస్‌ఎస్ ఉద్యమనేత. 1998 నుంచి 2004 వరకు రెండుసార్లు కోయంబత్తూరు నియోజక పార్లమెంట్ అభ్యర్థిగా పదవులు సాధించారు. మహారాష్ట్ర గవర్నర్‌గా ఉంటున్నారు. మరోవైపు 'ఇండియా' కూటమి పార్టీలు జస్టిస్ బి. సుదర్శన రెడ్డిని ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా పోటీలో ఉంచాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జన్మించి, న్యాయవాద వృత్తిలో రాణించిన సుదర్శన రెడ్డి సుప్రీం కోర్టు రిటైర్డ్ జడ్జి. ఎన్‌డిఎ కూటమికి మెజారిటీ (%ఖుశ్రీశ్రీఖుఅఎవ ఖుఐశీతీఈఎ%) ఉంది. అదనంగా ఎలాంటి సంబంధం లేని ఓటర్లను బిజెడి, బిఆర్‌ఎస్ వంటి పార్టీలను ఆకట్టుకోడానికి ప్రచారం ముమ్మరంగా చేపట్టింది. ఆంధ్రలో ఎన్‌డిఎ భాగస్వామ్యం అయిన తెలుగుదేశం పార్టీని తీవ్రంగా వ్యతిరేకించే వైఎస్ఆర్‌సిపి రాధాకృష్ణన్ అభ్యర్థిత్వానికి మద్దతు ఇవ్వడానికి కట్టుబడి ఉంది. జస్టిస్ రెడ్డి అభ్యర్థిత్వం రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రాంతీయ రాజకీయానికి ప్రతీకగా నిలిచింది. తమిళనాడులో రాధాకృష్ణన్ అభ్యర్థిత్వం కూడా ఇదే విధంగా ఉంటోంది. రానున్న అసెంబ్లీ ఎన్నికల దృష్టా డిఎంకెను ఆత్మరక్షణలో పడేయడానికి ఎన్‌డిఎ రూపొందిస్తున్న పన్నాగాలను సాగనీయకుండా 'ఇండియా' కూటమి గట్టిగా పనిచేస్తోంది. ముఖ్యమంత్రి స్టాలిన్ తాను 2021 లో అధికారం చేపట్టిన దగ్గర నుంచి కాషాయ వర్గాలతో పోరాటం సాగిస్తూనే ఉన్నారు. మొదటి నుంచి ఆర్‌ఎస్‌ఎస్ హిందుత్వ భావజాలాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూనే ఉన్నారు. తన తక్షణ రాజకీయ ప్రత్యర్థి ఎఐఎడిఎంకె అయినప్పటికీ ద్రవిడ ఛాంపియన్‌గా తనకు తాను స్థానం సంపాదించుకున్నారు. రాధాకృష్ణన్ తమిళనాడుకు చెందిన వ్యక్తి అయినందున స్టాలిన్ మద్దతు ఇస్తారన్న ఊహాగానాలను స్టాలిన్ కొట్టిపారేశారు. 'ఇండియా' కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డికే తన మద్దతు అని స్పష్టం చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఈ ప్రభావం ఎలా ఉంటుందో చెప్పలేం. ఈ పరిస్థితుల్లో రాధాకృష్ణన్‌ను రంగంలోకి దించడం వల్ల తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో కొంతవరకు తమకు ప్రయోజనం కలుగుతుందని బిజెపి ఆశిస్తోంది. అయితే ఈ రాజకీయ సందేశం స్పష్టంగా లేదు. జీవితాంతం హిందుత్వకు అంకితమైన రాధాకృష్ణన్‌ను దేశంలోనే రెండో అత్యున్నత పీఠంపై కూర్చోబెట్టడానికి మాతృసంస్థ ఆర్‌ఎస్‌ఎస్‌తో బిజెపి సంబంధాలను విస్తృతం చేసుకుంటోంది. ధన్‌ఖడ్ జీవిత విశేషాలకు, రాధాకృష్ణన్ నేపథ్యానికి చాలా భేదం ఉంది. సంఘ్ పరివార్‌లో ధన్‌ఖడ్ ప్రవేశం చాలా ఆలస్యంగా జరిగింది. దానికి అనుగుణంగా ఉండడంలో విఫలమయ్యారు. ప్రస్తుత భాగస్వాములను రాధాకృష్ణన్ అభ్యర్థిత్వానికి మద్దతు ఇచ్చేలా బిజెపి పట్టుసాధించడమే కాకుండా వైఎస్ఆర్‌సిపిని కూడా తన చెప్పుచేతల్లో ఉంచుకుంది. జస్టిస్ సుదర్శన్ రెడ్డి అభ్యర్థిత్వం పరివార్‌ను ఎదిరించడం, సామాజిక న్యాయాన్ని విస్తరణకు ప్రయత్నించడం. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కులాల 2024 సర్వేకు జస్టిస్ సుదర్శన్ రెడ్డి నేతృత్వం వహించారు. ఈ పోటీని బిజెపికి వ్యతిరేకంగా విపక్షాలను కూడదీయడానికి ఒక అవకాశంగా 'ఇండియా' కూటమి భావిస్తోంది. ద్రవిడ భూమిలో బిజెపి చెప్పుకోదగిన రాజకీయ ప్రభావాన్ని చూపించలేకపోయినప్పటికీ సమర్థవంతమైన నాయకునిగా రాధాకృష్ణన్‌ను బిజెపి ఏరికోరి ఎంచుకుంది. మాజీ ముఖ్యమంత్రి, ఎఐఎడిఎంకె నేత ఎడప్పాడి పళని విధంగానే రాధాకృష్ణన్ గౌండర్ సామాజిక వర్గానికి చెందిన ఒబిసి నాయకుడు. ఈ సామాజికవర్గానికి తమిళనాడులో చెప్పుకోదగిన బలం ఉంది. అంతేకాకుండా రాధాకృష్ణన్‌కు అన్ని వర్గాల నాయకులతో సత్సంబంధాలు ఉన్నాయి. డిఎంకె దివంగత ప్రముఖ నేత కరుణానిధి నుంచి ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ వరకు అందరికీ ఆయన మిత్రుడే. చాపకింద నీరులా నిశ్శబ్ద ప్రభావవంతమైన నెట్‌వర్క్ ఉంది. తమ నాయకుడే ఢిల్లీ పీఠంపై ముఖ్య అధినేతగా, అత్యంత ప్రతిష్ఠాత్మక పదవిని పొందుతున్నాడన్న ఆనందం తమిళనాడు యువ ఓటర్లలో ఉందని బిజెపి అంచనా వేస్తోంది. గత కొన్నేళ్లుగా తమిళనాడులో నిలదొక్కుకోడానికి బిజెపి అనేక ఎత్తుగడలు వేస్తోంది. కొత్తవారు, పార్టీ ఫిరాయింపుదార్లు, రాష్ట్ర బిజెపి విభాగంలోకి వచ్చే అవకాశం ఉందని ఊహిస్తోంది. ఉపరాష్ట్రపతి పదవి రాజ్యాంగపరమైనది, రాజకీయ పక్షపాతాలతో సంబంధం లేనిదన్న వాదన ఉన్నా ఈ సంభావ్య నియామకం ప్రభావం చూపిస్తుందని చెబుతున్నారు. కేంద్ర ప్రభుత్వం నియమించిన గవర్నర్లు కేంద్రానికి ఏజెంట్లుగా పనిచేస్తున్నారన్న తీవ్రవిమర్శలు ఇప్పటికే ఉంటున్నాయి. ఇప్పటివరకు మహారాష్ట్ర గవర్నర్‌గా ఉన్న రాధాకృష్ణన్ కేంద్రానికి కళ్లు, చెవులుగా పనిచేస్తారో లేదా అలాంటి విమర్శలకు తావు లేకుండా రాజ్యాంగ ప్రతిష్ఠకు ప్రతిబింబంగా ఉంటారో తరువాత తెలుస్తుంది. ఈసారి ఉపరాష్ట్ర పదవికి పోటీపడుతున్న ఇద్దరు అభ్యర్థులు దక్షిణ రాష్ట్రాల వారు కావడం విశేషం. ఇప్పటివరకు జరిగిన 16 ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో సర్వేపల్లి రాధాకృష్ణన్, గోపాల్‌స్వరూప్ పాఠక్, జస్టిస్ మహమ్మద్ హిదయతుల్లా, శంకర్ దయాళ్ శర్మ మాత్రమే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలిన అన్ని ఎన్నికల్లో ప్రతిపక్షాలు అభ్యర్థిని నిలబెట్టాయి.

# ఎన్నికల సంఘం ఎక్కడ లెక్కతప్పింది!?




భారత ఎన్నికల కమిషన్ ఇటీవలే 75 ఏండ్లు పూర్తిచేసుకుంది. రాజ్యాంగంలోని 324 అధికరణ ప్రకారం స్వాతంత్ర్య అనంతరం స్వతంత్ర ఎన్నికల సంఘం 1950లో వ్యవస్థీకతమైంది. అంటే, ఒకరకంగా ఎన్నికల సంఘం సిల్వర్ జూబ్లీ జరుపుకోవాల్సిన సమయం. కానీ, బీహార్ ఓట్ల తొలగింపు విషయమై సుప్రీం కోర్టు ఆదేశాలు చెంపపెట్టులా తగలడం, ఇది ఎన్నికల సంఘానికే కాదు, స్వతంత్ర సంస్థలను భ్రష్టు పట్టించాలని చూసే రాజకీయ పక్షాలకు సరైన గుణపాఠం! ఇలాంటి పరిస్థితుల్లో ఎన్నికల సంఘం చిత్రంగా, తన స్వతంత్ర శైలికి భిన్నంగా తొలిసారి ప్రతిపక్షాలు, మేధావి వర్గం నుండి విమర్శలు ఎదుర్కోవాల్సి రావడం ఇబ్బందికరం. ఇప్పటివరకు చిన్నచిన్న ఆరోపణలు తప్ప ఎన్నికల సంఘం విశ్వసనీయత విషయంలో రాజకీయ పక్షాలు ఏ విధానపరమైన విమర్శలు చేయలేదు? తొలిసారి ప్రతిపక్షాల విమర్శ లకు ఈసీ కూడా నోరు విప్పాల్సిన స్థితి ఏర్పడింది. ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మ ఎన్నికలే! ప్రజలు తమ ఓటు అనే ఇటుకలు పేర్చి అధికార పీఠాన్ని నిర్మిస్తారు. అలాంటి అధికారాన్ని నిర్మించడంలో కీలకపాత్ర నిర్వహించే ఎన్నికల సంఘం స్వతంత్రతకు భిన్నంగా తను కూర్చున్న కొమ్మను తానే నరుకున్న తీరుగా ఎందుకు వ్యవహరించింది? దేశంలో మునుపెన్నడూ లేని విధంగా సిటిజన్ షిప్ వెరిఫికేషన్ యాప్‌ను ఉపయోగించడమనేది అనేక అనుమానాలు, అభ్యంతరాలకు దారితీసింది. ఒకేసారి 65లక్షల ఓట్లు తొలగించడం మామూలు విషయం కాదు? తొలగింపు అంశంలో సుప్రీంకోర్టు తీర్పు కూడా దాన్నే బల పర్చింది. బీహార్ వెనుక బడిన రాష్ట్రంతో పాటు, భవన నిర్మాణరంగంలో పనిచేయడం కోసం ప్రజలు దేశవ్యాప్తంగా కొన్ని నెలల పాటు ఇతర రాష్ట్రాలకు పనుల నిమిత్తం తాత్కాలిక వలస వెళ్తారు. ఇండ్లవద్ద వృద్ధులు, పిల్లలు మాత్రమే ఉంటారు. స్పెషల్ డ్రైవ్‌లో అట్లాంటి వారి ఓట్లు తొలగించడం అంటే దరిదాపు శ్రామిక వర్గం ఓట్లు గంపగుత్తగా ఉద్దేశ్యపూర్వకంగానే తొలగించడమే! అంతేకాదు, బీహార్ ఓటర్లను ఉన్న పళంగా సిటిజన్ షిప్ నిరూపించుకోవాలనడంలో కూడా అర్థం లేదు? ఎందుకంటే, విదేశాలకు వెళ్లి నివసించే వారికి తప్ప, ఈ దేశంలో పుట్టి పెరిగిన వారెవరూ సిటిజన్ షిప్ పత్రాలు దగ్గర పెట్టుకోరు. అవేమిటో కూడా సామాన్య ప్రజలకు అర్థం కాదు. తన స్వతంత్రతను కాపాడు కోవాల్సిన ఎన్నికల సంఘం చర్యలకు నిరసనగా స్థానిక ప్రతిపక్షాలు ఎన్నికల బహిష్కరణ నినాదం వరకు వెళ్లింది. అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సైతం ఈవిషయంలో సిటిజన్ షిప్ అవసరం లేదు? ఆధార్ కార్డు ప్రాతిపదిక తీసుకుని వెరిఫికేషన్ చేయవచ్చని స్పష్టంగా ప్రకటించింది. అంటే ఏస్థాయిలో ఎన్నికల సంఘం పప్పులో కాలేసిందో అర్థమవుతుంది. ఈ మధ్యకాలంలో సంఘ్ పరివార్ ఎజెండాను భుజానికెత్తుకున్న బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మాత్రమే సిటిజన్‌షిప్ వివాదాన్ని తరచూ వివిధ రంగాల్లో అమలు కోసం ప్రయత్నాలు చేస్తున్నది, అనేకచోట్ల వివాదాస్పదమవుతున్నది. అదేతీరుగా ఎన్నికల స్వతంత్రతను కూడా దెబ్బతీసే వ్యూహంలో బీహార్‌ను పాచికగా ఉపయోగిస్తున్నది. స్వతంత్ర వ్యవస్థగా కొనసాగించాల్సిన ఎన్నికల సంఘం విధానాల్లోకి రాజకీయ పరమైన ఎత్తుగడలు ప్రవేశించాయని చెప్పడానికి ఇదో ఉదాహరణ. ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా తనదైన ముద్రవేసిన టీఎన్ శేషన్ లాంటి అధికారి ముక్కుసూటి, నిక్కచ్చి నిబంధనలు అమలు పరిచిన స్వతంత్ర ఆలోచనలు ముందుకు తీసుకెళ్లిన ఎన్నికల సంఘమేనా ఇది అన్న సంశయం కూడా ఒక్కోసారి మనకు కలుగుతుంది. నిరం తరం ఎన్నికల సరళీకరణ, ఎక్కువమంది వయోజనులు ఓటు వేసే విధంగా ప్రచారం చేస్తూ వచ్చిన ఎన్నికల సంఘం విధానాలు రూపకల్పన పేరుతో ఎందరో వయోజనుల ఓట్లు తొలగించే సంక్లిష్టత వైపు హఠాత్తుగా మళ్లడం దేనికి సంకేతం? ఇది మన భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు మాయని మచ్చ కాదా? విభిన్న భాషా, ప్రాంతీయ, కుల, మత వైరుధ్యాలు ఉన్న మన వ్యవస్థలో ప్రజాస్వామ్య మూలస్తంభం ఎన్నికల విధానమే? మన ఆలోచన ధోరణిని ప్రతిబింబంగా మారిన ఎన్నికల సంస్కరణలు కనిపిస్తాయి. గత ఏడున్నర దశాబ్దాల కాలం, అంతకు ముందు నుండి మనం ఎన్నికల సరళీకరణ, పరిణామక్రమం ఒకసారి గుర్తుచేసుకుంటే, అనేక అడ్డంకులను, వివక్షతను అధిగమిస్తూ వచ్చింది. ఓటు హక్కును ప్రజల చెంతకు చేర్చడంలో, ప్రాధాన్యత గుర్తింపు చేయడంలో సఫలమైంది. సమాజంలో సగభాగం ఉన్న స్త్రీలకు చాలాకాలం ఓటుహక్కు లేదు. బ్రిటీష్ పరిపాలనా కాలంలో మనదేశంలో జరిగిన ఎన్నికల్లో కూడా ఆస్తులు కలిగి ఉన్న ధనికులు, ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు, కొన్ని ప్రత్యేక నిబంధ నలతో సిక్కులు, ముస్లింలకు ప్రాతినిధ్యం కల్పించింది. మనకు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మాత్రమే ఇరవై ఏండ్లు నిండిన వయోజనులందరికీ, పేద, ధనిక, స్త్రీ, పురుష బేధం లేకుండా ఓటుహక్కు వచ్చింది. 1951-52 తొలి సాధారణ ఎన్నికల నాటికి పోటీచేసిన అభ్యర్థులందరికీ తలో బ్యాలెట్ బాక్స్ ప్రతి ఓటింగ్ కేంద్రంలో ఉండేది. ద్విసభ్య నియోజకవర్గం ఉనికిలో ఉంది. అటు తర్వాత 1969లో మన ఎన్నికల "మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్" రూపుదిద్దుకున్నది. 1970-80 దశకానికి కానీ మన ఎన్నికల విధానంలో సమగ్రత, పారదర్శకత చోటుచేసుకుంది. 1988 ఏడాదిలో 61వరాజ్యాంగ సవరణ ద్వారా మన వయోజన ఓటు హక్కును21 నుండి 18 ఏండ్లకు కుదించింది. 1993లో దొంగ ఓట్లు అరికట్టడానికి ఓటర్ ఐడి కార్డులు రూపకల్పన చేసింది. 2004నాటికి మన బ్యాలెట్‌లో "నోటా"వచ్చి చేరింది. అభ్యర్థులెవరూ నచ్చకపోతే "నోన్ ఆఫ్ ఎబోవ్"కు ఓటు వేసే సంస్కరణ తెచ్చింది. 2010నుండి ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్‌లు ఎన్నికల నిర్వాహణలో భాగమైంది. ఇది కోట్లాది రూపాయల బ్యాలెట్ పేపర్ ముద్రణ ఖర్చు తగ్గించడంతో పాటు, పర్యావరణ పరిరక్షణ కాన్సెప్ట్ తోడ్పడింది. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల విశ్వసనీయత కోసం 2017లో వివి పాట్ స్లిప్పు వాడుకలోకి వచ్చింది. 2018లో ఎన్నికల నిధులు పారదర్శకత పేరుతో బీజేపీ "ఎలక్టోరల్ బాండ్లు" అనే సంస్కరణక తెరదీసింది. వివిధ పార్టీలకు సమకూరిన నిధులు, వేలకోట్లు బాండ్లు కొనుగోలు చేసిన కార్పోరేట్ సంస్థలు తీరుచూస్తే, మీకిది-మాకిదన్న రీతిగా వ్యవ హారం మారింది. చట్టబద్ధమైన అవినీతి రూపమే "ఎన్నికల బాండ్లు"అని సీపీఐ(ఎం) బహిర్గతపరిచే వరకు మనకు తెలియదు. ఈ విషయంలో కేంద్రాన్ని సుప్రీంకోర్టు కూడా తప్పుపట్టింది. ఇంత సంక్లిష్ట దశను ఎదుర్కొన్న ఎన్నికల కమిషన్ మెజారిటీ ప్రజలు ఓటు వేసేలా, ప్రజాస్వామ్యం పరిఢవిల్లేలా చూడాల్సిందిపోయి సిటిజన్‌షిప్‌ను నెత్తికెత్తుకోవడం వెనుక ఉన్న మతలాబేంటి? పౌర సమాజంలో ఈ వ్యవస్థ అభాసుపాలు కావడానికి లెక్క ఎక్కడ తప్పింది? బీజేపీతో అంటకాగి, పూర్తిగా ఆ పార్టీ చేతుల్లో బందీ కావడం వల్లేనా? అయితే ఈ అప్రతిష్టను రూపుమాపాల్సిన బాధ్యత ఎన్నికల సంఘానిదే. ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడాలంటే రాజకీయ పక్షం కాకుండా స్వతంత్రంగా వ్యవహరించాలి. ఓటుహక్కును ప్రతిఒక్కరికి కలిగించే విధంగా నడుచుకోవాలి. ఇది రాజ్యాంగం ఎన్నికల సంఘానికి ఇచ్చిన అధికారమన్న సంగతి అస్సలు మరచిపోకూడదు.